ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

మూడు దేశాల పర్యటనకు ప్రధాని మోడీ 5లో
అదానీ, హిండెన్‌బర్గ్ కేసులో సెబీ దర్యాప్తు సహేతుకమే

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
20-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 109, పేజీలు : 10+4 వెల : 6.50

## ఎస్సీ గురుకుల పాఠశాలల టీచర్ల వేతనాలు పెంపు

### మంత్రి నాగార్జున



**విజయవాడ,మే19, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఎస్సీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల వేతనాలను పెంచి నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మెరుగు నాగార్జున వెల్లడించారు. 1791 మంది పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల వేతనాలు పెంచుతూ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసామని తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీచర్ల తో పాటుగా వ్యాయమ ఉపాధ్యాయులు, హెల్త్ సూపర్ వైజర్ల వేతనాలు కూడా పెంచామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీఆర్ అంబేద్కర్ ఎస్సీ గురుకులాల్లో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లు.సీజీటీలు,టీజీటీలు.పీఇటీలు హెల్త్‌సూపర్ వైజర్ల వేతనాలు పెంచాలంటూ ఉపాధ్యాయులు చేసిన విజ్ఞప్తి మేరకు బోర్డు ఆఫ్ గవర్నర్స్ సమావేశంలో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.గతంలో జూనియర్ లెక్చరర్ల వేతనం రూ.18వేలు ఉండగా,దీనిని రూ.24,150లకు పెంచామని చెప్పారు.పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లు(పీజీటీ) వేతనం రూ.16,100లు ఉండగా దీన్ని 24,150కు పెంచామని తెలిపారు.ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు(టీజీటీ)వేతనం రూ. ≫2

## 2వేల నోటు రద్దు



● ఆర్‌బిఐ సంచలన నిర్ణయం ● సెప్టెంబర్ 30 వరకు నోట్లు మార్చుకునే అవకాశం ● రోజుకు 20వేల చొప్పున ఏ బ్యాంక్‌లోనైనా నోట్లు మార్చుకోవచ్చు ● ప్రజలకు ఇక రెండువేల నోట్లు ఇవ్వొద్దని బ్యాంకులకు ఆదేశం

**న్యూఢిల్లీ, మే 19:** ప్రస్తుతం చెలామణీలో ఉన్న రెండువేల రూపాయల కరెన్సీనోట్లను ఇకపై ఉపసంహరిస్తున్నట్లు భారత రిజర్వుబ్యాంకుప్రకటించింది. ప్రస్తుతం చెలామణిలో ఉన్న నోట్లను బ్యాంకుల్లో డిపాజిట్‌చేసుకోవాలని, లేనిపక్షంలో చిన్న స్థాయి నోట్లకు వచ్చే సెప్టెంబరు 30వ తేదీలోపు మార్పిడ చేసుకోవాలని ఆర్‌బిఐ ప్రకటించింది. నిర్వహణ సామర్థ్యం, వెసులుబాటుకోసం, బ్యాంకు రోజువారి కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలుకుండా రెండువేల నోట్ల ఎక్ఛేంజిని ఒకేసారి 20వేలకు మించకుండా చేసుకోవచ్చని ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఏబ్యాంకులో అయినా మార్పిడిచేసుకోవచ్చని తెలిపారు. బ్యాంకుల పనివేళల్లో రోజువారి విధులకు అడ్డంకిగా మారకుండా ఉండేందుకే రోజుకు ఒక వ్యక్తి 20వేల వరకూ నోట్లనునమార్పిడిచేసుకునే సౌలభ్యం ఈనెల 23వ తేదీనుంచి అమలుకు వస్తుందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. స్వచ్ఛమైన కరెన్సీన చెలామణి లక్ష్యంతో ఆర్‌బిఐ ప్రస్తుతం ఉన్న రెండువేల కరెన్సీ నోట్లను ఉపసంహరిస్తోందని, సెప్టెంబరు 30వ తేదీవరకూ అన్ని బ్యాంకులు వాటిని మార్పిడిచేసుకోవడం, లేదా డిపాజిట్‌చేసుకునేందుకు కస్టమర్లకు వెఉలుబాటు కల్పించాలనిసూచించింది. ఇకపై బ్యాంకులు రెండువేల నోట్లను జారీచేయవద్దని తక్షణమే ఈ ఆదేశాలు అమలుకు వస్తాయని వివరించింది. ఆర్‌బిఐ 21 ప్రాంతీయ కార్యాలయాల్లోకూడా 20వేలకు మించకుండా రెండువేల కరెన్సీనోట్లను మార్చుకోవచ్చని వివరించింది. 2000 కరెన్సీనోట్లను 2016లో అమలుకు తెచ్చింది. ఆర్థికవ్యవస్థలో కరెన్సీ అవసరాలకు అనుగుణంగా ఆనాడు ఈ కరెన్సీనోట్లను చెలామణీలోకి తెచ్చింది.ఆనాడు 500రూపాయలు, 1000 రూపాయల కరెన్సీ నోట్లను రద్దుచేసి వాటిస్థానంలో 2000 నోట్లను అమలుకు తెచ్చింది. వాస్తవానికి 2016లోనే ఈ నోట్లను చెలామణిలోకి తెచ్చిఆన 2018:19 సంవత్సరాలోనే ఈ నోట్ల ముద్రణను నిలిపివేసింది. 2017 నాటికి చెలామణిలో ఉన్న నగదు మొత్తంలో రూ.2 వేల నోట్ల వాటా 89శాతంగా ఉంది. 2018 మార్చి 31వ తేదీనాటికి 6.73 లక్షలకోట్ల విలువైన నోట్లు చెలామణిలో ఉన్నాయి. 2023 మార్చినాటికి ఆ విలువ రూ.3.62 లక్షలకోట్లకు తగ్గింది. అంటే చెలామణిలో ఉన్న మొత్తం నగదులో రెండువేల నోట్ల వాటా 10.8శాతానికితగ్గినట్లు ఆర్‌బిఐ వెల్లడించింది.



## రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు


### మంత్రి ఆదిమూలపు సురేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు**

వ్యవసాయ సీజన్ ప్రారంభం కాబోతున్నందున రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రపురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చెప్పారు. జిల్లా వ్యవసాయసలహా కమిటీ సమావేశం శుక్రవారం ప్రకాశం భవనంలో ఛైర్మన్ ఆళ్ళ రవీంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి సురేష్ మాట్లాడుతూ గత ఏడాది వినయోగాన్ని, ప్రస్తుత ఏడాది పరిస్థితులను అంచనావేసి ముందుగానే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని చెప్పారు. ఎరువులు, విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా సానికంగానే రైతులకు అందించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ విధానమని చెప్పారు. ఆర్‌బికెలు రైతుల అన్ని అవసరాలు తీర్చే ఆధునిక దేవాలయాలు అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు కూడా ఆర్‌బికెల ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో సేవలు అందించాలని మంత్రి స్పష్టం చేశారు. ఎంఆర్‌పి ధరలను ఉల్లంఘించి ఎరువులను, విత్తనాలను విక్రయించకుండా బహిరంగ మార్కెట్‌పైనా దృష్టిపెట్టాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెలా ఆర్‌బికె మండలస్థాయిలో జరిగే వ్యవసాయ సలహా కమిటీ సమావేశంలో సభ్యులు ప్రస్తావిస్తున్న అంశాలకు అధిక ప్రాదాన్యం ఇచ్చి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన అంశాలపై జిల్లా వ్యవసాయ సలహాకమిటీ సమావేశంలో తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపుదామని ఆయన చెప్పారు. జడ్పీచైర్మపర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితి ఎదురైనా అండగా ఉంటామనే ధైర్యం రైతులకు కల్పించాలని పిలుపునిచ్చారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వలన పంటలు దెబ్బతిన్న రైతులను త్వరగా ఆదుకునేలా పర్యవేక్షించాలని ఆమె సూచించారు. బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ కలిసి పనిచేసి రైతులకు అండగా నిలవాలని వెంకాయమ్మ కోరారు. ఆళ్ళ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ పంటల సేకరణ, ఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియలో ఎదురవుతున్న సాంకేతికసమస్యలను సత్వరమే ≫2

## ఘనంగా 'వలంటీర్‌కు వందనం'

### ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు సచివాలయ వలంటీర్లు బ్రాండ్ అంబాసిడర్లు
### సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులు ప్రదానం
### 2,33,719 మంది వలంటీర్లకు రూ.243.34 కోట్ల నగదు పురస్కారాలు: సీఎం జగన్



వలంటీర్లుకు ప్రభుత్వం అందిస్తున్న నగదు పురస్కారానికి సంబంధించిన భారీ చెక్కు నకలును ఆవిష్కరించిన సీఎం జగన్

**విజయవాడ,మే19,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం రాజకీయాలకు, మతాలు, కులాలకతీతంగా నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను స్వచ్ఛందంగా ప్రజల దగ్గరకు తీసుకువెళ్తున్న సచివాలయాల వాలంటీర్ల కృషి అభినందనీయమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. అన్ని వర్గాలకు నిస్వార్థంగా ప్రభుత్వ పథకాల లబ్ది అందించడానికి నిర్విరామంగా సహకరిస్తున్నారన్నారు.ప్రభుత్వం నిర్వహించే సంక్షేమ కార్యక్రమాలకు గ్రామ/వార్డు వాలంటీర్లు బ్రాండ్ అంబాసిడర్లన్నారు. వారి సేవలకు గుర్తింపుగా పురస్కారాలను,నగదు బహుమతులను ఇవ్వడం తమ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజలకు, ప్రజాప్రభుత్వానికి మధ్య వారధులు,సారధులుగా వాలం టీర్లు వ్యవహారిస్తున్నారన్నారు. తూర్పున సూర్యుడు ఉదయించకముందే చిక్కటి చిరు నవ్వులతో గుడ్‌మార్నింగ్ చెప్పి ప్రతి అవ్వాతాతకు మంచి మనవడిగా, మనవరాలిగా, ప్రతి వింతువుకు,దివ్యాంగుడికి చెల్లెమ్మ,అక్కలా, తమ్ముడు-అన్నలా ప్రతి నెలా ఒకటో తారీఖున అక్షరాల 64లక్షమందికి ప్రభుత్వ పెన్షన్‌అందిస్తున్నారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,33,719మంది గ్రామ/వార్డు సచివాలయాల వాలంటీర్లు రూ.243. 34కోట్లు నగదును,పురస్కారాన్ని ఈ యేడాదికి అందిస్తోంది.ఈ మొత్తంతో కలిపి ప్రభుత్వం ఇప్పటి వరకు మొత్తం 705.68 కోట్లు అందించారు.వీరు ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని ప్రజల చెంతకు తీసుకుని వెళ్ళుతున్నారు.వారి సేవలకు గుర్తుగా ప్రతి ఏటా ప్రభుత్వం వారికి మూడు కేటగిరిలుగా క్షేత్ర స్ధాయి నుంచి రాష్ట్ర స్ధాయి వరకు అందిస్తోంది.సేవా వజ్ర పురస్కారాన్ని రాష్ట్ర స్ధాయిలోని ప్రతి నియోజకవర్గం నుంచి ఎంపిక చేసిన అయిదుగురికి అంటే 175 నియోజకవర్గాలనుంచి మొత్తంగా 875 మందికి అవార్డును అందచేస్తారు.ఈ అవార్డు కింద బ్యాడ్జ్.మెడల్,శాలువాతో పాటు రూ.30వేల నగదును అందజేస్తారు.సేవారత్న అవార్డును ప్రతిమండలం, మున్సిపాలిటీపరిధిలో ఐదుగురు, కార్పొరేషన్ పరిధిలో ≫2



## 'ఉగ్ర' చర్యలు ఆపితేనే పాక్‌తో చర్చలు

### నిక్కీ ఏసియాతో ప్రధాని మోడీ ఇంటర్వ్యూ

**హీరోషిమా, మే 19:** జి7 దేశాల కూటమి సదస్సుల్లో పాల్గొనేందుకు జపాన్‌నగరం హిరోషిమా చేరుకున్న ప్రధాని నిక్కీ టైమ్స్‌కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. పాకిస్థాన్‌తో దౌత్యపరమైన, స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించేందుకు తాము సిద్ధమేనని,అయితే సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం వంటి చర్యలు కట్టిపెట్టాలని, అలాగే ఉగ్రవాదులు, ఉగ్రవాద స్థావారాలకు ఆశ్రయం ఇవ్వబోమన్న స్పష్టమైన వాతావరణం ఉంటేనే తాము పాకిస్థాన్‌తో దౌత్యపరమైన చర్చలకు ముందుకువస్తామని మోడీ తెలిపారు. భారత్‌తో మైత్రీబంధం అనేది ఇపుడు పాకిస్థాన్‌పై ఆధారపడి ఉందని, పాకిస్థాన్ ఇందుకు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంద ≫2

## కన్నడ కేబినెట్ ప్రమాణం నేడే



### సామాజిక వర్గాలను బేరీజు వేస్తూ 34 మంది మంత్రులుండే అవకాశం
### హాజరుకానున్న కాంగ్రెస్ మిత్రపక్షాల నేతలు

**న్యూఢిల్లీ, మే 19:** కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య, డిప్యూటీగా డికె శివకుమార్‌ల ప్రమాణ స్వీకారానికి సర్వం సిద్ధం అయింది. శనివారం కంఠీరవ స్టేడియంలో వీరి ప్రమాణస్వీకారానికి అధికార యంత్రాంగం సత్వర ఏర్పాట్లు చేస్తోంది. ఈ లోపు కర్ణాటక మంత్రివర్గంలోనికి తీసుకునే ఎమ్మెల్యేల పేర్లను ఎవరెవరిని తీసుకోవాలన్న ప్రణాళికలపై హైకమాండ్‌తో చర్చించేందుకు ఇరువురు నేతలు ఢిల్లీకి వెళ్లారు. మంత్రివర్గంలోనికి తీసుకునే ఎమ్మెల్యేల వివరాలు, వారికి ఏఏ పోర్టు ఫోలియోలు కేటాయించాలన్న వివరాలపై పార్టీ కేంద్ర నాయకత్వంతో చర్చించనున్నారు. ముందు రోజు సమావేశం అయిన కాంగ్రెస్ శాసనసభా పక్షం సిద్ధ రామయ్యను తమ నేతగా ఎన్నుకున్నది. అంతేకాకుండా వెంటనే గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని లేఖ ఇచ్చారు. ప్రతిగా గవర్నర్ కూడా సిద్ధ రామయ్యను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆమోదం తెలిపారు.

శనివారం మధ్యాహ్నం 12.30గంటలకు కంఠీరవ స్టేడియంలో సిద్ధరామయ్య, డికె శివకుమార్‌లు ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ కార్యక్రమానికి రాహుల్, సోనియా, ఖర్గేలతోపాటు ప్రియాంకలను కూడా ఆహ్వానించేందుకు ఢిల్లీకి ఇచ్చినట్లు తెలిపారు. ప్రచారంలో వారే మాకు మార్గనిర్దేశనం చేసారని, వ్యక్తిగతంగా తాను వారందరినీ ఆహ్వానించాలని నిర్ణయించినట్లు శివకుమార్ తెలిపారు. ఎంతమంది ఇతరపార్టీల నేతలు హాజరవుతారన్న అంశంపై వారు మాట్లాడుతూ మా వరకూ మేం పార్టీ కేంద్ర అధ్యక్షుడు, గాంధీ కుటుంబ సభ్యులను ఆహ్వానించేందుకు వచ్చామని, ఇతర ≫2

## రూ.40వేల కోట్ల భూ దోపిడీ

### జగన్ ప్రభుత్వాన్ని ప్రజలే తొలగిస్తారు: చంద్రబాబు
### జనసంద్రంగా మారిన అనకాపల్లి



శుక్రవారం అనకాపల్లి రోడ్‌షోలో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

**అనకాపల్లి, మే 19, ప్రభాతవార్త :** ధన పిశాచి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని రానున్న రోజుల్లో గద్దె దించేరోజులు దగ్గర పడ్డాయి అన్నారు.ఇదేం ఖర్మ కార్యక్రమంలో బాగా శుక్రవారం అనకాపల్లిలో జరిగిన బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ విశాఖలో దసపల్లా భూములు మధురవాడ, భూములు దోచుకోవడంలో వైసీపీ వాళ్ళకి చెల్లింది. ప్రజల నుంచి భూములు దోచుకుంటూ వైసీపీ నాయకులు వ్యాపారాలు చేస్తున్నారని, రానున్న రోజుల్లో గద్దెదించే రోజులు దగ్గర పడ్డాయి అన్నారు.ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి భూములు దోచుకుంటూ వైసీపీ నాయకులు వా ్యపారాలు చేస్తున్నారు. బాబాయ్ చంపిన వ్యక్తిని కాపాడడానికి జగన్ తహతహలాడు తున్నారని అన్నారు. విశాఖ అనేక కంపెనీలు తీసుకోస్తే తరిమేసే ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. విశాఖ మీద ప్రేమ కన్నా భూములు మీద ప్రేమ ఎక్కువ రుషికొండను కూడా గుండు చేసిన ఘనత జగన్‌కి దక్కిందని, అనకాపల్లి అనగానే బెల్లం గుర్తోస్తుంది రాష్ట్రంలోనే బెల్లం మంచి గిరాకీ ఉండేది నేడు చెరుకు రైతులు ఆవేదన పట్టించుకునే నాధుడు కరువు, రైతుల పైన విజిలెన్స్ కేసులు పెట్టడం వల్ల రైతులుఅనేకఇబ్బందులకు గురవుతున్నారు. ≫2

## లారీని ఢీకొన్న కారు నలుగురు విద్యార్థులు మృతి

**హైదరాబాద్, మే 19 ప్రభాతవార్త:** అందరూ ఇంటర్మీడియట్ కుర్రోళ్లు..అందరి వయస్సు 20ఏళ్లలోపు..మొత్తం 12 మంది విద్యార్థులు. అందరూ ఉండేది కూకట్‌పల్లి, నిజాంపేట, బాచుపల్లిలోనే. హాలీడేస్‌లో ఎంజాయ్ చేయటం కోసం ఫ్రెండ్స్ అందరూ రిసార్ట్స్ వెళదాం అని ఫిక్స్ అయ్యారు. దీంతో 7 సీటర్ కారును తీసుకుని..అందులో 12 మంది ఎక్కారు. ప్రసాద్ అనే యువకుడు డ్రైవ్ చేస్తున్నాడు. అసలే కుర్రోడు..ఆపై ఫుల్ స్పీడ్‌లో వెళుతున్నాడు..కారు స్పీడ్ 100కీలో మీటర్లపై ఉండగా..ఓషెన్‌పార్క్ వైపు వెళ్తుండగా నార్సింగ్ వద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యారు.ఓ బస్సును ఓవర్ టేక్ ≫2

## పొత్తులపై అధిష్ఠానం నిర్ణయం

### రాష్ట్రాభివృద్ధికి బిజెపి ఇతోధికసాయం: జివిఎల్




చిరుధాన్యాల స్టాల్‌ని ప్రారంభిస్తున్న సోము వీర్రాజు తదితరులు

**గన్నవరం(కృష్ణా), ఏప్రిల్19, ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం ఇతోధిక సాయం చేసిందని రాజ్యసభ సభ్యులు జివిఎల్. నరసింహారావు తెలిపారు. బిజెపి రాష్ట్రకార్యవర్గ సమావేశం రాష్ట్రఅధ్యక్షులు సోము వీర్రాజు అధ్యక్షతన శుక్రవారం గన్నవరంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన జివిఎల్ తదితరులు సమావేశం లోనూ అనంతరం మీడియాతో మాట్లాడారు. జివిఎల్ మాట్లాడుతూ మన రాష్ట్రానికి గత 9ఏళ్ళలో రూ.55వేల కోట్లు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. రహదారుల నిర్మాణానికి ఇతర రాష్ట్రాల కంటే రెట్టింపు స్థాయిలో జాతీయ రహదారుల నిర్మాణం పూర్తి చేసినట్లు వివరించారు. మన రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులకు గతం కంటే మూడు రెట్లు ఎక్కువ నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. పట్టణపేదలకు గృహాల నిర్మాణం కోసం రూ.32.5వేలకోట్లు కేంద్రం ఇవ్వగా కేంద్రం ఇస్తున్న నిధులను స్టిక్కర్లు వేసుకుని ఈప్రభుత్వం తమ ఘనతగా చెప్పుకుంటుందని ఎద్దేవా చేసారు. స్టిక్కర్ ప్రభుత్వం ప్రజలను ఏవిధంగా మభ్యపెడుతుందో ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బిజెపి చేపట్టిన చార్జిషీట్ ≫2

## వయోజన ఓటింగ్‌తో ప్రజాస్వామ్యం సక్సెస్

### ఎంపి విజయసాయి



**విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త:** 2023 జనవరి 1 నాటికి దేశంలో మొత్తం ఓటర్లు 94.50 కోట్లకు పైన ఉన్నారని, భారత ఎన్నికల సంఘం డేటామేసప్రకారం కొత్త ఏడాది మొదటిరోజున ప్రచురించిన మొత్తం ఓటర్లసంఖ్య 94,50,25,694 ఈ సమాచారాన్ని నాటి న్యాయశాఖ మంత్రి కిరణ్‌రిజీజు రాజ్యసభకు ఫిబ్రవరి 2న ఓ లిఖిత జవాబులో తెలిపారు. రాజ్యాంగం ప్రకారం తొలిసాధారణ ఎన్నికలకు ముందు 1951లో మొత్తం నమోదైన ఓటర్లు 1కోట్ల 32 లక్షలని, ఐదేళ్ళ తర్వాత 1957 ఎన్నికల సమయానికి వారి సంఖ్య 19.37కోట్లకు పెరిగిందని కొద్ది నెలల క్రితం రాజకీయ పక్షాలకు రాసిన లేఖ ద్వారా ఎన్నికల కమిషన్ వివరించింది. ఇలా దేశంలో కేవలం నివాసం (పౌరసత్వం) .నిర్ణీత వయసుకు చేరుకోవడం అనే ప్రధానఅర్హతల ద్వారా ప్రజలకు ఓటు హక్కు కల్పించే విధానం ప్రవేశపెట్టడం వెనుక ఆసక్తికర నేపథ్యం ఉంది. ప్రజలను వర్గాలుగా విభజించి ఒక దాని తర్వాత ఒక తరగతి జనానికి ఓటుహక్కు ఇవ్వలేదు. స్వతంత్ర భారతదేశం.నిర్ణీత వయసు నిండిన 1947లో 21 ఏళ్ళ. 1989 నుంచి18) ప్రజలందరికి జాతి, మత, కుల లింగభేధం లేకుండా ఓటు హక్కుకల్పించిన దేశంగా ఇండియా ప్రపంచంలో సంచనలం సృష్టిం చింది. పాశ్చాత్య దేశాల్లో మొదట ఉన్నత వర్గాలకు తర్వాత కార్మికుల, స్త్రీలకు ఓటు హక్కు కల్పించారు.ఓటు కోసం శ్రామికులు, మహిళాలోకం అనేక దశాబ్దాలుపోరాటం చేయాల్సి వచ్చింది.కాని ఇండియాకు స్వాతంత్ర్యం ప్రసగించడానికి ముందు ఏర్పాటైన రాజ్యాంగ పరిషత్తులో ≫2



వలంటీరుకు వందనం కార్యక్రమ వేదికపై అవార్డులందుకున్న వలంటీర్లతో సీఎం జగన్

# ఘనంగా 'వలంటీర్‌కు వందన'

≫ 10 మంది చొప్పున టాప్ ర్యాంకు సాధించిన 4,220 మందికి అందిస్తారు.వారికి రూ.20వేల నగదు పురస్కారాలను అందజేస్తారు. బ్యాడ్జ్,మెడల్,శాలువా ఇస్తారు.సేవా మిత్ర కింద ఏదాది పాటు ఎటువంటి ఫిర్యాదు లేకుండా పనిచేసిన 2.28,62మంది వాలంటీర్లకు బ్యాడ్జ్,మెడల్,శాలువాతో పాటు రూ.10వేలు నగదు అందజేస్తారు.శుక్రవారం విజయవాడ ఏ-ఎన్ కన్ వ్వెన్ సెంటర్లో"వాలంటీరుకు వందనం" పేరిట నిర్వహించిన కార్యక్రమంలో బటన్ నొక్కి ఈ పురస్కారాల ప్రధానాన్ని సీఎం వైఎస్ జగన్ లాంఛనంగా ప్రారంభించారు.వాలంటీర్లకు నేడు అందిస్తున్న నగదు పురస్కారాల మొత్తానికి సంబంధించి భారీ నకలు చెక్కును ఆవిష్కరించారు.సానికొండ సంధ్యారాణి(సేవా వజ్ర),గుడే సంధ్యారాణి(సేవారత్న), కాకునూరి వరలక్ష్మి(సేవామిత్ర),పెన్మెట్స విజయకుమార్(సేవా వజ్ర)షేక్ గుల్నాజ్‌బేగం(సేవారత్న),బయ్యారపు జ్యోతి(సేవా వజ్ర),జెస్సీ కాసుల(సేవారత్న),మల్లవరపు వెంకట కృష్ణారావు(సేవా వజ్ర), రాజపు మాధవి(సేవారత్న ), రాజ గోపాల స్వామి అబ్బీరా(సేవా వజ్ర), పున్నయ్య కోల(సేవారత్న), నాగలక్ష్మి నల్లగట్ల(సేవా వజ్ర), నిమ్మల నాగేశ్వరరావు(సేవారత్న),కొమ్మినేని సందీప్( సేవా వజ్ర),అరుణా దేవంగుల(సేవారత్న) అవార్డులను సీఎం జగన్ స్వయంగా వేదికపై అందించారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ జగనన్న వాలంటీర్ల సైన్యమైతే, విపక్షనేత చంద్రబాబుకు కడుపు మంటన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు నిస్వార్థంగా సైనికులు మాదిరిగా అందిస్తున్న వాలంటీర్ల సేవలు తాను మరువలేనన్నారు. గతంలో జన్మభూమి కమిటీల ఆగడాలు,వివక్ష,లంచాల ద్వారానే పథకాలు అమలయ్యే వన్నారు.ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో ప్రజలు మరువలేదన్నారు.గ్రామ సచివాలయ వాలంటరీ వ్యవస్థ తులసి మొక్కలాంటిదన్నారు. పేదల ప్రభుత్వంపై అసత్య ప్రచారాలను కొన్ని మీడియాల్లో,సామాజిక మాధ్యమాల్లో చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం చేసిన మంచిని గురించి ప్రతి గడపకు వెళ్లి చెప్పే వాలంటీర్లు మనకి అండగా ఉన్నారన్నారు. ఈ వ్యవస్థకు అడ్డంకులు కలిగించాలని విపక్షనేత చంద్రబాబు ప్రయత్నించారు.న్యాయవ్యవస్థను ఆశ్రయించి భంగపడ్డారన్నారు. 10జెఏసీగా మాత్రలు వేసుకున్నా చంద్రబాబుకు ఈ కడుపు మంట తగ్గదన్నారు.టీడీపీ అధికారంలోకి వస్తే తమ వారిని జన్మభూమిలు తెస్తామని చంద్రబాబు అంటున్నారన్నారు.జగనన్న వాలంటీర్ల ఒక సైన్యమని అంటూ తన ప్రసంగంలో పలు పర్యాయాలు ప్రస్తావించారు.ఈ సైన్యం గత ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. నవరత్నాల ఫిలాసఫీ వల్లే మనం పేదలందరికి సంక్షేమాన్ని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలు విస్తృతంగా ప్రజల దగ్గరకు చేరేందుకు వాలంటీర్లు ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు.ప్రజలకు ప్రభుత్వం అందించే కార్యక్రమాలను వివరించే మోటీవేటర్లుగా ఉండాలన్నారు.ఈ సభలో ఉప ముఖ్యమం త్రి బుడి ముత్యాలనాయుడు,పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్,వెల్లంపల్లి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ(వేణు)లు మాట్లాడుతూ సీఎం జగన్ ఒక ప్రత్యేక దృష్టికోణంతో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలన్ని మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు.దేశ చరిత్రలోనే వాలంటీర్ల వ్యవస్థ అపూర్వ ప్రయోగమన్నారు.సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఇంటికి నేరుగా చేరుతున్నాయన్నారు.వాలెంటరీలు ఉప్పాల నరేష్,హేమ తదితరులు సభలో సీఎం జగన్‌ను ప్రశంసిస్తూ మాట్లాడారు.సభా కార్యక్రమం ప్రారంభంలో వేదికపై ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి సీఎం జగన్ నివాళులర్పించారు.జో ్యతి ప్రజ్వలనతో సభను ప్రారంభించారు.మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు,ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను,శాసనసభ్యులు మల్లాది విష్ణు,కొక్కిలగడ్డ రక్షణనిధి,వసంత కృష్ణ ప్రసాద్, ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్,మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రమాణం నేడే

≫ అంశాలను ఏఐసీసీ చూసుకుంటుందన్నారు. ఎన్నికల ప్రచారంలో రాహుల్, ప్రియాంక గాంధీలు కర్ణాటక ప్రజలకు ఇచ్చిన హామీల అమలును కేబినెట్ మొదటి సమావేశంలోనే ఆమోదిస్తామని చెప్పారు. ఎలాంటి అపోహలకు తావులేని విధంగా అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉండేవిధంగానే కేబినెట్‌కూర్పు ఉంటుందని, మొత్తం మీడియాకు వివరిస్తామని డికెఎస్ తెలిపారు. అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఉంటుందని, అన్ని వర్గాలకు కూడా సముచితం ఉంటుందని, కొత్తవాతతరం ఎమ్మెల్యేలకు కూడా అండోకన అవసరం లేదన్నారు. కర్ణాటక మంత్రివర్గ సభ్యుల సంఖ్య 34 వరకూ ఏర్పాటుచేసుకోవచ్చు. అయితే మంత్రివర్గంలో బెర్త్‌కోసం ఆశావహుల సంఖ్య అంతకు రెట్టింపు సంఖ్యలో ఉంది. అనేకమంది జాతీయ పార్టీల నాయకులను కూడా ఆహ్వానించామని, వారంతా కూడా వస్తామని హామీ ఇచ్చారన్నారు. బిజెపి, జెడిఎస్ నాయకులను కూడా ఆహ్వానించినట్లు శివకుమార్ తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్; మహిళలకు 2000రూపాయలు, పదికిలోల బియ్యం, ప్రతి నిరుద్యోగ పట్టభద్రుడికి మూడువేల రూపాయలు భృతి, డిప్లొమా హోల్డర్లు 18నుంచి 25 ఏళ్ల లోపువారికి యువనిధికింద 1500 రూపాయలు, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటివాటిని పాలన పగ్గాలుచేపట్టిన తొలిరోజునుంచే అమలుచేస్తామని సిఎం, డిప్యూటీ సిఎం నాయకులు తెలిపారు. కాగా ప్రమాణస్వీకారానికి తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ హాజరవుతారు. అలాగే ఇతర భావసారూప్యత కలిగిన ఎంపిఎ కూటమి నేతలు కూడా హాజరుకానున్నట్లు తెలిపారు.పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ కార్యక్రమానికి హాజరవడం లేదు. ఆమెస్థానంలో ఆమె ప్రతినిధిని ప్రమాణ స్వీకారోత్సవానికి పంపించనున్నట్లు టిఎంసి ప్రకటించింది.

# పొత్తులపై అధిష్ఠానం నిర్ణయం

≫ కార్యక్రమం ద్వారా వైసిపి వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతుతోపాటు తాము అనుకున్న లక్ష్యం చేరుకున్నామని, తగలాల్సిన వారికి సూటిగా తగులుతున్నాయన్నారు. ఈనెల 26 వతేదీన ప్రధానిగా మోదీ పాలన 9ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా మోదీ పాలనలో దేశంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిం చేందుకు ఈనెల 29వతేదీ నుండి దేశవ్యాప్తంగా భారీ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జివిఎల్ తెలిపారు. మాజీకేంద్రమంత్రి పురందేశ్వరి మాట్లాడుతూ శుక్రవారం అవినాష్‌రెడ్డి అనుచరులు హైదరాబాద్‌లో మీడి యాపై చేసిన దాడులను బిజెపి తీవ్రంగా ఖండించారు. గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడు ముకున్నట్లు అవినాష్‌రెడ్డి ప్రెస్టేషన్‌కు లోనై ఇటువంటి ఘటనలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎన్నికల పొత్తుల గురించి ఎన్నికల సమయంలో అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొ న్నారు. ప్రస్తుతం తమ దృష్టంతా బిజెపిని బలోపేతం చేసే అంశంపైనే కేంద్రీకృతం చేసామన్నారు. బిజెపి అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన రాజశ్యామల యాగం ఎవరికోసం చేసారని ప్రశ్నించారు. సియం కుటుంబం బాగుండాలని దేవాదాయశాఖ డబ్బులతో యాగాలు చేస్తారా అని మండిపడ్డారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం భక్తుల సొమ్మును వినియోగించటం దారుణమని ఇంతకు ముందెన్నడూ ఇటువంటి ఘటను చూడలేదని విస్మయం వ్యక్తం చేసారు. ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ వివేకానందరెడ్డి హత్య గురించి జగన్‌మోహనరెడ్డి, భారతి, అవినాష్‌రెడ్డిలకు ముందేతెలుసని ఆరోపించారు. ఈరోజు సిబిఐ విచారణకు హాజరు కావాల్సిన అవినాష్‌రెడ్డి తల్లి అనారోగ్యం అంటూ కొత్తడ్రామాకు తెరతీసారని విమర్శించారు. వివేకా కేసులో దోషులకు దండన తప్పదని హెచ్చరించారు. అంతకు ముందు సమావేశం హాలు వద్ద చిరుధాన్యాల విక్రయ కేంద్రాన్ని బిజెపి రాష్ట్రఅధ్యక్షులు సోము వీర్రాజు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నాయకులు మాధవ్, శరణాల మాలతీరాణి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హిరోషిమా నగరంలో ప్రధాని మోదీకి ప్రవాస భారతీయులు స్వాగతం పలుకుతున్న దృశ్యం

# రూ.40వేల కోట్ల భూ దోపిడీ

≫ టీడీపీ అధికారంలోకి వస్తే వెల్లం మార్కెట్టును అభివృద్ధి పరుస్తాం టిడిపి అధికారం ఉంటే సుజల స్రవంతి పూర్తయ్యుండని వాటర్ సమస్య లేకుంటాం ఉండేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవన్నారు. బాబు వస్తే ఉద్యోగాలు వస్తాయనిబాబు యువతకు పిలిపించారు. టీడీపీ అధికార వస్తేనే వెంటనే ఇంటింటికి కోళాయి ఏర్పాటు చేస్తామని అమ్మ ఒడి బూటకం బాబు బుడ్డి మాత్రం ఉంది టీడీపీ అధికారం ఉన్నప్పుడు పల్లెలు అందంగా ఉండేవని నేడు అధ్వానంగా తయారయ్యాను రూ పంచాయితీరాజ్ వ్యవస్థని నాశనం చేశారు ధ్వంసమైంతరుదుకాకికి విలాసమైన ఇల్లులు పేదలకు భూమి ఇవ్వలేకపోతున్న జగన్‌రెడ్డి పేదలకు మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. పేదవాళ్లకి దమ్ముంటే మూడు సెంట్లు భూమిని ఇవ్వాలని సవాలు విసిరారు. గంజాయి క్యాపిటల్ అందగా విశాఖ ఉందని ఆరోపించారు. అమరావతి రాజధానిగా అభివృద్ధి పరుస్తూ విశాఖ కూడా అభివృద్ధిపరుస్తున్నాం. అనకాపల్లిలో అభివృద్ధి శూన్యం అనకాపల్లి అనుమతి నాశనం చేశారు. వినిస్తున్న భూములు దోచుకోవడంలో కొడిగుడ్డ మంత్రి సమాధానం చెప్పాలన్నారు. అనకాపల్లి పీలగోవిందరావు ఎమ్మెల్యేగా ఉండే టైంలో అభివృద్ధి చేశారని అన్నారు **మంత్రి అమర్‌పై విరుచుకుపడ్డ చంద్రబాబు:** అనకాపల్లి రోడ్డు వేయ్యలేని కోడిగుడ్డు మంత్రి నన్ను పవన్ కళ్యాణ్ తిట్టడానికి మాత్రం సమయం ఉంటుంది. మంత్రి హయాంలో రోడ్డు భూములు దోచుకున్నారని మంత్రి ఒక ఇండస్ట్రీ ఓపెన్ చేసిన సందర్భాలు లేవు ఇంత సభను సక్సెస్‌చేసిన టిడిపి శ్రేణులకు పీలా గోవిందరావు, నాగజగదీష్‌కు చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత, చింతకాయల అయ్యన్నపాత్రుడు మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మల్ల నరేంద్రభరిత సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు

≫ పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికా రులను కోరారు. విభిన్న రకాల పంటలను సాగుచేయడానికి పలువురు రైతులు మొగ్గు చూపుతున్నందున వారి ఆసక్తి మేరకు ఇండెంట్ తీసుకుని విత్తనాలను సరఫరా చేయాలని అధికారులను కోరారు. పెండింగ్‌లో ఉన్న ఆర్‌బికేల బిల్లులను త్వరగా ప్రభుత్వం నుంచి వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వ్యవసాయ, మత్స్యశాఖ రూపొందించిన పోస్టర్లను ఆవిష్క రించారు. సమావేశంలో పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ మాదాసి వెంకయ్య, జిల్లా వ్యవసాయా ధికారి శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బేబీరాణి, పిడిలు అన్నపూర్ణ, బాబూరావు, రవీంద్ర బాబు తదితర జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

# వయోజన ఓటింగ్‌తో ప్రజాస్వామ్యం సక్సెస్

≫ 1947 ఏప్రిల్ మాసంలోనే వయోజన ఓటింగ్ పద్ధతిపై సభ్యుల మధ్య ఓ అంగీకారం కుదిరింది. రాజ్యాంగ సభ సభ్యుల మధ్య ఈ ఒప్పందం కుదరడానికి రెండు దశాబ్దాల ముందే వయోజన ఓటింగ్ పద్ధతిప్రవేశపెట్టాలనే ప్రతిపాదనను పండిత నెహ్రూ చేసారు.1923 నెహ్రూ నివేదికతో వయోజన ఓటింగ్‌కు జాతీయోద్యమ కాలంలో హామీ: నిర్ణీత వయసు నిండిన భారత పౌరులందరికి ఎలాంటి వివక్ష లేకుండా ఓటు హక్కు ఇచ్చే వయోజన ఓటింగ్ ప్రక్రియ అమలులోకి తీసుకోస్తామని జాతీ యోదమ సమయంలో భారతీయులకు స్వాతంత్ర్య పోరాటం నడిపిన నేతలు హామీ ఇచ్చారు. 1928 లో భారత జాతీయ కాంగ్రెస్ నియమించిన జవ హార్‌లాల్ నెహ్రూ కమిటి-వయోజన ఓటింగ్ పద్ధతి అమలుచేయాలని సిఫార్సు చేసింది. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత దేశంలో వలసపాలనకు వ్యతిరేకంగా ఉధృతమైన జాతీయ పోరాటంలో ఈమేరకు జనం కూడా డిమాండ్ చేశారు. నాటి బ్రిటిష్ పాలకులు పరిమిత అధికారాలతో ఏర్పా టుచేసిన కేంద్ర, రాష్ట్రాల చట్టసభల ఎన్నికలకోసం ఓటర్ల నమోదు కార్యక్రమం ఆరంభించినప్పుడుకనీ విద్యార్హతలు, ఆస్తి,ప్రభుత్వానికి పన్ను చెల్లించే ఉన్నత వర్గాలకే ఓటు హక్కు కల్పించారు.

1935 భారత ప్రభుత్వ చట్టం అమలులోకి వచ్చాక ఈ కారణాల వల్ల దేశంలో మొత్తం ఓటర్లసంఖ్య మూడు కోట్లకు కాస్త ఎక్కువ.అటే నాటివయోజన జనాభాలో (21 ఏళ్ళు నిండినవారు) ఇది కేవలం ఐదో వంతు మాత్రమే. 1935 భారత ప్రభుత్వ చట్టం అమలులోకి తెచ్చే క్రమంలో ఓటు హక్కును ఎక్కువ వర్గాలకు విస్తరించాలనే విషయంపై నాటి బ్రిటిష్ ప్రభుత్వ అధికారులకు, చట్టసభల సభ్యులకు మధ్య పలు రకాల సంప్రదింపులు జరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో అత్యధిక పౌరులకు ఓటు హక్కు ప్రసాదించే వయోజన ఓటింగ్ ప్రక్రియ ఆచరణసాధ్యంకాదని అధికారులు వాదిం చారు. పాలనాపరంగా కూడా ఈ ప్రతిపాదన అభివర్ణించారు. 1947-50 మధ్య స్వతంత్ర్య భారతంలో వయోజన ఓటింగ్ అమలు చేయాలని నిర్ణయించి దాన్ని భారత నూతన రాజ్యాంగంలో చేర్చారు.అలా ప్రపంచంలో ఏ దేశంలోను జరగని గొప్ప ప్రయోగం 1951-52 ఎని ్నకల్లో చేసి భారతదేశం గొప్ప విజయం సాధించింది. రాజకీయ చైతన్యానికి గొప్పచదువులు, ఆస్తులు అవసరం లేదని, సహజసిద్ధమైన వివేకం ఉంటే చాలని, అదే రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యంను సక్రమ మార్గంలో నడిపిస్తుందని భారత ప్రజానీకం నిరూపించారు. సువిశాల భారతదేశంలో ఓటర్లనమోదు భాధ్యత తొలిభారత చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు 1950 మార్చిలో అప్పగించడానికి ముందు ఓటర్ల నమోదు ప్రక్రియ 1947సెప్టెంబర్‌లో ఆరంభమయ్యింది. ప్రపంచంలో అత్యధిక ఓటర్లు ఉన్న అతిపెద్దప్రజా స్వామ్య దేశంలో ఇండియా పేరు సంపాదించ డానికి, చలనశీల ప్రజాతంత్ర వ్యవస్థకు పునాదులు బలోపేతం కావడానికి ఈ వయోజన ఓటింగ్ ఎంత గానో ఉపకరిస్తుందని రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డి తెలిపారు.

# టీచర్ల వేతనాలు పెంపు

≫ రూ.14,600లు ఉండగా దీన్నికుడా రూ.19,350కి పెంచడం జరిగిందన్నారు. వ్యాయ మ ఉపాధ్యాయుల(పీఇటీ) వేతనం రూ.10, 900లు ఉండగా దీన్ని 16,350లకు పెంచినట్లు తెలిపారు.హెల్త్ సూపర్‌వైజర్,స్టాప్‌నర్సుల వేతనం రూ.12,900లు ఉండగా దానిని 19.350కి పెంచామన్నారు.ఈ పెంపుదలత 1791 మంది పార్ట్‌టైమ్ టీచర్లుతో పాటూ ఇతర సిబ్బందికి ప్రయో జనం జరిగిందని మంత్రి వివరించారు.

## వారం - వర్జ్యం

20-5-2023 శనివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం

జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి కృత్తిక

పాడ్యమి రా.08-27; కృత్తిక ఉ.07-29

వర్జ్యం రా.12-03 ల 01-42

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# లారీని ఢీకొన్న కారు: నలుగురు విద్యార్థులు మృతి

≫ చేయడానికి ప్రయత్నించి..రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. కారు రైట్ సైడ్..అతి వేగంతో లారీ వెనుక భాగాన్ని ఢీకొనటంతో..రైట్ సైడ్ కూర్చున్న నాలుగురు విద్యార్థులు చనిపోయారు. ప్రమాదం జరిగిన వెంటనే కారులోని ఎయిర్ బెలూన్స్ ఓపెన్ అయినా ఫలితం లేకుండా పోయింది. కారు నుజ్జునుజ్జు అయ్యింది.యాక్సిడెంట్ జరిగిన వెంటనే కారులోనే హార్షిత, అంకిత అనే సొంత అక్కా చెల్లెళ్లు చనిపోయారు. అదే ప్రమాదంలో నితిన్,అమృత్ అనే ఇద్దరు విద్యార్థులు సైతం చనిపోయారు. మిగతా వాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డవారికి మెహిదీపట్నం ప్రీమియర్ హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ అందిస్తున్నారు. డ్రైవింగ్ చేస్తున్న ప్రసాద్ కూడా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తరలించారు.

# 'ఉగ్ర' చర్యలు ఆపితేనే పాక్‌తో చర్చలు

≫ న్నారు. భారత్ ఇప్పటికే పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంపై అనేకపర్యాయాలు అంతర్జాతీయ వేదికలపైనా ప్రస్తావించామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చర్చలకు తగిన వాతావరణం ఏర్పాటుచేయాల్సి ఉంటుందని, ఉగ్రవాదం, ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం వంటి వాటిని ముందు కట్టిపెట్టాల్సి ఉంటుందన్నారు. ఉగ్రవాదం, చర్చలు ఒకే దారిలో నడవలేవని చెప్పారు. నిక్కీ ఏసియా ప్రతినిధితో మాట్లాడుతూ మోడీ చైనా సంబంధాలపైనా పలు సమాధానాలిచ్చారు. దక్షిణాది ప్రపంచం వాణిని వినిపించేందుకు భారత్ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని, అందుకు తగిన వాతావరణం కూడా ఏర్పాటుకు కృషిచేస్తుందన్నారు. భారత సార్వభౌమత్వం పరిరక్షణకు ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోమని మోడీ స్పష్టంచేసారు. చైనాతో శాంతి సామరస్య వాతావరణం నెలకొనేందుకు సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం ఎంతో అవసరం అవుతుందని, పరస్పర ఒప్పందాలను గౌరవించుకోవడంద్వారానే భారత్‌చైనా మధ్య సంబంధాలు మెరుగవుతాయని మోడీ చెప్పారు. సంబంధాలను సహజసిద్ధంగా కొనసాగించడంవంటివి ఇరుదేశాలకు మంచిదని, అలాగే ప్రపంచదేశాలకు సైతం ఎంతో ప్రయోజనకారి అవుతుందని తెలిపారు. ఇక ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధంపరంగా భారత్ మధ్యవర్తిత్వంపాత్ర వహిస్తుందా అన్న అంశంపై మోడీ స్పందిస్తూ భారత్ ఉక్రెయిన్ వివాదంపై ఇప్పటికే స్పష్టతనిచ్చిందని పేర్కొన్నారు. శాంతిమార్గంవైపే భారత్ నిలుస్తుందని, అదే మా ధృఢసంకల్పం అన్నారు. ఆహారం, ఇంధనం, ఎరువులు వంటి వాటి ధరలు పెరుగుదలపై నియంత్రణ చేయాల్సి ఉంటుందన్నారు. రష్యా, ఉక్రెయిన్ రెండుదేశాలతోను నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉంటామని, పరస్పర సహకారం కొనసాగుతుందని అన్నారు. వివాదాలతోకాకుండా సామరస్య వాతావరణంలో కొనసాగుతామన్నారు. జపాన్, భారత్ దేశాలు ప్రజాస్వామ్య విలువలతో కొనసాగిన దేశాలన్నారు. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, చట్టాల అమలు విధానాలే రెండుదేశాలమధ్య మరింత సాన్నిహిత్యాన్ని పెంచిందన్నారు.



శుక్రవారం న్యూఢిల్లీలో భూవిజ్ఞాన శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న కిరణ్ రిజిజు

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కళాకారులకు సన్మాన యోగం. ఆలయాలు సందర్శిస్తారు.

**వృషభం:** ఉద్యోగులకు సంతృప్తికరం. వ్యాపారులకు రుణాలు మంజూరు.

**మిథునం:** వృత్తి రంగాల్లోని వారికి ఖర్చులధికం. సమస్యలు పరిష్కారం.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలు తీరుతాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**సింహం:** రుణాలు తీరుస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**తుల:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. ప్రతికూలతలున్నా పనులు పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** ఆందోళన చెందుతారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మకరం:** భాగస్వామ్య వ్యవహారాలు సానుకూలం. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సామాన్య ధన లాభం.

**మీనం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:19/05/23

DAY - SINGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 635979
2nd Prize Rs.7000/- 87567
3rd Prize Rs.3500/-
46296 58174 59020 61192 64701
66143 66240 66279 67961 88677
4th Prize Rs.200/-
1144 1221 1366 1709 1956 2197 3315
4085 4720 7661
5th Prize Rs.100/-
2318 2482 3122 4623 5930 6135 6734
6999 8254 8928
6th Prize Rs.50/-
0133 1302 2591 4133 5833 7080 9402
0138 1304 2711 4217 5908 7081 9452
0215 1308 2763 4324 5997 7109 9527
0257 1388 2840 4398 6137 7199 9700
0345 1410 2920 4612 6163 7460 9789
0415 1471 3142 4862 6247 7599 9803
0439 1525 3381 4883 6290 7743 9816
0515 1671 3416 5003 6299 7744 9894
0573 1701 3439 5012 6339 7756 9912
0575 1727 3483 5048 6446 7791 9941
0659 1904 3672 5080 6551 7851
0789 2029 3866 5119 6907 8277
0806 2070 3949 5481 6959 8297
0946 2443 4034 5593 7000 8301
1083 2532 4128 5664 7060 9118

DAY - KUIL SERIES Dr No:187
1st Prize Rs.100000/- 826367
2nd Prize Rs.7000/- 04292
3rd Prize Rs.3500/-
01827 12223 21425 33364 50930
53031 69070 69512 74870 90060
4th Prize Rs.200/-
0244 1493 2144 2801 3946 4110 5792
8039 9250 9687
5th Prize Rs.100/-
1136 1652 1743 3123 6087 6462 6796
7422 8796 9259
6th Prize Rs.50/-
0062 1261 2140 3163 5743 7394 9019
0158 1309 2198 3208 5830 7433 9083
0235 1367 2229 3324 5836 7461 9235
0303 1414 2255 3849 5837 7533 9452
0336 1431 2312 4179 5884 7595 9467
0493 1551 2323 4207 6210 7601 9594
0549 1761 2336 4314 6416 7842 9634
0558 1804 2359 4387 6640 8104 9797
0640 1821 2419 4390 6651 8311 9906
0680 1841 2452 4510 6837 8536 9951
0762 1877 2459 4717 6937 8696
0785 1889 2777 4823 6967 8701
0786 1992 2946 5596 7022 8714
1088 2079 2952 5658 7046 8921
1208 2131 3083 5663 7162 8985

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:19/05/23

DAY - ROSA SERIES Dr No:187
1st Prize Rs.100000/- 992183
2nd Prize Rs.7000/- 56530
3rd Prize Rs.3500/-
01090 05172 06270 12552 30490
37953 50202 74921 82794 86401
4th Prize Rs.200/-
0133 0524 0873 3559 5501 5807 6210
6480 7484 9322
5th Prize Rs.100/-
0149 1656 2569 2772 3390 5137 5330
8525 9530 9627
6th Prize Rs.50/-
0084 1637 2955 3925 5524 7513 9145
0094 1687 2966 3942 5694 7581 9158
0297 1727 2970 4031 5723 8001 9164
0419 1802 2973 4064 5789 8076 9170
0446 1850 3025 4101 5830 8181 9347
0476 2075 3108 4269 5969 8240 9512
0531 2133 3150 4272 6229 8325 9647
0572 2196 3255 4304 6653 8432 9680
0593 2400 3273 4395 6686 8444 9734
0645 2403 3527 4483 6774 8447 9744
0671 2607 3534 4534 6952 8558
0849 2619 3628 4548 7121 8649
1273 2712 3709 4603 7196 8788
1439 2785 3802 4786 7267 8821
1578 2921 3822 5056 7507 9032

DAY - DEAR SERIES Dr No:187
1st Prize Rs.100000/- 582457
2nd Prize Rs.7000/- 41211
3rd Prize Rs.3500/-
03440 07410 31952 39186 47062
57990 66622 69865 81808 91580
4th Prize Rs.200/-
0810 0973 1591 2483 3228 4054 4707
5102 7338 8549
5th Prize Rs.100/-
1077 1537 2247 4808 5313 5588 8721
8954 9369 9833
6th Prize Rs.50/-
0026 2206 4006 4934 6942 8107 9201
0072 2425 4070 5371 7070 8338 9213
0153 2581 4071 5394 7078 8466 9214
0226 2619 4082 5439 7135 8495 9308
0306 2760 4173 5664 7157 8529 9484
0337 2933 4295 5679 7487 8537 9570
0351 3086 4314 5883 7500 8653 9583
0598 3387 4400 5964 7515 8662 9628
0690 3463 4421 6255 7543 8849 9690
1005 3497 4519 6343 7599 8900 9705
1124 3527 4581 6366 7606 8912
1136 3529 4598 6399 7641 8985
1574 3676 4686 6408 7706 9076
1761 3708 4769 6473 7737 9087
2042 3996 4864 6618 8005 9092

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:19/05/23

DAY - THANGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 174712
2nd Prize Rs.7000/- 48978
3rd Prize Rs.3500/-
15322 27030 37833 40904 43226
70837 72021 92706 93726 99137
4th Prize Rs.200/-
0467 1048 4086 4404 5773 6669 6840
7260 7263 8759
5th Prize Rs.100/-
1145 1659 1944 2247 2724 3565 5789
5953 9101 9895
6th Prize Rs.50/-
0174 2761 4009 4762 5900 7088 9110
0197 2774 4016 4866 5967 7114 9457
0200 2931 4034 4899 6012 7370 9600
0379 3053 4045 4901 6031 7384 9612
0539 3135 4121 5045 6121 7395 9656
0787 3208 4206 5049 6349 7612 9715
0889 3270 4217 5152 6371 7839 9742
0966 3459 4248 5205 6489 7880 9763
1022 3474 4255 5414 6541 8066 9970
1155 3638 4300 5417 6720 8169 9988
1188 3717 4333 5447 6726 8389
1239 3777 4490 5452 6729 8646
1491 3880 4513 5536 6736 8746
2200 3913 4632 5539 6884 8812
2306 3918 4759 5731 7008 8869

DAY - VAIRAM SERIES Dr No:46
1st Prize Rs.50000/- 422246
2nd Prize Rs.7000/- 33145
3rd Prize Rs.3500/-
05224 08859 41295 42051 42790
45353 52108 71881 80537 96093
4th Prize Rs.200/-
0064 0708 0918 2281 2472 3224 4519
5401 6190 8946
5th Prize Rs.100/-
4548 4618 4862 5385 5612 6184 6534
6945 7131 8629
6th Prize Rs.50/-
0083 1318 2825 4124 6014 7398 9506
0184 1658 3052 4144 6176 7811 9615
0324 1762 3132 4321 6420 7895 9620
0330 1858 3138 4576 6456 8016 9646
0477 1936 3208 4668 6708 8046 9673
0641 2048 3510 4848 6709 8230 9747
0834 2190 3606 5007 6730 8324 9812
0890 2386 3645 5171 6750 8675 9877
0907 2578 3654 5192 6761 8821 9892
0976 2582 3674 5223 6792 8970 9941
0985 2621 3735 5335 6964 9062
1145 2630 3774 5416 7258 9142
1163 2739 3947 5527 7262 9285
1222 2787 4027 5859 7286 9344
1287 2797 4036 6010 7372 9371

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:19/05/23

DAY - NALLANERAM SERIES Dr No:187
1st Prize Rs.50000/- 162947
2nd Prize Rs.7000/- 98896
3rd Prize Rs.3500/-
23581 31265 38769 52764 53949
56495 74948 96010 96746 99588
4th Prize Rs.200/-
1244 2736 3223 5908 6201 6308 6648
9059 9425 9737
5th Prize Rs.100/-
0147 0526 3308 3566 4409 5433 6328
7260 8518 9612
6th Prize Rs.50/-
0021 1788 2771 4420 6008 8068 9286
0055 1903 2796 4438 6057 8208 9549
0354 1956 2918 4447 6112 8241 9594
0533 2018 2954 4506 6174 8286 9621
0695 2176 3087 4573 6222 8315 9660
0733 2268 3106 4630 6253 8338 9688
0743 2290 3172 4738 6444 8430 9822
0765 2451 3180 4861 6640 8458 9838
0972 2502 3262 5175 6660 8526 9858
0990 2583 3349 5179 6842 8548 9901
1042 2642 3524 5214 6933 8706
1115 2651 3945 5233 7421 8709
1198 2711 4249 5429 7439 8757
1310 2724 4259 5801 7561 8893
1573 2758 4398 5815 7760 9269

DAY - MANI SERIES Dr No:46
1st Prize Rs.50000/- 652832
2nd Prize Rs.7000/- 36697
3rd Prize Rs.3500/-
10783 15141 24088 31705 66735
74206 78612 84157 86052 93563
4th Prize Rs.200/-
3703 4347 5054 5410 5817 6454 6678
6720 7996 9237
5th Prize Rs.100/-
0705 1285 3318 3935 4327 7603 7615
8012 9118 9620
6th Prize Rs.50/-
0041 1565 3778 5044 5843 7256 8909
0099 1621 3982 5065 5871 7283 8986
0106 1623 4057 5172 5873 7433 9080
0320 1706 4220 5272 5915 7452 9088
0372 2012 4262 5301 6054 7743 9303
0380 2018 4316 5313 6276 7820 9530
0790 2561 4339 5371 6623 7882 9598
0838 2564 4450 5464 6672 8110 9654
0843 2574 4485 5499 6677 8216 9732
1055 2771 4651 5552 6748 8245 9740
1130 2818 4687 5570 7041 8313
1177 2970 4771 5637 7042 8567
1260 3023 4841 5661 7148 8682
1455 3106 5018 5711 7149 8695
1467 3755 5023 5803 7233 8816

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:19/05/23

DAY - KUMARAN SERIES Dr No:187
1st Prize Rs.50000/- 172547
2nd Prize Rs.7000/- 28114
3rd Prize Rs.3500/-
16957 19093 23659 23668 44701
44962 46935 88026 88335 92942
4th Prize Rs.200/-
0597 1282 2551 3252 3339 5161 6709
7824 8187 8487
5th Prize Rs.100/-
0573 1096 1605 2073 2415 3606 6662
6749 7055 9871
6th Prize Rs.50/-
0086 2029 3820 5681 6941 7784 9205
0359 2174 3834 5718 6944 7891 9298
0899 2197 3944 5734 7017 7960 9416
0950 2498 4100 5761 7027 8302 9445
1069 2538 4291 5836 7145 8554 9469
1129 2636 4578 5865 7211 8560 9557
1212 2740 4651 5971 7244 8602 9619
1396 2795 4743 6308 7248 8674 9757
1555 2878 4798 6334 7313 8679 9918
1648 2947 4852 6667 7440 8720 9962
1685 2977 4858 6678 7444 8771
1755 3334 5219 6740 7486 8813
1858 3601 5227 6793 7697 8926
1973 3743 5297 6797 7707 9100
1999 3787 5568 6927 7721 9164

DAY - VISHNU SERIES Dr No:187
1st Prize Rs.50000/- 536741
2nd Prize Rs.7000/- 52471
3rd Prize Rs.3500/-
30053 39965 46028 49216 59338
65536 70056 82865 83949 99758
4th Prize Rs.200/-
0814 0990 1679 1897 5115 7249 7395
7789 8991 9750
5th Prize Rs.100/-
0142 0776 3169 7208 7818 8384 8692
8908 9646 9980
6th Prize Rs.50/-
0005 1231 3162 4885 6177 7598 8995
0127 1316 3310 4914 6233 7688 9045
0181 1407 3442 4987 6487 7743 9202
0427 1479 3672 5065 6592 7797 9219
0443 1539 3745 5099 6889 8083 9280
0482 1754 3767 5136 6901 8091 9502
0538 2051 3783 5149 7013 8387 9503
0548 2153 4186 5287 7059 8587 9608
0756 2237 4227 5352 7109 8625 9885
0853 2261 4287 5520 7156 8661 9896
0938 2375 4388 5533 7176 8737
0974 2685 4423 5654 7337 8905
0976 2938 4451 5838 7424 8928
1073 3002 4465 6076 7442 8980
1121 3055 4565 6093 7523 8989

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:19/05/23

SWARNALAXMI SERIES Dr No:187
1st Prize Rs.50000/- 564719
2nd Prize Rs.7000/- 75706
3rd Prize Rs.3500/-
18510 29122 31829 42731 53339
64541 75423 86568 97141 97313
4th Prize Rs.200/-
1963 4134 4333 4631 6081 6390 6619
6673 7985 9539
5th Prize Rs.100/-
1346 1366 2606 2890 5547 6282 6417
9009 9238 9302
6th Prize Rs.50/-
0100 1695 2852 4471 5587 7554 9126
0116 1891 3090 4574 6158 7620 9245
0241 1953 3242 4651 6271 7833 9419
0456 1955 3472 4757 6339 7980 9424
0457 2095 3568 4795 6389 7996 9430
0579 2258 3617 4804 6446 8201 9509
0683 2331 3639 5080 6549 8217 9696
0735 2505 3709 5126 6614 8243 9701
0875 2525 3898 5137 7027 8408 9772
0888 2559 4037 5139 7042 8529 9946
0993 2596 4098 5246 7052 8535
1216 2645 4191 5392 7122 8562
1290 2647 4213 5411 7236 8758
1502 2769 4322 5490 7329 8971
1626 2845 4443 5571 7506 9003

DAY - LION SERIES Dr No:46
1st Prize Rs.50000/- 952447
2nd Prize Rs.7000/- 63215
3rd Prize Rs.3500/-
17803 28300 39512 41795 52795
63603 74187 74962 85659 96116
4th Prize Rs.200/-
0588 2648 3777 3912 4396 4622 4675
5100 6089 9349
5th Prize Rs.100/-
3755 5755 6603 7232 7923 8422 8657
9251 9521 9608
6th Prize Rs.50/-
0281 2240 3308 5236 6660 7368 8799
0290 2284 3319 5392 6678 7403 8844
0393 2286 3439 5432 6787 7421 8933
0616 2395 3460 5615 6800 7432 8970
1183 2443 3463 5724 6857 7624 8992
1203 2758 3855 5936 6949 7652 9084
1294 2783 4150 5946 7001 7784 9538
1402 2788 4204 5999 7008 7944 9783
1507 2794 4211 6114 7019 7997 9852
1564 2799 4609 6158 7050 8227 9993
1865 2801 4674 6169 7061 8295
2044 2803 4941 6183 7173 8315
2147 3055 5019 6256 7204 8348
2151 3126 5047 6351 7248 8397
2187 3209 5125 6579 7316 8438

## నేటి నుంచి విశాఖ-కాచిగూడ ఎక్స్‌ప్రెస్ పాలమూరు వరకు

**గుంతకల్లు రైల్వే, మే 19 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాఖపట్నం-కాచిగూడ-విశాఖపట్నంల మధ్య తిరుగుతున్న నెంబర్ 12861/62 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 20శనివారం నుంచి పాలమూరు (మహబూబ్‌నగర్) జిల్లా కేంద్రం వరకు పొడిగించినట్లు రైల్వేవర్గాలు తెలిపాయి.

**విశాఖపట్నం-మహబూబ్‌నగర్ సూపర్ ఫాస్ట్ రైలు వేళలు**

విశాఖపట్నం నుంచి మహబూబ్‌నగర్ వెళ్లే నెంబర్12861 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజు సాయంత్రం 6:40 గంటలకు విశాఖపట్నం నుంచి బయల్దేరి కాచిగూడకు మరుసటిరోజుఉదయం6:45/55, ఉందానగర్ 07:19/20, షాద్‌నగర్ 07:44/45, జడ్చర్ల 08:15/16, మహబూబ్‌నగర్‌కు 9:20గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మహబూబ్‌నగర్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 12962 సూపర్ ఫాస్ట్ఎక్స్‌ప్రెస్ రైలు మహబూబ్‌నగర్ నుంచి ప్రతిరోజు సాయంత్రం 4:10 గంటలకు బయల్దేరి, జడ్చర్ల 4:26/27, షాద్‌నగర్ 4:57/58, ఉందానగర్ 5:23/24, కాచిగూడకు 6:10/20 నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 6:50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలు సర్వీసులు విశాఖ-మల్కాజ్‌గిరి-విశాఖల మధ్య రాకపోకలకు సంబంధించిన వేళల్లో ఎలాంటి మార్పులు లేవని ప్రస్తుతం ఉన్న వేళల్లోనే ఈ రైళ్లు యధావిధిగా తిరుగుతాయని రైల్వే వర్గాలు తెలిపాయి.

# జగన్ కార్ల్‌మార్క్స్‌లా వర్గపోరుపై మాట్లాడడమా?

## జనసేన అధినేత పవన్



**విజయవాడ,మే19,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ కార్ల్ మార్క్స్ మాదిరిగా వర్గయుద్ధం గురించి మాట్లాడుతున్నారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.ట్విటర్ వేదికగా ఆయన సీఎం జగన్‌పై పలు విమర్శలు చేస్తున్నారు.సీఎం జగన్ తన ప్రసంగాల్లో తరచూ అణచివేత వర్గాలు గురించి,పేదల గురించి మాట్లాడుతున్నారన్నారు.ఆయన ఇలా కార్ల్‌మార్క్స్ తరహాలో మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.అణిచివేసేవర్గానికి చెందిన సీఎం జగన్ అణచివేతకు గురవుతున్న వర్గాల గురించి ఎందుకు మాట్లాడుతున్నారని పవన్ ప్రశ్నించారు.ఆయన క్లాస్‌వార్ అనడమేమిటని పవన్ అన్నారు. తన కామెంట్లపై సందేహాలు ఉంటే, ఏపీ మానవ హక్కుల సంఘాలను సంప్రదించాలన్నారు.2021 నవంబరు 11 న కురిసిన భారీ వర్షాలకు అన్నమయ్య డ్యాం తెగిపోయిందన్నారు.ఈ వరద వల్ల 332 మంది ప్రజలు జలసమాధి అయ్యారని తన ట్వీట్ ద్వారా గుర్తు చేశారు.అంతర్జాతీయంగా ఈ ఘటన జరిగిన వెంటనే ఏపీ సీఎం జగన్ అసెంబ్లీలో చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన ఒక హైలెవల్ కమిటీ వేస్తున్నామన్నారు.ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ప్రకటించారన్నారు. ఆ కమిటీ నివేదిక ఎమైందో సీఎం జగన్,డ్యాం విషయంలో సీఎం ఏమీ చర్యలు తీసుకున్నారో చెప్పడికి ఎరుగ అన్నారు.ఇతర ప్రాజెక్టులకు సంబంధించి సీఎం జగన్ వేసిన కమిటీ ఏమి నివేదిక ఇచ్చిందో కూడా తెలియదన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు విషయంలో సీఎం జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో వ్యవహరించిందన్నారు. ఏడాది లోపు డ్యాం నిర్మిస్తా న్నారన్నారు. ఏడాది దాటినప్పటికి జరిగిందేమి లేదన్నారు. ఈ 18 నెలల్లో సాధించిందేమిటంటే, అన్నమయ్యడ్యాం పొంగులేటికి 3.94 శాతం అదనపు ప్రయోజనంతో రివర్స్ టెండరింగ్ డ్రామా నడిపి పనిని రూ.660కోట్లుకు అప్ప చెప్పారంటూ పవన్ కళ్యాణ్ ఆరోపించారు.ఈ డ్యామ్ దగ్గర గుప్పెడు మట్టి వేసిన దాఖలాలు లేవన్నారు. ఇటీవల ట్విటరు వేదికగా పవన్ కళ్యాణ్‌పై విమర్శలు గుప్పిస్తున్నారన్నారు.

## కబ్జాదారుల నుంచి రూ.200కోట్ల స్థలాన్ని కాపాడండి

### సిఎం జగన్ లేఖ రాసిన రామకృష్ణ



**విజయవాడ,మే19,ప్రభాతవార్తప్రతినిధి:** అనంతపురం నడిబొడ్డున ఉన్న సుమారు రూ.200 కోట్లు విలువైన సిస్సమ్మ కాంపౌండ్(సీఎస్ఐ) స్థలాన్ని కబ్జాదారుల భారినుంచి కాపాడాలని సీపీఐ రాష్ట్రసమితి కార్యదర్శి, ఎంఎల్ఏ కె. రామకృష్ణ సీఎం జగన్‌కు రాసిన లేఖలో కోరారు. సీపీఐ రాష్ట్రసమితి ఆ లేఖను ఇక్కడ మీడియాకు విడుదల చేసింది.7.67ఎకరాల సీఎస్ఐ చర్చి స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసేందుకు 2007నుంచి బిఎస్ఆర్ బ్రదర్స్ విశ్వప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆయా భూముల్లో నివాసముంటున్న పేదలు, విద్యా సంస్థలను ఖాళీ చేయించేందుకు పలుమార్లు దౌర్జన్యాలు, దాడులకు పాల్పడుతున్నారన్నారు.దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డితో పాటు కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రబాబు సీఎంగా ఉన్న కాలంలో బిఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్ ఆగడాలకు అడ్డుకట్ట వేసారన్నారు. బిఎస్ఆర్ సోదరులు సృష్టించిన దొంగపత్రాలను రద్దు చేయాలని 'చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా' వారు కోర్టులో కేసు వేసారన్నారు. కోర్టు నుంచి తుది తీర్పు వెలువడే వరకు ఆ భూముల్లో ఎలాంటి చట్ట విరుద్ధమైన అక్రమ కట్టడాలు జరగకుండా సంబంధిత రెవెన్యూ అధికారులు ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఈ విషయంలో సీఎస్ఐ ప్రజలు, విద్యాసంస్థల రక్షణ కల్పించేలా పోలీసు అధికారులను ఆదేశించాలని రామకృష్ణ సీఎం జగన్‌కు రాసిన లేఖలో కోరారు.

## మద్యం స్థావరాలపై పోలీసుల మెరుపుదాడి

# 400 మద్యం సీసాలు స్వాధీనం



స్వాధీనం చేసుకొన్న మద్యం సీసాలు

**గణపవరం, మే 19 ప్రభాతవార్త:** గణపవరం మండలం పిప్పర గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం స్థావరంపై శుక్రవారం ఉదయం పోలీసులు దాడిచేసి ఇతర రాష్ట్రలనుండి తెచ్చి నిల్వఉంచిన 400 మద్యం సీసాలు స్వాధీనం చేసు కొన్నారు.వారు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా ఎస్పి యు.రవిప్రకాష్ ఆదేశాలతో తాడేపల్లిగూడెం ఇంచార్జి డిఎస్‌పి,భీమవరం డిఎస్‌పి శ్రీనాథ్ పర్యవేక్షణలో తాడేపల్లిగూడేం సిఐ ఎస్ వివిఎస్ మూర్తి ఆధ్వర్యంలో గణపవరం ఎస్ఐ వేముల వెంకటేశ్వరరావు తన సిబ్బందితో రెండు చోట్ల దాడిచేసి అరుణచల్‌ప్రదేశ్, కర్ణాటక, పాండిచ్చేరి రాష్ట్రల నుండి అక్రమంగా తెచ్చి మద్యం (మద్యం విలువ రూ.2,38,960లు)స్వాధీనం చేసు కొన్నారు.జిల్లా ఎస్పి రవిప్రకాష్ మాట్లడుతూ గణపవరం మండలం పిప్పర గ్రామనికి చెందిన రావిపాటి శ్రీనివాసరావు అక్రమంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో ఉండ్రాజవరం వడ్లూరు గ్రామనికి చెందిన ఐ.పాపినాయుడు లారీడ్రైవరంగా పని చేస్తున్నాడు అతని ద్వారా ఇతర రాష్ట్రలనుండి మద్యం సీసాలు తీసుకువచ్చి ఇక్కడ అధిక రెట్లకు మద్యం అమ్ముతున్నాడు.రావిపాటి శ్రీనివాసరావు పాపినాయుడు వద్ద నుండి కోని జుత్తిగా నాగేశ్వర రావు, గాదిరాజు రాంబాబు వారికి డబ్బు ఆశ చూపి వారికి తెలిసిన వారికి ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతున్నారు. మరియు కోలనవాడ సురేష్‌రాజు కుడా పాపినాయుడు వద్ద నుండి ఇతర రాష్ట్రల నుండి అక్రమ మద్యం తెచ్చుకోని తోటకూర శివరామరాజు దగ్గర ఉంచి సురేష్‌రాజు తెలిసి వారికి ఎక్కువ రేటుకు మద్యం అమ్ముతున్నాడు. రాబడిన సమాచారం ప్రకారం పిప్పిర గ్రామంలో వారి స్థావరంపై మెరుపుదాడి చేసి అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం స్వాధీనం చేసుకోన్నామని అన్నారు. గణపవరం ఎస్ఐ వేముల వెంకటేశ్వరావు,పెంటపాడు ఎస్ఐ సత్యనారాయణ. తాడేపల్లిగూడెం రూరల్ ఎస్ భద్రడి రత్నప్రసాదు, కాంతయ్య,కె భీమరాజు, పిట్టా జగపతి వారిని జిల్లా ఎస్పి రవిప్రకాష్ అభినందించారు.

# 37 మంది అడిషనల్ ఎస్పీలు బదలీ

**విజయవాడ,మే19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలువురు అడిషనల్ ఎస్పీలను బదలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. 37 మంది అడిషనల్ ఏస్పీలను డీజీపీ బదలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. వీరిలో 18 మందికి డిఎస్పీ స్థాయి నుంచి పదోన్నతి లభించింది.సివిల్ డీఎస్పీలు వైబిటీఎ ప్రసాద్, ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు, ఆర్,రాఘువేంద్ర,ఎంజెవి భాస్కరరావు, ఆర్.శ్రీహరిబాబు, కె.ఖాదర్‌భాషా, గురుగుబెల్లి ప్రేమ్‌కాజల్, షేక్ మసూమ్ భాషా, జె.తిప్పేస్వామి,గుంటుపల్లి శ్రీనివాసరావు,ఎన్,విష్ణు,జీవీ రమణమూర్తి,బి.ఉమామహేశ్వరరావు,ఎల్.సుధాకర్,కె.ప్రవీణ్‌కువార్,సీహెచ్,సురేష్, ఎస్‌కె చంద్రశేఖర్, వై.విజయభాస్కర్‌రెడ్డిలకు అడిషినల్ ఎస్పీలుగా పదోన్నతి లభించింది. పదోన్నతి లభించిన వారిలో తిప్పేస్వామికి శ్రీకాకుళం,ఎన్ విష్ణులకు సత్యసాయి జిల్లాల్లో పోస్టింగ్ లభించింది. ప్రేమ్‌కాజల్‌కు కాకినాడ,ఎస్,ఖాదర్‌భాషాకు అంబేద్కర్ కోనసీమ జిల్లా,మహేంద్రమాతేకు ఎసీబీ హెడ్ ఆఫీస్‌లో,ఎంజెవి భాస్కరరావుకు ఏలూరు అడిషినల్ ఎఎస్పీలుగా పోస్టింగ్ లభించింది.జివి రమణమూర్తికి విజయవాడ టాస్క్‌పోర్టు అడిషినల్ డీసీపీగా పోస్టింగ్ ఇచ్చారు.ఎస్‌కె మసూమ్ భాషాకు కడప,ఆర్.శ్రీహరిబాబుకు కృష్ణాజిల్లా,ఆర్,రాఘువేంద్రకు పల్నాడు,జి.వెంకట్రాముడుకు అనంతపురం,వైబిపిటిఎ ప్రసాద్‌కు చిత్తూరుకు.సిహెచ్ సురేష్‌కు సిఐడిలో, ప్రవీణ్‌కుమార్ కడప ఎస్ఈబికి ఎస్‌కె చంద్రశేఖర్‌కు పల్నాడు,ఎస్ఆర్ రాజశేఖరరాజుకు తూర్పుగోదావరి,ఆర్,విజయభాస్కర్‌రెడ్డికి అనంతరపురం, ఎల్.సుధాకర్‌కు చిత్తూరు జిల్లాకు అడిషనల్ ఏస్పీలుగా పదోన్నతిపై పోస్టింగ్‌లు ఇచ్చారు.

## అమావాస్య,కృత్తిక పర్వదినాన భక్త జనం

## వాయులింగేశ్వరుని దర్శనం కోసం జనం జాతర

### ఇఒ స్వీయ పరిశీలనలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సందడి

**శ్రీకాళహస్తి,మే 19 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు. శుక్రవారం,అమావాస్య,కృత్తిక ఘడియలు రావటంతో పాటు రెండేళ్ల తరువాత వేసవి కాలంలో ఆలయానికి భక్తులు తండోపతతండాలుగా వస్తున్నారు.ఈ నేపధ్యంలో శనివారం ఆలయంభక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిటలాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగలగొడుతున్నా లెక్కచేయక భక్తులు కదలి వచ్చారు.దాంతో వాయులింగేశ్వరుని దర్శనంకోసం భక్తజనులు సతమతమయ్యారు.

**బస సదుపాయం ఓ సమస్య:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు.గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఒ వికెసాగర్‌బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే అమావాస్య సందర్భంగా గురువారంరాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది.తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీ పెరిగింది. ఓ వైపు బస్సులు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**పార్కింగ్ కోసం తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కలిగించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడు పగలాల్సిందే. ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం. శనివారం ఉదయం నుంచి ఆలయానికి వచ్చిన ఇతర రాష్ట్రాల భక్తులు పడ్డ తిప్పలు వర్ణనాతీతం.ఒక దశలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించుటకు స్వర్ణముఖి నదిలోకి కొన్ని వాహానాలను పంపారు. ఆలయం నుంచిసుమారురెండు కిలో మీటర్ల దూరంలోని శుకబ్రహ్మాశ్రమం వరకు కార్లు బారులు తీరాయి.

## శృంగవరపు కోట నుంచి అనకాపల్లి మార్గమధ్యంలో..

## టీదుకాణ యజమానురాలు కలికి శివమ్మతో చంద్రబాబు సంభాషణ

### టిడిపి అధికారంలోకి వచ్చాక ఇళ్లు కట్టిస్తామని హామీ



**విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త:** శృంగవరపు కోట నుంచి అనకాపల్లి వెళ్తూ మార్గమధ్యలో సరిపల్లి వద్ద ఆగి టీ దుకాణం వద్ద టీ తాగిన మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఉదయం ఆగి టీ దుకాణం యజమానురాలు కలికి శివమ్మతో సంభాషించారు. కష్టసుఖాలను ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కష్టసుఖాలను చంద్రబాబుతో మాట్లాడుతూ టీ దుకాణంతో పూట గడవడం కష్టంగా మారిందని ఆమె తెలిపారు. తమకు ఇళ్ళు లేదు అని పిల్లల్ని చదివించే ఆర్థిక స్తోమత లేదంటూ చంద్రబాబుకు తమ బాధలు చెప్పుకున్నారు. ఈ నేపధ్యంలో చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి టీడీపీ అధికారంలోకి వచ్చాక ఇళ్లు కట్టిస్తామన్నారు. పిల్లల్ని చదివించేందుకు ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఆదేశించినా కదలని మాస్టర్ ప్లాన్

## దేవాదాయశాఖకు ఫైలు పోతే అయోమయం, కమిషనర్‌కు చైర్మెన్ ఫిర్యాదు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరస్వామిని దర్శించుకుంటున్న దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ

**శ్రీకాళహస్తి,మే 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం చేపట్టిన మాస్టర్ ప్లాన్ పథకం అమలుకు సంబంధించి సాక్షాత్తు ముఖ్యమంత్రి ఆదేశించినా ఫైళ్లు కదలలేదని, భక్తులు సమర్పించిన రూ.వంద కోట్లు భూసేకరణపై వెచ్చించి ఐదేళ్ళు గడుస్తున్నా ఒకే ఒక ఇంటి వివాదంను దేవాదాయశాఖ పరిష్కరించక పథకం అమలు జరగలేదని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణకు ఫిర్యాదు చేసారు. కమిషనర్ సత్యనారాయణ శుక్రవారం ఆకస్మికంగా ఆలయాన్ని తనిఖీలు జరిపారు. ఇక్కడ అమలు జరుగుతున్న పథకాలు, ఇక్కడకు వస్తున్న భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ వ్యక్తిగతంగా పరిశీలించారు. ఇక్కడ పని చేస్తున్న సిబ్బంది పని తీరు, జవాబుదారి తనాన్ని ఆయన పరిశీలించారు.ఓ సాదాసీదా భక్తుడుగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆయనకు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. తరువాత ఆలయ ఇఒ కెవి సాగర్‌బాబు కలసి పరిపాలనకు సంబంధించి వివరించారు.

**మాస్టర్‌ప్లాన్ అతీగతి లేదు:ఫైలు వస్తే సమాధానమే లేదు:** ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిపాలనకు సంబంధించి వివరిస్తూ రెగ్యూలర్ సిబ్బంది కొరత శాపంగా మారిందన్నారు. ఉన్న సిబ్బందితో పనులు చేయించలేక అవుట్ సోర్సింగ్ ఇతరశాఖల్లో పని చేస్తున్న సిబ్బందిపై ఆధారపడాల్సి వస్తుందని కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఇక్కడ కేడర్ స్ట్రేంగ్త్ లేదన్నారు. ఇక మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డియే భరోసా ఇచ్చారు. కానీ ఎందుకో దేవాదాయశాఖ భక్తులు అభివృద్ధికి సంబంధించి సమర్పించిన రూ.వందకోట్లు భూసేకరణకు చెల్లించి ఒకే ఒక భవనం వివాదాన్ని ఇటు రెవెన్యూ, అటు దేవాదాయశాఖ పట్టించుకోకుండా అమలు చేయలేక పోతున్నారని కమిషనర్ సత్యనారాయణకు ఫిర్యాదు చేసారు. ప్రజల విమర్శలకు ఏం సమాధానం చెప్పాలంటూ కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఇక కుమారస్వామి తిప్ప వద్ద ఓ మండపాన్ని నిర్మించుటకు అక్కడ నాలుగు ఇళ్లు, ఆలయానికి అనుబంధంగా ఉన్న ఏడుగంగమ్మలు నిల్చు స్థలంలో ఒక ఇల్లు సేకరించాల్సి ఉందని కమిషనర్ దృష్టికి తెచ్చారు.ఈ ఫైళ్లు దేవాదాయశాఖ వద్ద ఉన్నాయని కానీ వాటికి నష్టపరిహారం చెల్లిస్తే పనులు ప్రారంభించుకోవచ్చునని కానీ ఎందుకో ఆ ఫైళ్ళు కమిషనర్ కార్యాలయం అనుమతి పొందలేదని కమిషనర్ దృష్టికి తెచ్చారు.

ఇక మరో అనుబంధ ఆలయం ప్రసన్న వరదరాజస్వామి ఆలయం. రూ.6కోట్లతో పనులకు శ్రీకారం చుట్టామని ఈ ఆలయ అభివృద్ధికి సంబంధించిన పనులు వెంటనే పూర్తి చేసేలా సహకారం అందించాలని కోరారు. అయితే ఇక్కడ సమస్యలను తన దృష్టికి తెచ్చిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులును అభినందిస్తూ ఆలయ ఇంజనీర్లతో చర్చించారు. ఆలయ పరిధిలో అభి.వృద్ధి పనులు శరవేగంగా జరిగేలా ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

కమిషనర్ కార్యాలయంలో ఏఏ పనులకు సంబంధించిన ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయో వివరాలు పంపాలని ఆదేశించారు.ఈ పరిశీలనలు చర్చల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒ సాగర్‌బాబు ఎఇఓలు సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి,ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం,ప్రాధానార్చకులు కరుణాకర్‌గురుకుల్, వేద పండితులు అర్ధగిరి, సంగమేశ్వర శాస్త్రి,రాజేష్ శర్మ తది తరులు పాల్గొన్నారు.

## కాచిగూడ-నాగర్ కోయిల్‌మధ్య వేసవి ప్రత్యేక రైళ్లు..

**గుంతకల్లు రైల్వే, మే 19 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణమధ్య రైల్వే కాచిగూడ-నాగరకోయిల్-కాచిగూడల మధ్య వేసవి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లురైల్వేవర్గాలు తెలిపాయి. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 26, జూన్ 02, 09, 16, 23, 30 తేదీల్లో ప్రతి శుక్రవారాల్లో కాచిగూడనుంచి నాగర్ కోయిల్‌కు బయల్దేరే నెంబర్ 07435 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు రాత్రి 7:45గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి, శనివారం రాత్రి 10:30గంటలకు నాగర్‌కోయిల్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నాగర్ కోయిల్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07436 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 28,జూన్ 04, 11, 18, 25 తేదీల్లో శనివారం అర్ధరాత్రి (తెల్లవారితే ఆదివారం) 12:30 గంటలకు నాగర్‌కోయిల్ నుంచి బయల్దేరి, సోమవారం ఉదయం 6:30గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో.. మల్కాజిగిరి, నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, వెల్లూరు, కంటోన్మెంట్,తిరువణ్ణామలై, వృద్ధాచలం, శ్రీరంగం, తిరుచిరాపల్లి, దిండిగల్, మధురై, వృద్ధానగర్, సాతూరు, కోవిల్పట్టి, తిరుణవేలి, రైల్వేస్టేషన్లలో నిలుస్తాయి.

## రాధది ముమ్మాటికీ హత్యే..!

### తీసుకున్న అప్పు తీరుస్తాం రమ్మని అఘాయిత్యానికి పాల్పడ్డారు

### దోషులను కఠినంగా శిక్షించాలని రాధ తల్లిదండ్రులు ఫిర్యాదు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం జిల్లెలపాడులో బుధవారం జరిగిన ఘటనలో చనిపోయిన రాధది ముమ్మాటికి హత్యేనని.. దోషలను కఠినంగా శిక్షించాలని రాధ తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన మండలంలోని జిల్లెలపాడు గ్రామానికి వెళ్లే దారిలో బుధవారం చోటు చేసుకుంది.వివరాల ప్రకారం మండలంలోని జిల్లెలపాడు గ్రామానికి చెందిన మేడం సుధాకర్ కుమార్తె కోట రాధకు 2013లో తెలంగాణలోని కోదాడకు చెందిన మోహన్‌రెడ్డితో వివాహం జరిగింది. రాధ పెళ్లైనప్పుడు నుంచి భర్తతో కలిసి హైదరాబాద్‌లో నివాసంఉంటున్నారు. ఈనెల 11న హైదరబాద్ నుంచి చౌడేశ్వరి కొలుపుల ఉత్సవాలకు తన పుట్టింటికి జిల్లెలపాడు వచ్చింది. బుధవారం కనిగిరిలో పనిఉంది వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి తన చిన్నకుమారుడుతో కనిగిరి వెళ్లిన రాధకుమారుని తన బాబాయి ఇంట్లో ఉంచి షాపింగ్‌కు వెళ్లొస్తానని చెప్పి ఇంట్లో నుంచివెళ్లింది. రాత్రి11గంటల వరకు ఎదురు చూసి అనంతరం కుటుంబ సభ్యులు వెలిగండ్ల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మహిళ ఫోన్ సిగ్నల్ ఆధారంగా ట్రేస్ చేయగా జల్లెలపాడు రోడ్డువద్ద చూపించడంతో పోలీసులు వెళ్లి పరిశీలించగా మహిళ మృతిచెందిఉంది. అడిషనల్ ఎస్పీ శ్రీధర్, కనిగిరి డీఎస్పీ రామరాజు, పామూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై మహేష్, గురువారం మృతదేహాన్ని పరిశీలించారు.

**తీసుకున్న అప్పు తీరుస్తాం రమ్మని..** తీసుకున్న అప్పు తిరిగి ఇస్తాం రమ్మని చెప్పి పిలిపించి ఆ అఘాయిత్యానికి పాల్పడ్డారని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపించి ఫిర్యాదుచేశారు. వెలిగండ్ల మండలం జిల్లెళ్ళపాడుకు చెందిన మేడం సుధాకర్‌రెడ్డి, సుబ్బలక్ష్మమ్మ కుమార్తె అయిన రాధ ఈనెల 11న పుట్టింటింకి వచ్చింది. ఇంతలో బెంగుళూరు నుంచి ఓ వ్యక్తి ఆమెకు ఫోన్‌చేసి కనిగిరి రండి మీదగ్గర తీసుకున్న అప్పు తిరిగిఇస్తామని చెప్పడంతో రాధ నమ్మింది. చిన్న కుమారుడిని తీసుకుని సాయంత్రం 5గంటల సమయంలో కనిగిరి వెళ్ళి తన బాబాయి ఇంటిలో కుమారుడిని ఉంచి, అజ్ఞాత వ్యక్తి ఫోన్‌లో చెప్పిన విధంగా బయటకు వెళ్ళిన రాధను రోడ్డుపై ఈడ్చుకెళ్ళి..కాళ్ళపై, ఛాతీపైకి కారు చక్రాలతో తొక్కించి అత్యంత కిరాతకంగా హతమార్చారని రాధ తల్లిదండ్రులు ఫిర్యాదుచేశారు. వెలిగండ్ల మండలం గుండ్లోపల్లి గ్రామానికి చెందిన కేతిరెడ్డి కాశిరెడ్డికి తన కుమార్తె, అల్లుడు రూ.50లక్షలు అప్పు ఇచ్చారని, అతనే తన అనుచరులతో ఈ ఘాతకానికి ఒడికట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి భర్త ఇద్దరు కుమారులు ఉన్నారు.

# రాజమహేంద్రవరంలో టిడిపి మహానాడుకు భారీ ఏర్పాట్లు

## 27, 28 తేదీల్లో కార్యక్రమాలకు శ్రీకారం

### ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, గన్ని కృష్ణలు



**రాజమహేంద్రవరం బ్యూరో, మే 19, ప్రభాతవార్త:** రాజమహేంద్రవరంలో టిడిపి మహానాడుకు గానూ భారీ ఎత్తున ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈనెల 27, 28 తేదీల్లో జరిగే కార్యక్రమాలకు టిడిపి శ్రేణులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. కడియం మండలం వేమగిరిలోని విశాలమైన స్థలంలో ఈ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఈనెల 27వ తేదీన ప్రతినిధులు సభకు వచ్చే ముఖ్య నాయకులకు, ప్రతినిధులకు, 28న మహానాడుకు వచ్చే ప్రజలకు భోజన ఏర్పాట్లు చేసే స్థలాలను ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పరిశీలించారు. ప్రతినిధుల సభకు జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. మహానాడు సభకు ఎలాంటి అంతరాయం లేకుండా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా భోజన ఏర్పాట్లు ఉండాలని ఫుడ్ కమిటీలోని కడియం ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్‌కు సూచించారు. మహానాడు సభ ఒక వైపు, ముందు రోజు ప్రతినిధుల సభ మరో వైపు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ రెండు వేదికలకు మధ్యలో మూడువిశాలమైన స్థలాల్లో భోజన ఏర్పాట్లకు నిర్ణయించారు. అలాగే రాజానగరం హైవేలో ఒక చోట, గామన్ బ్రిడ్జి ప్రాంతాలలో రెండు చోట్ల, కడియపులంక వైపు ఒక చోట భోజన ఏర్పాట్లు చేసే అంశాన్ని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, గన్ని కృష్ణలు చర్చించారు. అలాగే ఎండలు మండిపోతున్న తరుణంలో తరలివచ్చే లక్షలాది మందికి మంచినీరు అందుబాటులో ఉంచేలా చూడాల్సిన భాధ్యత కూడా ఉందని నెహ్రూఅన్నారు. మోరం పూడి జంక్షన్ నుంచి వేమగిరి, కడియపులంక వరకూ ప్రత్యేకంగా మంచినీరు అందించే కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉందని, ఇందుకు ఆయా ప్రాంతాల్లో నాయకులు శ్రద్ధ తీసుకుని మంచినీరు చలివేంద్రాలు ఏర్పాటు పెద్ద సంఖ్యలో చేయాలని చిన రాజప్ప, జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. మహానాడుకు తరలివచ్చే వారందరికీ పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు భోజన వసతి కల్పిస్తామని వారు చెప్పారు. వారు వెంట టిడిపి నాయకుడు నక్క రాజబాబు ఉన్నారు.

## 31న కరీంనగర్‌లో వేంకటేశ్వర ఆలయానికి భూమిపూజ ఖరారు

### టిటిడి ఇఒను కలసిన తెలంగాణ ప్రతినిధులు

**తిరుమల,మే 19ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి తొలిఘట్టంగా భూమిపూజ నిర్వహించేందుకు శుభముహూర్తం ఖరారుచేసింది. ఈనెల 31వతేదీ బుధవారం ఉదయం భూమిపూజ జరగనుంది. శుక్రవారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావుతో తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్రప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, హైదరాబాద్ టిటిడి స్థానిక సలహామండలి అధ్యక్షుడు భాస్కర్‌రావు కలిశారు. కరీంనగర్‌లో వెంకన్న ఆలయ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే టిటిడికి 10ఎకరాల స్థలాన్ని కేటాయించారు. కరీంనగర్‌ప్రజలకు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించేందుకు స్వామివారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ,టిటిడి చక్కగా ఆలయాన్ని నిర్మించాలని కోరారు. భూమిపూజకుముందుగా ఈనెల 22న టిటిడి అర్చకులు భూకర్షణం కార్యక్రమం నిర్వహిస్తారు. అక్కడ నవధాన్యాలు చల్లుతారు. ధాన్యాలు మొలకెత్తిన తరువాత గోవులకు ఆహారంగా వినియోగిస్తారు. ఆ తరువాత చదునుచేసి ఆలయనిర్మాణ పనులు ప్రారంభిస్తారు. 31వతేదీ భూమిపూజ ముగిశాక అదేప్రాంగణంలో సాయంత్రం స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లన్నీ చేస్తామని మంత్రి తెలిపారు. టిటిడి అర్చకులు, సిబ్బందికి అవసరమైన వసతి సమూకూరుస్తామన్నారు. ఈ సమా వేశంలో టిటిడి ఇఇ నరసింహామూర్తి, ఆగమసలహాదారుడు మోహనరంగా చార్యులు, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు పాల్గొన్నారు.




వార్త

రాజకీయవేత్త ఎప్పుడూ ప్రజల ముందు, ప్రాత్రికేయుల ముందు సహనం కోల్పోకూడదు.
-క్రిస్టబెల్ సాంక్రుస్ట్

# కాలుష్య కాసారంలో నగరాలు!


'ఒ్లిబర్లి వారుపోతారు వండకతిని మనం పోదాం' అన్నట్లుగా ఉంది కాలుష్యం విషయంలో పాలకులు,కొందరు పారిశ్రామిక వేత్తలు వ్యవహరిస్తున్న తీరు.కాలకూటవిషంగా మారుతున్న కాలుష్య విషవాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాల మీద చట్టాలు చేస్తున్నా ఎందరిపైనో చర్యలు తీసుకుంటున్నా కాలుష్యం కాటుకు బలయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వాలు ఇంకా జాప్యం చేస్తే కాలుష్యకాటుకు దేశవ్యాప్తంగా కోట్లాదిమంది బలికాకతప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఏమిచ్చినా ఇవ్వకపోయినా కనీసం జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతున్న ఎందరో ఈ కాలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల ఆవేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్య నియంత్రణకు మండలిని ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు.అవేమీ ఈ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ముఖ్యంగా నగరాల్లో కాలుష్యం అంతకంతకు పెరిగిపోయి ఇప్పుడు నగరాల పరిసరప్రాంతాలకు కూడా విస్తరిస్తున్నది. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం సగం నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల నాటికి జనాభా అదనంగా 300 కోట్లకుపైగా పెరుగుతుందని అధికారుల అంచనా.భూభాగంపై నగరాల వైశాల్యం రెండు శాతానికి మించకపోయినా కాలుష్యం మాత్రం ప్రపంచజనాభా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపేస్థాయిలో విస్తరిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో అరవై శాతం కేవలం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉందంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో వేరే చెప్పనవసరం లేదు. భారతదేశానికి సంబంధించి వ్యవసాయరంగంలో ఏర్పడిన సంక్షోభం పల్లె సీమలను అతలాకుతలం చేయడంతో వలసలు పెరిగిపోతున్నాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుండగా పట్టణాలు, నగరాల్లో జనాభా అందుకోలేనంతగా పెరిగిపోతున్నది. 2001లో పట్టణ ప్రాంతంలో జనాభా ఇరవైఎనిమిదన్నర కోట్లు ఉంటే ఇప్పుడు దాదాపు యాభైకోట్లకు చేరుకునే దశలో ఉంది. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ పథకం (జెఎన్ఎన్‌యుఆర్ఎమ్) కింద పట్టణ ప్రాంతాలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న అవసరాలను అవి అందుకోలేకపోతున్నాయి. భారత్‌లో హైదరాబాద్, ఢిల్లీ, చెన్నై, కోల్‌కతా,ముంబాయి, బెంగళూరు తదితర నగరాల్లో జరిపిన సర్వేల్లో కాలుష్య తీవ్రత ఆందోళనకరంగా ఉన్నట్లు వెల్లడయింది. కోల్‌కతా, ముంబాయిల్లో వాహన కాలుష్యం తీవ్రంగా ఉంది. తర్వాత స్థానం పారిశ్రామిక కాలుష్యం. బెంగళూరులో పరిస్థితి మరోరకంగా ఉంది. పరిశ్రమల కారణంగా అక్కడ వాయుకాలుష్యం తీవ్రస్థాయిలో విస్తరిస్తున్నది. ఇక వాహనాలు, నీటికాలుష్యంలో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉంది. నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో అధికశాతం దుమ్ముధూళి చేరుతుండడంతో ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఈ మహానగరంలో వాయుకాలుష్యానికి నీటి కాలుష్యం కూడా తోడుకావడంతో పరిస్థితి ఆందోళనకరంగాఉంది. నగర శివారుల్లోని పరిశ్రమల నుండి గాలిలో వదులుతున్న కాలుష్యానికి అడ్డూఅదుపు లేకుండాపోవడం దురదృష్టకరం. ఇక విషపూరితమైన వ్యర్థ రసాయనిక కలుషిత జలాలను శుద్ధిచేయకుండా మూసీలోకలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంత మాత్రంగానే ఉండడంతో మూసీ పరివాహక ప్రాంతం అంతా కాలుష్యకాసారంలో కొట్టుమిట్టాడుతున్నది. వాస్తవానికి ఈ సమస్య ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చిందికాదు. ప్రభుత్వ విధానాలు, కొందరి అధికారుల అవినీతి, అసమర్థత, అంతులేని నిర్లక్ష్యం కారణంగా ఈ సమస్యరోజురోజుకూ మరింతగా పెరిగిపోతున్నది. ఐదారు దశాబ్దాల క్రితం ఉన్న మూసీ పరిస్థితి ఇలా లేదు. ఈ పరివాహక ప్రాంతాల్లో ఉన్న గ్రామీణులు చెరువుల్లోని మంచినీరు తాగేవారు. అధికారుల నిర్వాకం ఫలితంగా మూసీతోపాటు ఎన్నోచెరువులు, కుంటలు కాలుష్యకాసారాలుగా మారిపోయాయి. ఇంకా మారుతూనే ఉన్నాయి.ఆచెరువుల్లో ప్రస్తుతంచేపలు కూడా జీవించలేని పరిస్థితి ఏర్పడింది. మూసీ కాలుష్యం విస్తరించే కొద్దీ ముందు జలచరాలు, ఆ తర్వాత పశుపక్ష్యాదులతోపాటు మానవ జీవనం కూడా ప్రశ్నార్థకంగా మారుతుంది. ముఖ్యంగా ఆ నీరు ప్రవహిస్తున్న పలు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. వర్షాకాలంలో కిలోమీటర్ల పరిధిలో దుర్గంధపూరితమైన వాసన వెదజల్లుతూ నీరు ప్రవహిస్తున్నా పట్టించుకునేవారు లేకుండాపోయారు. ఒక్క హైదరాబాద్‌లోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, విజయవాడలాంటి పట్టణాల్లో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు.వాయుకాలుష్యం మనిషికే కాదు దేశ సుసంపన్నమైన వారసత్వకట్టడాలకు కూడా ముంపు ముంచుకొస్తున్నదని పర్యావరణశాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించినసర్వేలోనే ముప్పైతొమ్మిది నగరాల్లో 138వారసత్వ కట్టడాల పరిస్థితి వాయు కాలుష్యంవల్ల ఆందోళనకరంగా ఉన్నట్లు వెల్లడైంది. 'ప్రజలు తమ జీవితాలను తీర్చిదిద్దే పరిణామాలు, ప్రక్రియల్లో అర్థవంతంగా పాలుపంచుకోకపోతే జాతీయ మానవాభివృద్ధిపథంలో ఆశించినమేరకు సుస్థిరంగా సాగదని ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి కార్యక్రమం తాజా నివేదిక వెల్లడించిన అభిప్రాయాన్ని పాలకులు ఇప్పటికైనా అర్థం చేసుకొని అందుకు అనుగుణంగా అడుగులు వేయాలి.

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడటం కంటే మౌనం పాటించడం ఉత్తమం.



రమణమహర్షి

ప్రజల భాషలో మాట్లాడాలి, మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### వాస్తవాలే ప్రామాణికం!

గత ఎన్నికల నాటికంటే ఇప్పుడు తమ బలం పెరిగిందని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అంటున్నారు. గత ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసిన తెలుగుదేశం పార్టీ 40 శాతం ఓట్లు సాధించగా,జనసేన వామపక్ష కూటమి 8 శాతం ఓట్లు సాధించింది. తాజాగా శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించగా, జనసేన పార్టీ అసలు పోటీ చేయలేదు. పొత్తులో ఉన్న బిజెపిపార్టీ ధరావతులుకోల్పోయింది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి,వ్యతిరేకత ఉందనడంలో భిన్నాభిప్రాయాలు లేవు.కర్ణాటక ఎన్నికలఫలితాలను విశ్లేషిస్తే, ప్రజలు బలమైన ప్రత్యామ్నాయ పార్టీకి పట్టంకట్టిన వైనం ప్రస్ఫుటం. ఎవరికైనా ఇదే హేతుబద్ధ ప్రామాణికం. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్నదే ప్రధానం అయితే పోటీ చేయడానికి ఆశిస్తున్న స్థానాలు త్యాగం చేయక తప్పదు. స్థానాల కంటే ప్రజల ఆకాంక్షల మేరకు కనీస ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక అవశ్యం. నేతలు ఈ దిశగా ఆలోచించి పొత్తులపై సత్వరం నిర్ణయం చేయాలి. చేసిన నిర్ణయాన్ని అమలు చేయాలి

-జి.భారతిదేవి, ఏలూరుజిల్లా

### గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందచేస్తున్న ఆర్ఎంపి, పిఎంపిలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి శిక్షణ తరగతులు నిర్వహించి సర్టిఫికెట్లు అందచేయాలి. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు చేరువగా ఉండి,వైద్యసేవలుఅందించి సుమారు యాభై మంది ఆర్ఎంపి, పిఎంపిలు ప్రాణాలు కోల్పోయారు. 2014లో టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో శిక్షణ తరగతులు నిర్వహించి గుర్తింపు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరికాదు.

-ముడితనపెల్లి ప్రభాకర్, భూపాలపల్లిజిల్లా

### అక్రమ కట్టడాలను నిరోధించాలి

తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని పోలీసు స్టేషన్‌లలో ఇంటి స్థలాల పెండింగ్ కేసులలో అక్రమ నిర్మాణాలు ఇంటి స్థలాల కబ్జాలకు సంబంధించిన కేసులు కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉండి దరఖాస్తుదారులు న్యాయం జరగాలని చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి స్థలాల ఆక్రమణ కబ్జాదారులకట్టడాలను నిర్మూలించాలి.మహిళలకు వికలాంగులకు తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ న్యాయం చేయాలి. అక్రమ కట్టడాలను నిరోధించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### నిరుద్యోగులు మోసపోవద్దు!

వివిధ ప్రభుత్వశాఖల్లో విద్యాలయాల్లో ఖాళీలు ఉన్నాయని, ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురు అధికార పార్టీ నేతలు, దళారులు నిరుద్యోగుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బు గుంజుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. నిరుద్యోగులు ఇలాంటి వారి ఉచ్చులో పడి డబ్బులు పోగొట్టుకోవద్దు. ఉన్న ఉద్యోగులకే జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. ఇంకా కొత్తగా నియామకాలు ఎండమావే. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న దుర్బుద్ధితో నిరుద్యోగులకు వల వేస్తున్నారు. పోలీసు స్టేషన్ల చుట్టూ తిరిగినా పోయిన డబ్బు తిరిగి రాదు. ఎదురు కేసులు పెట్టే దుస్థితి నెలకొంది. వాస్తవ పరిస్థితి గుర్తెరిగి నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రజాధనం వృథా!

రాష్ట్ర రాజధానిలో ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనం వృథా తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. రాజధాని విశాఖ అంటారు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటి ఉపయోగం ఉండదు. నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలనసాగిస్తున్నారు. ప్రజావేదిక కూలగొట్టారు.కనీసం ఆవ్యర్థాలను కూడా తొలగించలేదు. పాలకుల విధ్వంసాన్ని రాష్ట్ర ప్రజలంతా అసహ్యించుకుంటున్నారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### హైకోర్టు జడ్జీల ఖాళీలు భర్తీ చేయాలి

తాజాగా రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదోన్నతిపై సుప్రీంకోర్టుకు బదలీ కావడంతో రాష్ట్ర హైకోర్టులో ఖాళీగా ఉన్న జడ్జీల పోస్టులు ఏడుకు పెరిగాయి. పలు కారణాలతో ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ వివాదాస్పద నిర్ణయాలతో ప్రతి చిన్న విషయానికి సామాన్యులు సైతం కోర్టు గుమ్మం ఎక్కవలసి వస్తున్నది. దీంతో కేసుల సంఖ్య రోజురోజుకీ అనూహ్యంగా పెరిగిపోతున్నాయి.ప్రజలకుసత్వర న్యాయం చేకూరాలంటే ఖాళీగా ఉన్న జడ్జీల పోస్టులు సత్వరం భర్తీ చేయాలి.అలాగే జిల్లా సబార్డినేట్‌కోర్టుల, వివిధ ట్రిబ్యునల్ లోకాయుక్త కార్యాలయాల్లో ఖాళీలను యుద్ధ ప్రాతిపదికపై భర్తీ చేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మద్యాన్ని మట్టుపెట్టే మనసేది?

మహాత్ముడు జాతికి అందించిన అమృతసందేశం ఈ మహమ్మారిని కూకటివేళ్లతో పీకివేయాలనేదే. కానీ ప్రతియేడాది క్రమంతప్పకుండా మహాత్ముని వర్ధంతులు, జయంతులు అట్టహాసంగా చేసుకునే నాయకులు మద్యాన్ని ప్రోత్సహిస్తూ, పెంచిపోషిస్తుంటే ఏమనుకోవాలి? మద్యాన్ని తాగండి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచండి అంటూ ప్రభుత్వమే తాగిస్తున్నదంటే పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ఆదాయం కోసమే ఇదంతా చేస్తున్నామని చెప్పొచ్చు. సంపాదనకు ఎన్నో మార్గాలున్నాయి. వ్యక్తులు కానీ, సంస్థలు కానీ అందులో ప్రజలచేత ఎన్నికైన ప్రజాప్రభుత్వాలపై ఎంతో బాధ్యతుంటుంది. ఒకపక్క ప్రజాసంక్షేమం కోసం వారి అభ్యున్నతి కోసం ఆరోగ్యం కోసం కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని ఖర్చుపెడుతూ, మరొకపక్క మద్యం సేవించి ఆరోగ్యాన్ని పాడుచేసుకునే విధంగా ప్రభుత్వాలే వ్యవహరిస్తే ఎవరిని నిందించాలి?ఎవరికి చెప్పుకోవాలి?

దామెర్ల సాయిబాబ

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి వంటబట్టడం లేదు. మరొకటి వదిలిపెట్టడం లేదు అన్నట్లుగా ఉంది మద్యం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో, ఎన్నిలక్షల కుటుంబాలు ఈ మద్యం రక్కసి కోరల్లో చిక్కి చితికిపోతున్నాయో పాలకులకు తెలియంది కాదు. కోట్లాది మంది ప్రజల ఆరోగ్యంపై మద్యం పంజా విసురుతుందనే విషయం తెలియనివారు లేరు. అయినా పాలకులు ఈ వ్యాపారాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. మద్యాదాయమే మహాప్రసాదంగా భావించే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. దేశంలో పెరుగుతున్న నేరాలు, ఘోరాలకు మద్యం కారణాల్లో ఒకటనేది కాదనలేని వాస్తవం. మానవజాతిని పట్టిపీడిస్తున్న ఈ రక్కసిని పారద్రోలేందుకు గతంలో ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. మహాత్ముడు జాతికి అందించిన అమృతసందేశం ఈ మహమ్మారిని కూకటివేళ్లతో పీకివేయాలనేదే. కానీ ప్రతియేడాది క్రమంతప్పకుండా మహాత్ముని వర్ధంతులు, జయంతులు అట్టహాసంగా చేసుకునే నాయకులు మద్యాన్ని ప్రోత్సహిస్తూ, పెంచిపోషిస్తుంటే ఏమనుకోవాలి? మద్యాన్ని తాగండి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచండి అంటూ ప్రభుత్వమే తాగిస్తున్నదంటే పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ఆదాయం కోసమే ఇదంతా చేస్తున్నామని చెప్పొచ్చు. సంపాదనకు ఎన్నో మార్గాలున్నాయి. వ్యక్తులు కానీ, సంస్థలు కానీ అందులో ప్రజలచేత ఎన్నికైన ప్రజాప్రభుత్వాలపై ఎంతో బాధ్యతుంటుంది. ఒకపక్క ప్రజాసంక్షేమం కోసం వారి అభ్యున్నతి కోసం ఆరోగ్యం కోసం కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని ఖర్చుపెడుతూ, మరొకపక్క మద్యం సేవించి ఆరోగ్యాన్ని పాడుచేసుకునే విధంగా ప్రభుత్వాలే వ్యవహారిస్తే ఎవరిని నిందించాలి?ఎవరికి చెప్పుకోవాలి? ఇదంతా ఒక ఎత్తు అయితే మద్యంమత్తులో జరుగుతున్న నేరాలు, ఘోరాలు అన్నీఇన్నీకావు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, హత్యలు తదితర నేరాల్లో నిందితుల్లో తొంభైశాతంపైగా మద్యం మత్తులో ఉన్నవారే. ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులో కానీ, అంతకుముందు, ఆ తర్వాత ఇటీవల తెలుగురాష్ట్రాల్లో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యల్లో కూడా నిందితులు మద్యం మత్తులో తూగుతున్నవారే. ఈ మద్యంమత్తులో మానవ సంబంధాలు, నైతిక విలువలకు తిలోదకాలిచ్చి భార్యలను, తల్లులను, పిల్లలను, మట్టుపెడుతున్న తాగుబోతులు ఎందరో ఉన్నారు. ఇక ప్రమాదాల విషయం చెప్పక్కర్లేదు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రమాదాల్లో అధికశాతం మద్యంమత్తుకు సంబంధించినవే. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ అన్నెంపున్నెం ఎరుగని అమాయకులను బలి తీసుకుంటున్నారు. లక్షలాది కుటుంబాల్లో చిచ్చుపెడుతున్నారు. హైదరాబాద్ నగరంలో చూసినా యువత మద్యంమత్తులో తూగుతూ మితిమీరిన వేగంతో ఎంతమందిని పొట్టనపెట్టుకున్నారో,ఎన్ని కుటుంబాల్లో చిచ్చుపెట్టారో లెక్కేలేదు. ఆ కుటుంబాలు దుఃఖసాగరం నుండి ఏళ్లతరబడి కోలుకోలేకపోతున్నాయి. ఎవరు ఎన్ని సంతాపాలు చెప్పినా, ఓదార్పుమాటలు చెప్పినా పోయిన ప్రాణాలు తిరిగిరావు. వారి గర్భశోకాన్ని తీర్చలేవు. ఆమధ్య సికింద్రాబాద్‌లో ఉదయమంతా పనితో అలిసిపోయి రోడ్డుపక్కనే చిన్నగుడిసెలో నిద్రిస్తున్న యువకుడిని తాగిన మత్తులో కారునడిపి పొట్టన పెట్టుకున్నాడొక వాహనదారుడు. భర్తను కోల్పోయిన ఆ ఇల్లాలు దుఃఖం మాటల్లో తీర్చగలమా? ఇలా ఎందరో భిక్షగత్తెలుగా మారిపోయారు. గతంలో రాజధాని నడిబొడ్డులో పట్టపగలు అందరు చూస్తుండగా మద్యం మత్తులో జరిగిన ప్రమాదంలో చిన్నారితోసహా ముగ్గురు ప్రాణాలు కోల్పోవడంతో అందరి హృదయాలను కలిచివేసింది. పెద్దఎత్తున చర్చ జరిగింది. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పాలకులు పెద్దపెద్ద ప్రకటనలు కూడా చేశారు. ఆ తర్వాత కూడా యధావిధిగానే జరుగుతున్నాయి. ఔటర్‌రింగ్ రోడ్డుపై కొందరు మద్యంమత్తులో మోటార్ సైకిల్, కార్లతో చేస్తున్న విన్యాసాలు ఎందరిని బలితీసుకుంటున్నాయో ఒక్కసారి మనస్సుపెట్టి ఆలోచించాలి. ప్రమాదాల్లో శాశ్వత అంగవికలురై, కుటుంబ సభ్యులకు భారమై దుర్భరంగా జీవితం సాగిస్తున్న అభాగ్యులెందరో ఉన్నారు. మద్యం వినియోగం పెరిగే కొద్దీ ప్రమాదాల సంఖ్యకూడా పెరిగిపోతున్నది. వాస్తవంగా చూస్తే


## ఒక్క మాట

రోడ్లు అభివృద్ధికి సోపానాలు అంటారు. అలాంటి సోపానాలు, మరొకపక్క అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారవుతున్న వాహనాలే కేవలం మద్యంతాగి నడపడంవల్ల నిత్యం మృత్యు కూపాలుగా మారుతున్నాయి. మొన్న హైదరాబాద్ శివారులో వివాహానంతరం వరుడు ఇంటికి వెళ్తున్న డిసిఎం వ్యాన్ కేవలం మద్యం మత్తులో ఉన్నడ్రైవర్ నడపడంతో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొంది. పెళ్లిబృందంలోని ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మరణించగా మరోపది మంది వరకు గాయపడ్డారు. కేబిన్‌లో కూర్చొని ఉన్న పెళ్లికూతురుకి రెండుకాళ్లు విరిగిపోగా వరుడికి తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పెండ్లికుమార్తె గురువారం మరణించింది.తాము చేయని తప్పుకు అల్లారు ముద్దుగా పెంచుకొన్న తమ బిడ్డకు వివాహం చేసి పెండ్లి కూతురుగా అత్తవారింటికి పంపిన కొన్ని గంటల్లోనే కాళ్ల పారాణి ఆరకముందే తీవ్రగాయాలపాలై ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి ప్రాణాలు వదిలితే,పెండ్లి పందిరిలో శవాన్ని పెట్టి అంత్యక్రియలు నిర్వహించిన ఆ తల్లితండ్రుల గర్భశోకం ఏమిచ్చి తీర్చగలం? ఏ ఓదార్పు మాటలు వారికి ఊరట కలిగిస్తాయి? ఆ వాహనం నడిపిన డ్రైవర్ మద్యం మత్తే ఈ దారుణానికి కారణం. పోనీ కనీసం భవిష్యత్‌లోనైనా ఆ డ్రైవర్ మద్యం తాగి వాహనాలు నడపకుండా చేయగల్గుతారా? అంటే అదీలేదు. ప్రమాదాల్లో వేలాది మంది మృతి చెందుతున్నారు. ఎందరో క్షతగాత్రులవుతున్నారు. వీటిలో అధికశాతం మద్యంమత్తులో వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నాయి. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పారద్రోలేందుకు పాలకులకు మనస్సు ఒప్పుకోకపోవడం దురదృష్టకరం. మద్యపాన నిషేధం అమలు, ఆచరణలో ఎన్నో కష్టనష్టాలున్నాయని, ప్రధానంగా పొరుగు రాష్ట్రాల్లో నిషేధించకుండా తెలుగు రాష్ట్రాల్లో నిలిపివేస్తే ఆశించిన ప్రయోజనాలు చేకూరవనేది ఒక వాదన.అక్కడి నుంచి మద్యం వ్యాపారులు నిషేధించిన రాష్ట్రాలకు తరలిస్తారనేది వాస్తవమే కావొచ్చు. కానీ మద్యంనిషేధం మన తెలుగురాష్ట్రాలనుంచే ఎందుకు ఆరంభం కాకూడదో ఆలోచించాలి. మద్యనిషేధం మొట్టమొదటిసారిగా అమలులోకి వచ్చినప్పుడు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 16 ఆంధ్ర జిల్లాల్లో విజయవంతంగా నిషేధాన్ని అమలు చేశారు. మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించే ప్రయత్నం పెద్దఎత్తున చేశారు. ఫలితంగా ఆనాడు తాగుబోతులకు సమాజంలో ఏమాత్రం విలువ ఉండేదికాదు. ఒకరకంగా సామాజిక బహిష్కరణకు గురైనట్లు భావించేవారు. అందుకే ఎక్కడో రహస్యంగా మద్యం సేవించినా పదిమందిలోకి రావడానికి భయపడేవారు. ప్రభుత్వం చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తూనే మద్యం సేవించిన వారిని బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారంటే ఆనాటి పాలకులు ఎంత త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేశారో అర్థం చేసుకోవచ్చు. ఒక దశలో రాష్ట్ర రాజకీయాలు కూడా సారారాజుల ముందు దాసోహం అనే పరిస్థితి ఏర్పడింది. ఆ తరుణంలో నెల్లూరు జిల్లాలో ఉద్యమం ఉవ్వెత్తున లేచి రాష్ట్రమంతా విస్తరించింది. కొందరు స్వాతంత్ర్య సమర యోధులు, మరికొందరు అధికారులు పరోక్షంగానో, ప్రత్యక్షంగానో తమవంతు సాకారం అందించడంతో 1994 ఏప్రిల్‌లో సారాను నిషేధిస్తూ పాక్షిక మద్యనిషేధాన్ని ప్రకటించారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉంటూ అధికారపీఠాన్ని అధిష్టించేందుకు ఆరాటపడుతున్న తెలుగుదేశం అధినేత ఎన్టీరామారావు పాక్షిక నిషేధంతో ఆశించిన ఫలితాలు రావని, సంపూర్ణ మద్యనిషేధమే సరైన మార్గమని పిలుపునిచ్చారు. ఆ ఎన్నికల్లో ఆ నినాదం తెలుగుదేశం పార్టీకి ఎంతగానో ఉపయోగపడింది. తెలుగుదేశం పార్టీ గద్దెనెక్కింది. వేలాదిమంది ప్రజలు, పార్టీ కార్యకర్తలు సమక్షంలో హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ఎన్టీరామారావు ప్రమాణస్వీకారం చేసిన వెంటనే సంపూర్ణ మద్యనిషేధాన్ని ప్రకటిస్తూ మొదటి ఫైల్‌పై సంతకం చేశారు. ఆ తర్వాత వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం మద్యం అమ్మకానికి తెరలేపింది. మళ్లీ మద్యపాన నిషేధాన్ని కాంగ్రెస్ నేతలు వాడుకున్నారు. దశలవారీగా తగ్గిస్తామని ఉపన్యాసాలే కాదు మేనిఫెస్టోలో కూడా చేర్చారు. ఆనాటి నుంచి మద్యం వ్యాపారం అంతకంతకు పెరుగుతూ వస్తున్నది. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. మద్యాదాయమే ప్రభుత్వాలకు ప్రధాన ఆదాయంగా మారిపోయింది. మొత్తం మీద మద్యంరక్కసి అదుపుతప్పిపోతున్నది. మద్యంతో చితికిపోతున్న కుటుంబాల ఆవేదన పాలకులకు అర్థంకావడం లేదు. రోగమొక్కటైతే మందు ఒకటి ఇస్తున్నట్లుగా ఉంది. ●

# ఎన్నికల్లో ప్రజావసరాలే ప్రధాన అజెండా కావాలి!

ఐ.ప్రసాదరావు

రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో (లోక్‌సభ ఎన్నికలు) ప్రధాన రాజకీయ పార్టీలు, ప్రజల జీవితాలను మెరుగుపరిచే అంశాలను పరిగణనలోకి తీసుకొని, వారి వారి అజెండాలను రూపుదిద్దుకుని, ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగాలి. ప్రజలు తమ కాళ్లపై తాము స్వతంత్రంగా బతికే పరిస్థితి నెలకొనే విధంగా రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోను సిద్ధం చేసుకోవాలి. ముఖ్యంగా భవిష్యత్ ఎన్నికల్లో యువఓటర్లే కీలకం. రాజకీయ పార్టీల భవితవ్యం నిర్ణయిస్తారు అని గ్రహించాలి. ముఖ్యంగా నిరుద్యోగం రూపుమాపుతాం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం అనే భావన యువతలో కలిగించాలి. అలాగే 2004 సెప్టెంబర్ నుంచి దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో అమలు చేస్తున్న నూతన పెన్షన్ విధానం రద్దు చేసి,పాత పెన్షన్ విధానం పునఃప్రారంభం చేయుట ద్వారానే ఉద్యోగులు ఆయా పార్టీలకు మద్దతు ఇచ్చే పరిస్థితి కనపడుతోంది. తాజాగా హిమాచల్‌ప్రదేశ్,కర్ణాటక ఎన్నికలు ఈ విషయాన్ని రుజువు చేశారు. ఇక సామాన్య ప్రజలకు ఉచితాలు, సంక్షేమ పథకాలు ఇబ్బడిముబ్బడిగా వడ్డించే కంటే నిత్యావసర వస్తువుల ధరలు నిర్ణయం చేసే భరోసా కల్పించాలి. ముఖ్యంగా అందరికీ విద్యవైద్యం అందించేందుకు పార్టీలు సమాయత్తం కావాలి. అప్పుడు మాత్రమే ప్రజలు అండగా ఉండే అవకాశం ఉంది. ఈ దశాబ్దకాలంగా పెట్రోల్, డీజిల్ గ్యాస్‌ధరలు భారీగా పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలు జీవితాలు దుర్భరం అవుతున్నాయి. ముఖ్యంగా కొవిడ్ కాలంలో ప్రజలు పడిన యాతన ముఖ్యంగా లాక్‌డౌన్ కాలంలో మొదలైన ఇబ్బందులు నేటికీ వెంటాడుతున్నాయి. ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా ప్రయత్నాలు చేయాలి. ప్రజల మధ్యన కుల,మత, ప్రాంతీయ భాషా చిచ్చులు పెట్టే సంస్కృతికి అన్ని రాజకీయపార్టీలు స్వస్తి పలకాలి. లౌకిక ప్రజాస్వామ్య విలువలకు పెద్దపీట వేయాలి. ముఖ్యంగా మన భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం అనే భావనకు కట్టుబడి ఉంటూనే ఆయా




పార్టీల వైపు ప్రజలు చూస్తారు అనే విషయం మరువరాదు. ఏ రాజకీయ పార్టీకైనా ఆయా ప్రాధాన్యతను బట్టి కొంత సాలిడ్ ఓటు బ్యాంకు ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో వివిధ శాసన సభల ఎన్నికల్లో, లేదా లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన వారిలో ఎక్కువగా స్వల్ప మెజారిటీతో విజయం సాధిస్తున్నారు అనే వాస్తవాన్ని గ్రహించాలి. ఓటర్ల సంఖ్య మాత్రం మైనారిటీ వర్గాల ప్రజలు, మేధావులు, యువత, ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులే అని అన్ని పార్టీల వారు గ్రహించి ముందుకు సాగాలి. అందుచేతనే రాబోయే ఎన్నికల్లో ప్రతీ రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోను అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో తయారు చేసుకోవాలి. కేవలం విద్వేష ప్రసంగాలు, తాత్కాలిక ఉద్రేకాల ద్వారా కుల,మత, ప్రాంతీయ భాష వంటి విషయాల ద్వారా ఓట్లు దండుకుందాం అని అనుకుంటే పప్పులో కాలేసినట్టే.భారతదేశాన్ని భవిష్యత్తులో ఒక అభివృద్ధి చెందిన దేశంగా నిర్మించాలంటే ముఖ్యంగా భారత రాజ్యాంగం ఆశయాలకు అనుగుణంగా పార్టీల పనితీరు, మేనిఫెస్టో ఉండాలి. ప్రభుత్వ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ మానుకోవాలి. కేవలం దేశ సంపద కొంతమంది పెట్టుబడిదారుల చేతిలో పెట్టడం మానుకోవాలి. వ్యవసాయ ఉత్పత్తిరంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రజాస్వామ్యవ్యవస్థలో అధికార పక్షం, ప్రతిపక్ష పార్టీలను గౌరవించాలి. వారిచ్చే సూచనలు సలహాలు పాటించాలి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైనవారు అధికారం ఉంది కదా అని నియంతల వలే పాలన చేస్తే భవిష్యత్తు భంగపాటుతప్పదు. ఇది చరిత్ర చెబుతున్న వాస్తవం. ప్రస్తుత కాలంలో మనదేశంలో పాలకులు చరిత్రను తిరగరాసే పనిలోపడ్డారు. ఒంటెద్దుపోకడపోతే, భవిష్యత్తులో వీరి చరిత్ర ప్రశ్నార్థకంగా మారుతోంది. చరిత్ర ద్వారా గత తప్పులు గ్రహించి, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి. ముఖ్యంగా మనదేశంలో ప్రజలు, ఓటర్లు సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకున్న సంఘటనలు గతంలో చాలా ఉన్నాయి. చాలా మంది పాలకులను, పార్టీలను తమ ఓటు ద్వారా భవిష్యత్తు లేకుండా చేసిన విషయం తెలిసిందే. కావున రాబోయే ఎన్నికల్లో ప్రతీ రాజకీయ పార్టీ తమ విజయానికి అనుగుణంగా ప్రజల భవిష్యత్తును మార్చడంలో క్రియాశీలకంగా వ్యవహరించాలి. అందరికి భరోసా కల్పించాలి. అప్పుడు మాత్రమే ఆయా పార్టీలు అధికార పగ్గాలు చేపట్టి మంచి పాలన అందిస్తారు అని అందరూ భావిద్దాం. ●

# వడదెబ్బకు విలవిల్లాడుతున్న జనం

ఆళవందార్ వేణుమాధవ్

ఈ సంవత్సరం గతంలో లేనివిధంగా దేశంలో అధిక ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో బయటకు వెళ్తే వడదెబ్బ తగలడం మాత్రం ఖాయం. ఎండలో ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా తిరిగితే శరీరం అదుపు తప్పుతుంది. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే వ్యవస్థ బలహీనపడి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. చల్లని మట్టి కుండలో నీళ్లు తాగుతూ శరీరాన్ని సమతులంగా ఉంచుకోవడం ద్వారా వడదెబ్బ నుంచి బయటపడొచ్చు.చాలా మంది బయట తిరిగితేనే వడదెబ్బ తగులుతుందని భావిస్తారు. అయితే ఇంట్లో కూర్చున్నవారికికూడా వడదెబ్బ తగులుతుంది. ఇంట్లో ఎక్కువ వేడి, ఉక్కపోత ఉన్నప్పుడు శరీరంలో నీటి శాతం తగ్గిపోయి వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంది. మనదేశంలో 90 శాతం భూభాగం వేడి గాలులకు గురయ్యే ప్రమాదం ఉందంటున్నారు. ఆ పరిణామాల ప్రభావం మేరకు ఉదయం నుంచే ఎండ భగభగ మండిపోతుంది. దేశవ్యాప్తంగా ఇవే పరిస్థితులు ఉంటున్నాయి. 2050 నాటికి దేశంలోని 24 నగరాల్లో వేసవి ఉష్ణోగ్రతల సగటు 35 డిగ్రీలకు మించిపోనుందని ఓ అంచనా తెలుపుతుంది. ప్రపంచంలో అధిక వేడి ఉంటున్న దేశాల్లో భారత్ ఒకటి కావడం ప్రమాద సంకేతమని అంటున్నారు. అలాగే ప్రకృతి విపత్తుల పరంగా రాష్ట్రంలో వడగాలులు ఎక్కువగా ప్రాణాలు తీస్తున్నాయి. భానుడి భగభగలతో రాష్ట్రంలో గత మూడు,నాలుగు రోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటాయి. ఈ వడ దెబ్బకు ముగ్గురు మరణించారు. ఈసారి వడగాలులు తీవ్రత పెరగనుందని అందుకు తగ్గట్టుగా కేంద్ర,రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు రాబోయే నీటి ఎద్దడిని తట్టుకునేలా వేసవి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాల్సి ఉంది. శరీర సాధారణ ఉష్ణోగ్రత 98.4 డిగ్రీల ఫారెన్ హీట్ ఉంటుంది. అంతకంటే ఎక్కువైతే జ్వరం వస్తుంది. మన శరీర ఉష్ణోగ్రతలు 101 డిగ్రీల ఫారెన్‌హీట్‌కు పెరిగితే వడదెబ్బకు గురైనట్లు గుర్తించాలి. ఎండలో ఎక్కువగా తిరడం వల్ల గుండె లయ తప్పుతుంది. శరీరంలోని శక్తినంతా పీల్చేసిన అనుభవం కలుగుతుంది. మెదడు కూడా సమతుల్యత తప్పుతుంది. ఈ పరిస్థితిని తట్టుకోలేకపోతే మరణాలు సంభవిస్తాయి. వడదెబ్బ



వల్ల శరీరంలోని నీటి శాతం తగ్గి చెమటపట్టడం నిలిచిపోతుంది. నాడివేగం పెరుగుతుంది. శరీరం అదుపు తప్పుతుంది. కళ్లు మసకబారుతాయి. వెంటనే నివారణ చర్యలు చేపట్టకపోతే కోమాలోకి జారుకుంటారు. పొడి చర్మం ఉండేవారు త్వరగా వడదెబ్బకు తగిలే అవకాశం ఎక్కువ. శరీరంలోని రక్తకణాలు కుంచించుకుపోవడం వల్ల కిడ్నీలు, లివర్ దెబ్బతింటాయి. వడదెబ్బ యాక్సిడెంట్ లాంటిది. అనుకోకుండా సంభవిస్తుంది. 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, చిన్నారులు, క్రీడాకారులు, గర్భిణీలు, బాలింతలపై ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలిక వ్యాధులు, స్థూలకాయులు, మద్యం ఎక్కువగా తాగే వాళ్లు, అతిగా ఔషధాలు తీసుకొనేవారు సైతం జాగ్రత్తగా ఉండాలి. వేసవిలో ఎక్కువ సేపు ఎండలో పనిచేసే కూలీలు, కార్మికులు, ఉద్యోగులు చాలా జాగ్రత్తగా ఉండాలి. కొందరికి కళ్లు లాగుతాయి. తలనొప్పి వస్తుంది. వడదెబ్బ ప్రభావం ఎక్కువగా ఉంటే వాంతులు, విరేచనాలు ఏర్పడతాయి. శరీర ఉష్ణోగ్రత బాగా పెరుగుతుంది. జ్వరం వస్తుంది. దాహం ఎక్కువగా ఉంటుంది.తలతిరగడం, మతి కోల్పోవడం వంటి లోపాలు కనిపిస్తాయి. వేసవిలో ఈజాగ్రత్తలు పాటించాలి.వడదెబ్బ తగిలినతర్వాత మళ్లీ ఎండలోకి వెళ్లకూడదు. విశ్రాంతి తీసు కోవాలి. వడదెబ్బ తగిలిన వ్యక్తిని చల్లని ప్రదేశంలోకి తీసు కెళ్లాలి. శరీరాన్ని ఐస్ లేదా నీటితో తుడవాలి. వెంటనే వైద్యుడి వద్దకువెళ్లాలి. వడదెబ్బ తగలకుండా ఉండాలంటే ఎండలో బయటకు వెళ్లేటప్పుడు తలకు క్యాప్‌పెట్టుకోవాలి. గొడుగు తీసుకెళ్లాలి.రోజుకు ఐదారు లీటర్లకు తగ్గకుండా నీరుతాగాలి. సమయానికి తగిన ఆహారం తీసుకోవాలి. ఉప్పు కలిపిన ద్రవాలు తాగాలి. వదులైన కాటన్‌దుస్తులు ధరించాలి. వేసవిలో శీతల పానీయాలు అంత మంచివి కాదు. వాటికి బదులు కొబ్బరి బోండాలు, మజ్జిగ తాగాలి. వడదెబ్బ వల్ల కళ్లు పొడిబారే అవకాశం ఉంది. కాబట్టి బయటకు వెళ్లేటప్పుడు తప్పకుండా సన్‌గ్లాసెస్ పెట్టుకోవాలి. బయటకు వెళ్లేటప్పుడు తప్పకుండా నీళ్ల బాటిల్ లేదా ఓఆర్ఎస్ వెంట తీసుకొని వెళ్లాలి. ఈ చిట్కాలు పాటిస్తే వడదెబ్బ నుంచి సురక్షితం. ఈ వేసవిలో కీరదోస ముక్కల్ని ఎక్కువగా తినాలి. దీనివల్ల శరీరానికి నీటితో పాటు పోషకాలు కూడా అందుతాయి. మలబద్ధక సమస్య కూడా తగ్గుతుంది.శరీరంలో నీటి శాతాన్ని పెంచే పుచ్చకాయ, కొబ్బరి నీళ్లు తాగాలి. ఈకాలంలో సలాడ్స్, కాయగూరలు, ఫ్రూట్ జ్యూస్‌లు తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ●

# కాంగ్రెస్‌లో చేరిన మరుసటి రోజే అంబాసిడర్‌గా తొలగింపు!

**భోపాల్, మే 19:** మధ్యప్రదేశ్ నుంచి ఎవరెస్ట్ పర్వత శిఖరాన్ని అధిరోహించిన తొలి మహిళగా రికార్డు సృష్టించిన మేఘా పార్మర్‌కు రాష్ట్ర ప్రభుత్వం షాకిచ్చింది. బేటీ బచావో బేటీ పడావో, రాష్ట్ర డెయిరీ బ్రాండ్ సాంచికి ప్రచారకర్తగా ఉన్న ఆమెను ఆ బాధ్యతల నుంచి తొలగించింది. పార్మర్ కాంగ్రెస్‌లో చేరడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. మేఘా పార్మర్ ఇటీవల రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. మే 9న ఛింద్వారాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ సమక్షంలో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ మరుసటి రోజే రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. బేటీ బచావో బేటీ పడావోకు రాష్ట్ర అంబాసిడర్‌గా ఉన్న ఆమెను బాధ్యతల నుంచి తప్పించింది. ఇది జరిగిన కొద్ది రోజులకే తాజాగా మధ్యప్రదేశ్‌లోని శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది.



రాష్ట్ర పాల ఉత్పత్తుల బ్రాండ్ సాంచికి ప్రచారకర్తగా ఉన్న మేఘాను తొలగించింది. దీంతో ఇది కాస్తా విమర్శలకు దారి తీసింది. మేఘా పార్మర్ కాంగ్రెస్‌లో చేరారన్న కారణంతోనే ఆమెను ప్రచారకర్తగా తొలగించారని బిజెపి సర్కార్‌పై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి మేఘా యావత్ దేశం గర్వపడేలా చేశారు. అలాంటి వ్యక్తిని బ్రాండ్ అంబాసిడర్ నియమించారు. కానీ ఇప్పుడు బిజెపి ప్రభుత్వం తనన్ను ఆ బాధ్యతల నుంచి తొలగించింది. బిజెపి బేటీ బచావో ఇప్పుడు బేటీ హటావోగా మారింది అని ఆమె మండిపడ్డారు. అయితే మేఘా కాంగ్రెస్ ఆరోపిణలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదు. కాగా 2019 మే 22న మేఘా ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి మధ్యప్రదేశ్ నుంచి ఈ ఘతన సాధించిన తొలి మహిళగా నిలిచారు.



# భారతీయులకు గ్రీన్‌కార్డుల్లో జాప్యం అందుకే!

## దేశాల వారీ కోటా కారణంగానేనంటూ వెల్లడించిన అమెరికా

**వాషింగ్టన్, మే 19:** అమెరికాలో శాశ్వత నివాసం కోసం జారీ చేసే గ్రీన్ కార్డులను పొందడం కోసం భారత్ సహా చైనా, మెక్సికో, ఫిలిప్పీన్స్ దేశస్థులు ఏళ్ల తరబడి నిరీక్షించాల్సి వస్తుంది. అయితే దేశాల వారి కోటా కారణంగానే ఈ ప్రాంతాల వారికి గ్రీన్ కార్డుల కేటాయింపులు ఆలస్యమవుతున్నాయని అమెరికా అధికారి ఒకరు తెలిపారు. యూఎస్ కాంగ్రెస్ మాత్రమే దీన్ని మార్చగలదన్నారు. ఉపాధి కోసం అగ్రరాజ్యానికి వెళ్లి అక్కడే శాశ్వతంగా స్థిరపడాలనుకునే వలసదారులకు అమెరికా పర్మనెంట్ రెసిడెంట్ కార్డులను ఇస్తుంటుంది. అయితే ఒక్కో దేశానికి నిర్ణీత సంఖ్యలో మాత్రమే వీటిని జారీచేస్తుంటారు. మొత్తం దరఖాస్తుల్లో ఒక్కో దేశానికి కేవలం 7 శాతం మాత్రమే కేటాయించాలన్నది ప్రస్తుత విధానం. దీనిపై అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ డైరెక్టర్ సీనియర్ అడ్వైజర్ డగ్లస్ రాండ్ తాజాగా స్పందించారు. ఇమ్మిగ్రేషన్ చట్టాల ప్రకారం అమెరికా ఏటా 2,26,000 ఫ్యామిలీ ప్రిఫరెన్స్, 1,40,000 ఉపాధి ఆధారిత గ్రీన్‌కార్డులను జారీ చేసేందు వీలుంటుందని తెలిపారు. ఇందులో ఒక్కో దేశానికి 7 శాతం అంటే కేవలం 25,620 గ్రీన్ కార్డులను జారీ చేస్తారని పేర్కొన్నారు. చిన్న దేశాలకు ఈ కోటా సరిపోతుంది. కానీ భారత్, చైనా, మెక్సికో, ఫిలిప్పీన్స్ వంటి దేశాల నుంచి ఈ కార్డుల కోసం విపరీతమైన పోటీ ఉంటుంది. ఏటా లక్షల మంది వీటి కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. దేశాల వారి కోటా కారణంగానే వారు శాశ్వత నివాస హోదా కోసం ఏళ్ల తరబడి ఎదురుచూడాల్సి వస్తుంది. దీన్ని అమెరికా కాంగ్రెస్ మాత్రమే మార్చగలదు. కార్డుల జారీపై కోటాను స్థిరంగా ఉంచారు. కానీ డిమాండ్ మాత్రం ఏటేటా పెరుగుతోంది. అలాంటప్పుడు పరిమితులను లోబడి డిమాండ్‌కు అనుగుణంగా గ్రీన్ కార్డుల జారీని పెంచడంపై కాంగ్రెస్ పునరాలోచన చేయాలి అని రాండ్ సూచించారు. గ్రీన్ కార్డుల జారీని వేగవంతం చేసేందుకు అధికార డెమొక్రాటిక్ పార్టీ ఇటీవల అమెరికా కాంగ్రెస్‌లో 2023 పౌరసత్వ బిల్లు ప్రవేశపెట్టింది. గ్రీన్ కార్డుల జారీకి దేశాల వారీ కోటాల వల్ల మునుపటి సంవత్సరాల్లో ఎవరికీ కేటాయించకుండా మిగిలిపోయిన గ్రీన్ కార్డులను వలసదారుల సంతానికి, భార్యలు లేదా భర్తలకు మంజూరు చేయడం ద్వారా వారి కుటుంబాలను ఏకం చేయాలని సిఫార్సు చేసింది. కుటుంబాల వలసకు దేశాలవారీ కోటాలను పెంచాలని ప్రతిపాదించింది. ఈ బిల్లు ఆమోదం పొందితే లక్షల మంది భారతీయులతో పాటు మెక్సికన్, చైనీస్ దేశస్థులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ప్రవాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సమీర్ వాంఖడేకు హైకోర్టులో తాత్కాలిక ఉపశమనం

**ముంబయి, మే 19:** నార్కోటిక్స్ బ్యూరో జాయింట్‌డైరెక్టర్ సమీర్ వాంఖడేకు బాంబే హైకోర్టులో ఊరట లభించింది. బాలివుడ్ నటుడు షారూఖ్‌ఖాన్‌కుమారుడు ఆర్యన్‌ఖాన్ అరెస్టుకేసులో 25 కోట్లు లంచం డిమాండ్‌చేసారన్న అభియోగాలపై సిబిఐ ఆయన్ను విచారిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై వాంఖడే బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. సిబిఐ దాఖలుచేసిన ఎఫ్ఐఆర్‌ను రద్దుచేయాలని కోరుతూ దాఖలుచేసి పిటిషన్‌పై బాంబే హైకోర్టు ఆయనకు రక్షణాత్మక ఉత్తర్వులు జారీచేసింది. డ్రగ్స్ క్రూయిజ్‌కేసులో ఆర్యన్‌ను తప్పించేందుకుగాను 25కోట్లు లంచం అడిగారని ఆయనపై ఆరోపణలు



వచ్చినసంగతి తెలిసిందే. హైకోర్టు వెకేషన్ బెంచ్‌పై ఈ పిటిషన్ విచారణకు వచ్చింది. ఎలాంటి విచారణలేకుండా తనను అరెస్టుచేయకుండా ఉత్తర్వులు జారీచేయాలనిఅభ్యర్థించిన వాంఖడేకు బాంబే హైకోర్టు ఊరటనిచ్చింది. నార్కోటిక్స్ బ్యూరోకాని, సిబిఐకానీ చేసిన ఆరోపణలకు సరైన ఆధారాలుచూపించకపోవడంతో ఆయన్ను ఐదురోజులపాటు ఎలాంటి అరెస్టు చేయవద్దని ఆదేశించింది. అంతేకాకుండా సరైన వేదికను ఆశ్రయించేందుకు ఆయనకు స్వేచ్ఛ ఉందని హైకోర్టు వెకేషన్‌బెంచ్ వెల్లడించింది. సిబిఐ అంతకుముందురోజే వాంఖడేకు సమన్లు జారీచేసింది. అయితే వాంఖడే సిబిఐ ఎదుట హాజరుకాలేదు. హైకోర్టు నూఆశ్రయించడంతో ఆయనకు ఊరటలభించింది.



# 1,100యేళ్లనాటి బైబిల్‌కు రూ.314 కోట్లు

**న్యూయార్క్, మే 19:** కోడెక్స్ సాసూన్ అనే హిబ్రూ బైబిల్ ప్రపంచంలోనే అతి పురాతనమైన బైబిల్‌లలో ఒకటి. 1,100 ఏళ్లనాటి ఈ బైబిల్‌ను న్యూయార్క్‌లో అమ్మకానికి పెడితే రూ.314 కోట్ల ధర పలికింది. చేతితో రాసిన ఈ బైబిల్ వేలంలో ప్రపంచంలోనే అత్యధిక ధర పలికిన రాతపత్రుల్లో ఒకటిగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. రొమేనియాలో అమెరికా మాజీ రాయబారి ఆల్ఫ్రెడ్ బి.మోసెస్ దీన్ని కొనుగోలు చేశారు. ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌లో ఉన్న మ్యూజియం ఆఫ్ జ్యూయిష్ పీపుల్‌కు ఈ బైబిల్‌ను విరాళంగా ఇచ్చారు. క్రీస్తు శకం 880 నుంచి 960 మధ్య కాలంలో దీన్ని రాసి ఉంటారని చరిత్రకారులు అంటున్నారు. రాతపత్రుల్లో 2021లో అమెరికా రాజ్యాంగం దాదాపు రూ.400 కోట్లకు పైగా ధర పలికింది. లియోనార్డో డావిన్సీ రాసిన కోడెక్స్ లీసెస్టర్ 1994లో జరిగిన వేలంలో అప్పట్లోనే రూ.300 కోట్లకు పైగా అమ్ముడుపోయింది.

# మూడు దేశాల పర్యటనకు ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 19:** ప్రధాని నరేంద్రమోడీ మరో విదేశీ పర్యటనకు బయల్దేరారు. తాజా పర్యటన 3 దేశాల్లో సాగనుంది. ఈ పర్యటన కోసం ప్రధాని మోడీ కొద్దిసేపటి కిందట దేశ రాజధాని ఢిల్లీ నుంచి బయల్దేరారు. విదేశీ పర్యటనలో భాగంగా మోడీ జపాన్‌లోని హిరోషిమా నగరంలో జరిగే జీ7, క్వాడ్ సదస్సులలో పాల్గొంటారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో ద్వైపాక్షిక సమావేశాలల్లో పాల్గొంటారు. పాపువా న్యూగినియాలో నిర్వహించే ఫోరం ఫర్ ఇండియా పసిఫిక్ ఐలాండ్స్ కోపరేషన్ శిఖరాగ్ర సమావేశానికి కూడా ప్రధాని మోడీ హాజరు కానున్నారు. హిరోషిమా పర్యటనలో భాగంగా భారత జాతిపిత మహాత్మాగాంధీ ప్రతిమను మోడీ ఆవిష్కరించనున్నారు. తన పర్యటనలో భాగంగా మోడీ 40కిపైగా సమావేశాల్లో పాల్గొంటారు. రెండు డజన్ల మందికి పైగా ప్రపంచ నేతలతో ఈ సదస్సుల్లో సమావేశం కానున్నారు. ఇందులో కొన్ని ద్వైపాక్షిక సమావేశాలు కూడా ఉన్నాయి. హిరోషిమా నగరంలో జరిగే క్వాడ్ సదస్సుకు భారత ప్రధాని మోడీతో పాటు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఆతిథ్య దేశం జపాన్ ప్రధాని



ఫుమియో కిషిదా, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ కూడా హాజరు కానున్నారు. ప్రధాని మోడీ విదేశీ పర్యటన షెడ్యూల్‌ను పరిశీలిస్తే ఈ నెల 19 నుంచి 21 వరకు జపాన్‌లో వివిధ కార్యక్రమాలకు హాజరు కానున్నారు. ప్రధాని మోడీ విదేశీ పర్యటన షెడ్యూల్‌ను పరిశీలిస్తే ఈ నెల 19 నుంచి 21 వరకు జపాన్‌లో వివిధ కార్యక్రమాలకు హాజరు కానున్నారు. అనం తరం ఈ నెల 22న పాపువా న్యూ గినియాలో ఎఫ్ఐపిఐసి సదస్సులో పాల్గొం టారు. తన పర్యటన చివరిలో ఆస్ట్రేలియా చేరుకుంటారు. ఈ నెల 23న ఆస్ట్రేలియా ప్రధానితో చర్చలు, ప్రవాస భారతీయులను కలిసే కార్యక్రమాలకు హాజరవుతారు.

# ప్రపంచదేశాల్లో 68.87 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 68.77 లక్షలకు చేరుకున్న వైరస్ మరణాలు


**జెనీవా, మే 19:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.87 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.77 లక్షలమంది చనిపోయారు. మరో 38,546 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 66.10 కోట్లకుపైగా నమోదుకాగామరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.91 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.57 లక్షలమందిచనిపోయారు. మరో 5871 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.51 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.90 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.64 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.32 లక్షలమందిచనిపోయారు. మరో 6313 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.42 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.72 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. మరో 15,605 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.09 కోట్లకుపైగా ఉంటే మరో 14.77 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లమంది కరోనాబారినపడి 13.55 లక్షలమంది చనిపోయారు. మరో 10,123 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,57,035 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# టపాసుల తయారీ ఫ్యాక్టరీలో పేలుడు

## ఘటనపై సవివరమైన నివేదిక ఇవ్వండి

### బెంగాల్ సిఎస్, డిజిపికి హక్కుల సంఘం నోటీసు

**న్యూఢిల్లీ, మే 19:** అక్రమంగా నిర్వహిస్తున్న టపాసుల తయారీ ఫ్యాక్టరీలో సంభవించిన పేలుడులో తొమ్మిది మంది కార్మికులు మృతి చెందిన సంఘటనపై సవివరమైన నివేదిక అందజేయాల్సిందిగా పశ్చిమబెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపికి జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) నోటీసులు జారీ చేసింది. ఇటీవల తూర్పు మిడ్నాపూర్ జిల్లా ఖాదికుల్ గ్రామంలోని అక్రమంగా నిర్వహిస్తున్న టపాసుల తయారీ కేంద్రంలో పేలుడు సంభవించి తొమ్మిది మంది కార్మికులు మృత్యువాత పడిన సంగతి విదితమే. టపాసుల తయారీ ఫ్యాక్టరీ యజమానితో పోలీసులు కుమ్మక్కయ్యారని గ్రామస్థులు పోలీసులపై ఘర్షణకు దిగారు. ఫ్యాక్టరీలో పేలుడు సంభవించినప్పుడు 15 మంది కార్మికులు పనిచేస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. టపాసుల తయారీతోపాటు యజమాని ఫ్యాక్టరీలో బాంబులు తయారుచేస్తున్నాడని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని, చర్యలు తీసుకుంటే ఇంతటి ఘోరం జరిగేది కాదన్నారు.



# అదానీ హిండెన్‌బర్గ్ కేసులో సెబీ దర్యాప్తు సహేతుకమే

## హిండెన్‌బర్గ్‌పై ఎలాంటి ఆధారాల్లేవు - సుప్రీంకు నిపుణుల కమిటీ నివేదిక

**న్యూఢిల్లీ, మే 19:** ఆదాని హిండెన్‌బర్గ్ వ్యవహారంపై సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల ప్యానెల్ క్లీన్ చిట్ ఇచ్చింది. సెబి పరంగా ఎలాంటి చట్టపరమైన వైఫల్యాలు లేవని నిపుణుల కమిటీ తేల్చింది. అంతేకాకుండా ఆదానిగ్రూప్‌పై హిండెన్‌బర్గ్‌చేసిన ఆరోపణలు నిరాధారమైనవని సుప్రీం నియమిత కమిటీ తేల్చిచెప్పింది. స్టాక్ ధరల్ని కూడా పెంచి చూపించినట్లు, అదాని గ్రూపన అవకతవకలకు పాల్పడినట్లు కూడా ఎలాంటి ఆధారాలు లభించలేదని వెల్లడించింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల పెట్టుబడుల్లోకూడా ఎలాంటి మోసాలు జరగలేదని తేల్చింది. హిండెన్‌బర్గ్ రిపోర్టు వెలువడేందుకు కొన్ని రోజుల ముందు మాత్రం ఆదానిగ్రూప్ స్టాక్స్‌లో షార్ట్‌పొజిషన్లు పెరిగాయని చెప్పింది. ఇందులోధరల అవకతవకలకు సంబంధించి కూడా సెబీ వైఫల్యం అని ఒక నిర్ధారణకు రావడం అసాధ్యమని నిపుణుల కమిటీ నివేదిక ఇచ్చింది. నందన్ నీలేకని సహా పలువురుప్రముఖులు ఎందరో ఉన్నారు. ఈ నిపుణల కమిటీ నిర్ణయంతో ఆదానికి ఊరట లభించింది. ఈ ఏడాదిజనవరి 24న హిండెన్‌బర్గ్ రీసెర్చి రిపోర్టు విడుదలచేసింది. ఆదానిగ్రూప్ స్టాక్ మార్కెట్లలో మోసాలకు పాల్పడుతోందని, కృత్రిమంగా షేర్లధరలను పెంచుతోందని ఆరోపించింది. దీన్ని ఖండించిన ఆదానిగ్రూప్ ఇన్వెస్టర్లలో తిరిగి విశ్వాసం నింపేప్రయత్నంచేసింది. కానీ ఇన్వెస్టర్లు విశ్వసించలేదు. దీనితోగ్రూప్‌షేర్లు దారుణంగా క్షీణించాయి. సుమారు 12 లక్షలకోట్లవరకూ నష్టపోయింది ఆ తర్వాత ఇపుడిపుడే పుంజుకుంటున్నది. ఇపుడు సుప్రీం కోర్టుకు సమర్పించిన నివేదికలో నిపుణుల కమిటీ ఎలాంటి ఆధారాలు లేవని తేల్చడంతో ఆదాని గ్రూప్‌లోని అనుబంధ కంపెనీల షేర్లు కూడా ఒక్కసారిగా జంప్ అయ్యాయి. గౌతమ్ ఆదానికి చెందిన గ్రూప్ స్టాక్ మార్కెట్లలో అవినీతికి ప్పాలడినట్లు చేసిన ఆరోపణలకు ఎక్కడా ఆధారాలు లేవని, సెబీ నియమిత దర్యాప్తు కూడా సజావుగానే కొనసాగించిందని తేల్చింది. కమిటీ ముందుకుసెబీ సుదీర్ఘ వివరణ ఇచ్చింది.

నిపుణుల కమిటీ తమ నివేదికలో ఎలాంటికృత్రిమ ట్రేడింగ్‌జరగలేదని, లేదా వాష్‌ట్రేడ్స్ వంటివికూడా జరిగినట్లు ఆధారాలు లేవని, ఆదాని షేర్లు బహుళ పర్యాయాలు ఇలాంటి అవకతవకలకు పాల్పడినట్లు కూడా రుజువుల్లేవని వెల్లడించింది. అలాగే కనీస పబ్లిక్‌షేర్‌హోల్డింగ్‌పైనా సెబీ వైఫల్యం ఉన్నట్లు నిర్ధారించలేదని, ఎలాంటి ఉల్లంఘనలు లేవని కమిటీ వివరించింది. కమిటీ సభ్యులుగా జస్టిస్ ఎఎం సప్రే, రిటైర్డ్ బాంబే హైకోర్టు జడ్జి జస్టిస్ జెపిదేవాదర్, మాజీ ఎస్‌బిఐ ఛైర్మన్ ఒపి భట్, మాజీ ఐసిసిఐబ్యాంకు చీఫ్ కెవికామత్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నందన్ నీలేకని, స్టాక్ మార్కెట్ల నిపుణుడు సోమశేఖర్ సుందరేశణలు ఉన్నారు. సుప్రీం కోర్టు గతంలోసెబీకి తన విచారణను ఆగస్టు 14వ తేదిలోపు పూర్తిచేయాలని ఆదేశించింది. హిండెన్‌బర్గ్ ఆరోపణలపై సవివరణ నివేదిక అవసరం అవుతుందని సూచించింది.

# అణుభూమిలో అగ్రభేటీ



**వాషింగ్టన్, మే 19:** మానవాళి చూసిన మొదటి అణు మారణహోమ క్షేత్రం హిరోషిమా! రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా ఆగ్రహానికి గురవడంతో అణు దాడి కారణంగా జపాన్‌లోని ఈ పట్టణంలో నాడు వేల మంది ప్రాణాలు కోల్పోయారు. దాని తాలూకు దుష్ప్రభావాలతో ఇప్పటికీ అక్కడ అనారోగ్యంతో అనేక మంది జీవితాలు బలవుతున్నాయి. ఈ పట్టణం వేదికగా జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సు శుక్రవారం ఆరంభంకాబోతోంది. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో అమెరికా, జపాన్, జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీ, కెనడా దేశాల అధినేతలు పాల్గొంటారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, చైనా దూకుడు, మానవాళికి కృత్రిమ మేధ సవాళ్లపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. ప్రపంచ ఆర్థిక సంక్షోభం కూడా ప్రస్తావనకు రావొచ్చు. జపాన్ ప్రధాని కిషిద సొంతూరు హిరోషిమానే. ప్రస్తుత ఘర్షణాత్మక వాతావరణంలో అణ్వస్త్రాల విషయంలో అన్ని దేశాలు స్వీయనియంత్రణతో, సంయ మనంతో వ్యవహరించాలని ఆయన జీ7 వేదికగా నొక్కి చెప్పబోతున్నారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఇప్పటికే జపాన్ చేరుకున్నారు. జపాన్‌తో సునాక్ పలు వాణిజ్య ఒప్పందాలు కూడా చేసుకున్నారు. భారత్, ఆస్ట్రేలియా, బ్రెజిల్, ఇండోనేషియా, దక్షిణ కొరియా, వియత్నాంలాంటి మరికొన్ని దేశాల అధినేతలు జీ7 సదస్సుకు ప్రత్యేక ఆహ్వానితులుగా వస్తున్నారు. భారత్ తరఫున ప్రధాని మోడీ హాజరవుతున్నారు. ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ ఇంధన సంస్థ, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచబ్యాంకు, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థల నాయకులు సదస్సులో పాల్గొంటారు. ఆస్ట్రేలియాలో రద్దయిన క్వాడ్ సదస్సును జీ7 సమావేశాల సందర్భంగా జపాన్‌లోనే నిర్వహించాలనుకుంటున్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతోపాటు వాణిజ్యపరంగా, తైవాన్ విషయంలో చైనా దూకుడును కట్టడి చేయటంపై, కృత్రిమ మేధతో తలెత్తే ముప్పులపై జీ7 సదస్సులో ప్రధానంగా చర్చ జరిగే అవకాశముంది. రష్యాపై ఆంక్షలను మరింత పెంచాలని అమెరికా కోరుకుంటోంది. యుద్ధంలో ఉక్రెయిన్‌కు అమెరికా సారథ్యంలోని నాటో దేశాలన్నీ ఆర్థికంగా, ఆయుధపరంగా సాయం అందిస్తున్నా ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీలు మనస్ఫూర్తిగా సహకరించటం లేదనే అనుమానాలున్నాయి. యుద్ధ విరమణ దిశగా ఈ సమావేశంలో ఏమైనా చర్చిస్తే అది సంచలనమే అవుతుంది. అనేక దేశాల్లో చైనా ఆర్థిక దూకుడును, పెత్తనాన్ని తగ్గించాలని అమెరికా భావిస్తోంది. చైనాతో పోరులో తైవాన్‌కు అండగా నిలవాలనుకుంటోంది కూడా. జీ7 దేశాలది పైకి ఒకే భావజాలంగా కనిపిస్తున్నా, చైనా విషయంలో విభేదాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఫ్రాన్స్ ఈ విషయాన్ని బహిరంగంగానే వ్యక్తం చేస్తోంది. తైవాన్, చైనా గొడవలతో తమకు సంబంధం లేదని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇటీవలే ప్రకటించారు. అమెరికా ఎలా చెబితే అలా నడుచుకోవటానికి తాము వారి బానిసలమేమీ కాదని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి అతిథులుగా వస్తున్న బ్రెజిల్, భారత్, ఇండోనేషియాలుకూడా రష్యాపై ఆంక్షల విషయంలో నాటోతో కలిసి రావటం లేదు. కాబట్టి రష్యా, ఉక్రెయిన్, చైనాలపై ఏకాభిప్రాయం అంత సులభం కాకపోవచ్చు. కృత్రిమ మేధ నష్టాల విషయంలో మాత్రం అన్ని దేశాలు ముక్తకంఠంతో ఓ ప్రకటన చేసే అవకాశం ఉంది.




# లేడీసింగం మృతిపై అనుమానాలు

**గౌహతి, మే19:** అస్సాంకు చెందిన మహిళా పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్, లేడీ సింగంగా గుర్తింపు పొందిన జున్మణి రాభా మృతి పలు అనుమానాలను రేకెత్తిస్తోంది. ఆ సందేహాలను బలపరిచేలా ఇప్పటికే ఓ ఆడియో, వీడియో క్లిప్ వైరల్ కాగా, వైద్యులు ఇచ్చిన పోస్ట్‌మార్టం నివేదిక మరింత చర్చనీయాంశంగా మారింది. ముందస్తు పథకం ప్రకారమే ఈ ఘటన జరిగి ఉండవచ్చనే అనుమానం అందులో వ్యక్తమైంది. నివేదికలో వైద్యులు పేర్కొన్న వివరాల ప్రకారం ఆమె శరీరంపై పలు చోట్ల, తల వెనుక భాగంలో గాయాలున్నాయి. ప్రమాదం తర్వాత మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించగా అది పూర్తిగా బిగుసుకుపోయిన స్థితిలో ఉంది. సాధారణంగా ఒక మనిషి చనిపోయిన కొన్ని గంటల తర్వాత శరీరం అలా మారుతుంది. ఘటనాస్థలం నుంచి వెలుగులోకి వచ్చిన దృశ్యాల్లో ప్రమాదం సమయంలోనే ఆమె శరీరం బిగుసుకుపోయిందని తెలుస్తోంది. కాళ్లు, చేతులు వాటి జాయింట్స్ వద్ద రాసుకుపోయిన గాయాలు, నుదురు ఎడమవైపు భాగంలో లోతుగా గాయం ఏర్పడింది. తల వెనుకవైపు ఎముక విరిగి ఉంది. ఛాతి, పొత్తికడుపు మధ్యభాగంలో ఎర్రగా కందిపోయిన గాయాలున్నాయి. రక్తస్రావం, షాక్ వల్ల గుండె, శ్వాస వ్యవస్థల వైఫల్యంతో మరణం సంభవించింది. వాటికి పొత్తికడుపు, మెదడులో గాయాలు తోడయ్యాయి అని వైద్యులు నివేదికలో చివరిగా ఒక అంచనాకొచ్చారు. ఇదంతా పక్కా ప్రణాళిక ప్రకారం జరిగిన ఘటన కావడానికి ఆస్కారం ఎక్కువ. ఆ గాయాలు ట్రక్కు ఢీకొనడం వల్లజరిగినవిగా కనిపించడం లేదని పేర్కొన్నారు. అలాగే ఘటనా స్థలం దృశ్యాలను బట్టి ఆమె కారు ఎయిర్‌బ్యాగ్స్ తెరుచుకుని ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఛాతి, పొత్తికడుపు వద్ద గాయాల తీవ్రత తక్కువగా ఉంటుందని తెలిపారు. లేడీసంగం, దబాంగ్ కాప్‌గా పేరు తెచ్చుకున్న మహిళా ఎస్సై జున్మణి రాభా తెల్లవారుఝామున కారు ప్రమాదంలో మృతి చెందారు. ఆమె ప్రయాణిసునతన్న ప్రైవేట్ కారును నగావ్ జిల్లా పరిధి జఖలాబంధా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ కంటైనర్ ట్రక్కు ఢీకొన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదానికి కొన్ని గంటల ముందే జున్మణిపై దోపిడీ కేసు నమోదు కావడం గమనార్హం. ప్రమాదం జరిగిన సమయంలో ఆమె ఎటువంటి సెక్యూరిటీ, యూనిఫాం లేకుండా ప్రేవేట్ కారులో ఒంటరిగా ఎందుకు వెళుతున్నారనేది తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఈ రోడ్డు ప్రమాదం వెనుక ఒక నకిలీ బంగారం సిండికేట్ హస్తం ఉందని, ఆ సిండికేట్ వ్యక్తుల్ని రక్షించేందుకు పోలీసు విభాగానికి చెందిన కొందరు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఈ కేసుకు సంబంధించిన సాక్ష్యాలను మాయం చేసే యత్నంలో ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయని కొన్ని మీడియా కథనాలు పేర్కొన్నాయి.

# బిజెపికి కర్ణాటక ఓటమి భయంతోనే మాపై కేసులు!

## బీహార్ డిప్యూటి సిఎం తేజస్వియాదవ్

**పాట్నా, మే 19:** కర్ణాటకలో ఓటమి తర్వాత వచ్చే ఏడాది బీహార్‌లో కూడా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, అందువల్లనే తమను బిజెపి కేంద్ర ప్రభుత్వం టార్గెట్‌చేస్తోందని ఆర్జెడి అధ్యక్షుడు, డిప్యూటి సిఎం తేజస్వియాదవ్ పేర్కొన్నారు. తన తల్లిరబ్రీదేవిని ఐదు గంటలపాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ప్రశ్నించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం రాజకీయ లబ్ధికోసమే మమ్మల్ని టార్గెట్‌చేసారని కర్ణాటక ఓటమి తర్వాత ఇపుడు బీహార్‌లో భయపడుతున్నారని బిజెపిపై తేజస్వి పరోక్ష విమర్శలుచేసారు. భవిష్యత్తులోకూడా తనను కేసుల్లో ఇరికించే అవకాశం ఉందన్నారు. కానే అవేమీ తాను లక్ష్యపెట్టనని తాను చిత్తశుద్ధితో ఉన్నానని, ఎలాంటి విషయంలో కూడా భయపడనని అన్నారు. ల్యాండ్‌ఫర్ జాబ్ కుంభకోణంలో మనీలాండరింగ్ అభియోగాలు నమోదుచేయడంతో ఇడి ఎదుట రబ్రీదేవి హాజరయ్యారు. ఇడి అధికారులు ఆమెను సుమారు ఐదు గంటలకుపైగా విచారణచేసారు. ఆర్జేడి అధినేత



లాల్లూప్రసాద్ యాదవ్ సతీమణి, మాజీ సిఎం రబ్రీదేవినుంచి వారు వాంగ్మూలం నమోదుచేసారు. రబ్రీదేవి పిల్లలు బీహార్ డిప్యూటిసిఎం తేజస్వియాదవ్, కుమార్తెలు మీసాభారతి, చందా యాదవ్, రాగిణి యాదవ్‌లను కూడా ఇడి అధికారులు ప్రశ్నించారు. అంతేకాకుండా ఏజెన్సీ కోటిరూపాయల లెక్కలుతేలని సొమ్మునుకూడా స్వాధీనంచేసుకున్నారు. అలాగే సోదాల్లో 600 కోట్ల విలువైనసత్రాలనుకూడా సాధించినట్లు తేలింది. లాలూయాదవ్ రైల్వే మంత్రిగా ఉన్న కాలంలో 2000వ సంవత్సరంలో ఈ కుంభకోణం జరిగిందని సిబిఐ, ఇడి అధికారులు చెపుతున్నారు. సిబిఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఇడి అధికారులు కూడామనీలాండరింగ్ ఆరోపణలపై కేసులునమోదుచేసారు. 2004నుంచి 2009 మధ్యకాలంలో అనేకమందిని జూనియర్‌స్థాయిల్లోనియమించారని, భారతీయ రైల్వేల్లో వివిధజోన్లలో వీరి నియామకాలు జరిగాయని, అందుకుప్రతిగా వారంతా కూడా యాదవ్‌కుటుంబసభ్యులకు భూములు రాసిచ్చారని సిబిఐ, ఇడి అభియోగాలున్నాయి. ఉద్యోగాలన్నింటినీ ముంబయి, జబల్‌పూర్, కోల్‌కత్తా, జైపూర్, హాజిపూర్ జోన్లలోనే నియమించినట్లు తేలింది. క్విడ్‌ప్రోకో కింద అభ్యర్థులు నేరుగా లేదా వారి కుటుంబసభ్యులపేరిట భూములు విక్రయించినట్లు రికార్డులు రూపొందించారని, అందులోనూ అత్యధిక డిస్కౌంట్ రేట్లకే భూములు అప్పగించినట్లు సిబిఐ గుర్తించింది. అప్పటి మార్కెట్‌ధరల్లో కేవలం నాలుగు, ఐదోవంతు ధరలకు మాత్రమే వీరికి అమ్మినట్లు రికార్డులుచూపించారని సిబిఐ అభియోగపత్రాలునమోదుచేసింది. తేజస్వియాదవ్ వీటన్నింటినీ ఖండించారు. తన తండ్రికి ఉద్యోగ నియామకాలపరంగా ఎలాంటి అధికారాలు లేవని, అందులోనూ ఎలాంటి అనుచిత లబ్ధిని ఆశించి ఇచ్చే నియామకాలకు ఆయనకు ఎలాంటి అధికారాల్లేవన్నారు.


# ఒక్కరోజులో కరోనా కేసులు 864, మృతులు ముగ్గురు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,84,923

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 864 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,84,923 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,44,013 మంది కోలుకోగా 9092 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,818చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68, 656కి చేరగా,80, 19,550మంది వరకు కోలుకున్నారు.

# సుప్రీం న్యాయమూర్తిగా విశ్వనాథన్ బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, మే 19:** సీనియర్ న్యాయవాది కల్పతి వెంకటరామన్ విశ్వనాథన్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా శుక్రవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. ఈ స్థాయిని చేరుకోడానికి ఆయన జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. విశ్వనాథన్ సుప్రీం కోర్టు చీఫ్‌జస్టిస్ అయ్యే అవకాశం కూడా ఉంది. జస్టిస్ జెబి పార్థీవాలా 2030 ఆగస్టు 11వ తేదీ పదవీవిరమణ చేస్తారు. ఆ తర్వాత ఆయన స్థానంలో విశ్వనాథన్ 2031 మే 25వ తేదీవరకూ కొనసాగుతారు. 1988 లోనే తమిళనాడునుంచి ఢిల్లీకి వచ్చి



సుప్రీంకోర్టు న్యాయవాదిగా ప్రాక్టీసుచేసారు. దక్షిణఢిల్లీలోని ఆర్‌కెపురంలో ఒకగదిని అద్దెకు తీసుకుని అక్కడినుంచే సుప్రీంకు వెళ్లేవారు. తమిళనాడునుంచి న్యాయవాదుల బార్‌అసోసియేషన్‌నుంచి సుప్రీం న్యాయమూర్తిగా వెళుతున్న వారిలో వరుసగా నాలుగో వ్యక్తి అని చెప్పవచ్చు.

ఎస్ఎంసిక్రి, యుయులలిత్; పిఎస్ నరసింహల తర్వాత ఇపుడువిశ్వనాథన్ నాలుగో న్యాయమూర్తిగా వచ్చారు. 57 ఏళ్ల విశ్వనాథన్ తమిళనాడులోని పొల్లాచ్చి పట్టణానికి చెందిన వారు. కోయంబత్తూరు న్యాయకళాశాలలో ఆయన ఐదేళ్ల లాకోర్సు చదివారు. ఆయన తండ్రి కోయంబత్తూరులోనే పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా పనిచేసారు. సీనియర్ న్యాయవాది కెకెవేణుగోపాల్‌వద్ద 1990 నుంచి 95 వరకూ జూనియర్‌గా పని చేసారు.

## 26నుంచి గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



**తిరుపతి,మే19 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్స వాలు ఈ నెల 26 నుంచి జూన్ 3వ తేదీ వరకువైభవంగా జరగనున్నాయి. మే 25 సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్స వాలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా ప్రతిరోజు ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు అలాగే రాత్రి 7నుంచి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయి. 26న ధ్వజారోహణం, పెద్దశేష వాహనం, 27న చిన్నశేషవాహనం, హంస వాహనం, 28న సింహ వాహనం,ముత్యపుపందిరి వాహనం, 29న కల్ప వృక్షవాహనం, సర్వభూపాల వాహనం, 30న మోహిని అవతారం, గరుడవాహనం, 31న హనుమంతవాహనం, గజ వాహనం, జూన్ 1న సూర్యప్రభవాహనం, చంద్ర ప్రభవాహనం, 2న రథోత్స వం, అశ్వవాహనం, 3న చక్రస్నానం, ధ్వజారోహణంతో వార్షిక బ్రహ్మో త్స వాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమా చార్య ప్రాజెక్ట్ , దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆధ్యాత్మిక , భక్తి సంగీత , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# ఎంపి అవినాష్ తల్లికి కర్నూల్లో చికిత్స

## సిబిఐ విచారణ విషయంతో అందరి దృష్టి అతనివైపే!

**కర్నూలు, మే 19, ప్రభాతవార్త :** కడప ఎంపీ అవినాష్ రెడ్డి తల్లి లక్ష్మమ్మకు కర్నూలు నగరంలో వైద్యం అందిస్తున్నారు. గుండె నొప్పితో బాధపడుతున్న ఆమెను కర్నూలు నగరంలోని విశ్వ భారతి ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ వైద్యం అందించాక ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఎంపీ అవినాష్ రెడ్డి అన్న పేరు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ ఉన్న విషయం తెలిసిందే. ఏపీ సీఎం వైయస్ జగన్ చిన్నాన్న వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డి ఉన్నాడన్న అభియోగాలకు సిబిఐ బలం చేకూర్చుతోంది. ఈ నేపథ్యంలో అవినాష్ ను సిబిఐ వరుసగా విచ్చేరిస్తోంది. తాజాగా ఆయన విచారణకు హాజరు కావలసి ఉండగా తన తల్లికి ఆరోగ్యం బాగోలేదని సిబిఐకి లేఖ రాసి విచారణకు గైర్హాజరయ్యారు. ఈ విషయంపై అటు సిబిఐ అధికారులు ఇటు మీడియా తీవ్రంగా స్పందించింది. ఆయన విచారణను తప్పించుకునేందుకు ఇలాంటి కారణం చూపుతున్నాడటూ అనుమానించారు. ఆ మేరకు హైదరాబాద్ నుంచి బయలుదేరిన అవినాష్ వాహనాలను సిబీఐ అధికారులు, మీడియా ప్రతినిధులు వెంబడించారు. ఒక దశలో అవినాష్ అనుచరులు మీడియా వాహనాలపై దాడి చేసి

### లక్ష్మమ్మ ఆరోగ్యం నిలకడగా ఉందంటున్న విశ్వభారతి వైద్యులు

వాహనాలకు నష్టం కలిగించడంతో, పాటు మీడియా ప్రతినిధులను దుర్భాషలాడుతూ దాడి చేశారు. ఈ క్రమంలో ఆయన తల్లి అనారోగ్య విషయం చాలా ఆసక్తికరంగా మారింది. ఆయన తల్లి లక్ష్మమ్మ పులివెందులలో ఉన్నారు. ఆమెకు ఉదయం చాతీలో నొప్పి వచ్చింది. వెంటనే పులివెందులలోని దినేష్ ఆసుపత్రికి ఆమెను తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం సూపర్ స్పెషాలిటీకి తరలించాలని సూచించారు. అయితే కడప జిల్లాలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ లేని కారణంగా ఆమెను హైదరాబాద్ తరలించాలని నిర్ణయించుకున్నారు. ఆ మేరకు అంబులెన్స్ లో ఆమెను తరలించే ప్రయత్నం ప్రారంభించారు. అదే క్రమంలో హైదరాబాద్ నుంచి అవినాష్ రెడ్డి పులివెందులకు బయలుదేరారు. ఆయన తల్లి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు కనుక్కుంటున్న అవినాష్ వైద్యుల సూచనలతో పులివెందుల నుంచి అంబులెన్స్ లో ఆమెను హైదరాబాద్ వైపు తీసుకురావాలని సూచించారు. అయితే తల్లి హైదరాబాద్ చేరుకునే వరకు ఓర్చుకోలేని ఆయన అంబులెన్స్ కు ఎదురు వెళ్లి మరింత త్వరగా ఆమె హైదరాబాద్ తీసుకురావాలని ప్రయత్నించాడు. అయితే అంబులెన్స్ లో ఉన్న వైద్యులు ఆమె పరిస్థితి దిగజారుతోందని చెప్పడంతో అప్పటికప్పుడు ఆమెను కర్నూలు నగరంలోని విశ్వభారతి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు అమ్మకు హుటాహుటిన వైద్యం అందించారు. అదే సమయానికి అవినాష్ కూడా ఆస్పత్రికి చేరుకొని వైద్యులతో సంప్రదింపులు జరిపి అక్కడే ఉన్నారు. కర్నూలు నగర శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్ తో పాటు ఇతర వైసీపీ నాయకులు హాస్పిటల్ వద్దకు చేరుకొని అవినాష్తో పాటు అక్కడే ఉన్నారు. సాయంత్రానికి లక్ష్మమ్మ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు చెప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాగా ఆమె ఎన్ని రోజులు ఆస్పత్రిలో వైద్య పర్యవేక్షణలో ఉండాలని విషయం ఇంకా చెప్పలేదు. ఇది ఇలా ఉండగా సిబిఐ అధికారులు అవినాష్ను ఫాలో చేసి కర్నూలు ఆసుపత్రి వద్ద నుండి వెలు జరిగినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా అవినాష్ సిపిఐ విచారణ పై తీవ్ర ఆసక్తి నెలకొంది.



## జాతర తొలి శుక్రవారం తాతయ్యగుంట గంగమ్మకు మంత్రి రోజా సారె

**తిరుపతి,మే 19ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ జిల్లాల్లోనే అత్యంత ప్రాధాన్యత ఉన్న, తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి చెల్లెలుగా భక్తులను కరుణిస్తున్న తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర ముగిసిన తొలిశుక్రవారం ఉదయం రాష్ట్ర మంత్రి ఆర్కె రోజా సారెను సమర్పించారు. తిరుపతి ప్రజలనేగాక తెలుగురాష్ట్రాల్లో ఉన్న ప్రజలు,భక్తులను గంగమ్మతల్లి చల్లంగా చూడాలని వేడుకున్నారు. తన కుటుంబసభ్యులతో కలసి పసుపు,కుంకుమ, పూలు,పళ్ళు, రవికె, పట్టుచీరల సారెను భక్తిశ్రద్ధలతో తీసుకువచ్చి ఆలయంలో అందజేశారు. ఆలయంలోనికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గంగమ్మ ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఆలయ ఇఒ మునికృష్ణయ్య అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బర్డ్ట్రస్ట్కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,మే 19ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్టులలో బర్డ్ఆస్పత్రి ట్రస్ట్కు దాత విరాళాలందించారు. ఒరిస్సాకు చెందిన శివం కాండేవ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శుక్రవారం 10లక్షలు రూపాయలు డిడిని ఆ సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర టిటిడి పరిపాలన భవనంలో ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బర్డ్ ప్రత్యేక అధికారి డాక్టర్ రెడ్డప్పరెడ్డి పాల్గొన్నారు.



# అశేష జనవాహిని మధ్య సాగుతున్న లోకేశ్ యువగళం పాదయాత్ర

## లోకేశ్కు స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్రెడ్డి

## టంగుటూరు శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన లోకేశ్

**బనగానపల్లెరూరల్,మే19,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర నంద్యాల నియోజకవర్గం నుండి బనగానపల్లె నియోజకవర్గంలోకి శుక్రవారం చేరుకున్నారు.బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోని టంగుటూరు గ్రామ శివార్లలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం యువగళం పాదయాత్రను రాయపాడు విడిది కేంద్రం నుండి బనగానపల్లె నియోజకవర్గంలోని బనగానపల్లె మండల సరిహద్దు ప్రాంతమైన టంగుటూరు గ్రామం నుండి సాయంత్రం 4గంటలకు ప్రారంభమైంది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున టీడీపీ శ్రేణులతో కలిసి ఘనస్వాగతం పలికారు.అనంతరం పాదయా త్రను ప్రారంభించారు.టంగుటూరు గ్రామానికి చేరుకోగానే నారా లోకేశ్కు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.అదే విధంగా నారా లోకేశ్ను చూసేందుకు భారీగా రోడ్ల పైకి మహిళలు,వృద్దులు,యువత పెద్దఎత్తున తరలివచ్చారు.ఇందులో భాగంగానే వారి సమస్యలను నారా లోకేశ్ దృష్టికి తీసుకువెళ్లారు.విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామ ప్రజలు నారా లోకేశ్కు విన్నవించుకున్నారు.ఈ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి నిత్యవసర వస్తువుల ధరలు,విద్యుత్ చార్జీలు,వంటగ్యాస్,నూనె వంటి వస్తువుల ధరలు ఆకాశన్నంటాయన్నారు.దీంతో సామాన్య ప్రజలు బతకడం చాలా కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ జగన్ అసమర్థన పాలనలో పన్నుల భారాన్ని,ప్రభుత్వ విధానాల గురించి అక్కడి ప్రజలకు నారా లోకేశ్ వివరించారు.అనంతరం రైతులతో సమావేశాన్ని నిర్వహించి మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు అవసరమయ్యే విత్తనాలు,ఎరువులు మరియు సేంద్రియ ఎరువుల వంటి వాటి ధరలను తగ్గిస్తామని హామీ ఇచ్చారు.అదే విధంగా అప్పలాపురం గ్రామంలో వడ్డెర సామాజిక వర్గంవారు యువనేత నారా లోకేశ్ను కలిసి వారి సమస్యలను విన్నవించుకున్నారు.ఏపీలో దాదాపు 40లక్షల మంది వడ్డెర కులస్తులు ఉన్నారన్నారు.గనులు,భవన నిర్మాణం రంగంలో కార్మికులుగా,ట్యాంకులు,బావులు,ఆనకట్టలు,రైల్వే వంతెనలు,వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నమన్నారు.1970 వరకు వడ్డెరులు ఎస్టీలుగా ఉండేవారని అన్నారు.ఆ తరువాత ఈ వడ్డెర సామాజిక వర్గాన్ని బీసీ ఏ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు.అనంతరామన్ కమిషన్ వడ్డెర విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలనే నివేదిక ఇస్తే దాన్ని ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్థికంగా,సామాజికంగా వెనుకబడిన వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వారు కోరారు.వడ్డెర విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలన్నారు.వడ్డెరులకు ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలన్నారు.45 సంవత్సరాలు దాటిన వడ్డెరులకు పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు.ఈ సందర్భంగా యువనేత నారా లోకేశ్ స్పందిస్తూ రాష్ట్రంలో జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చాక వడ్డెరులతోపాటు బీసీలకు కూడా తీరని ద్రోహం చేశారన్నారు.బీసీలకు చెందాల్సిన రూ.75,760కోట్ల సబ్ప్లాన్ నిధులను జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు.గత ప్రభుత్వంలో అమలుచేసిన సంక్షేమ పథకాలను జగన్ అధికారంలోకి వచ్చాక ఈ పథకాలన్ని కనుమరుగయ్యాయన్నారు.గత టీడీపీ ప్రభుత్వంలో ఆదరణ పథకం కింద రూ.964కోట్ల విలువైన పనిముట్లను 90శాతం సబ్సిడీ పై బీసీలకు అందించిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు.అదే విధంగా 2018 సంవత్సరంలో మొట్టమొదటిసారిగా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.147కోట్లను వడ్డెర సామాజిక వర్గానికి కేటాయించడం జరిగిందన్నారు.ఈ వైసీపీ ప్రభుత్వం ఎటువంటి నిధులు ఇవ్వకుండా కార్పొరేషన్లను కూడా నిర్వీర్యం చేసిందన్నారు.టీడీపీ అధికారంలోకి వచ్చాక సత్యపాల్ కమిటీ ఆధారంగా వడ్డెరులకు న్యాయం చేస్తామని నారా లోకేశ్ భరోసా కల్పించారు.అదే విధంగా వడ్డెరులకు చంద్రన్న బీమా పథకాన్ని కూడా వారికి అమలు చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం కైప గ్రామానికి చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన విడిది కేంద్రానికి చేరుకుని శుక్రవారం పాదయాత్ర ముగించారు.శనివారం బనగానపల్లె పట్టణానికి పాదయాత్ర చేరుకోనున్నది అక్కడ బహిరంగ సభలో ప్రసంగించనున్నారని బనగానపల్లె నియోజకవర్గ పార్టీ ప్రచార కార్యదర్శి మురళీధర్రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్రెడ్డి,బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి,బీసీ రామనాథరెడ్డి,మాజీ ఎమ్మెల్యే తనయుడు బీసీ మనోహర్రెడ్డి,ఐ.వి.పక్కీర్రెడ్డి,కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి,నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి,అంబాల రామకృష్ణారెడ్డి,పి.వి.కుమార్రెడ్డి,టంగుటూరు శీనయ్య,రాయలసీమ సలాం,మౌలీశ్వరరెడ్డి,సంగు శంకేశ్వరరెడ్డి,మీరాపురం బత్తుల నారాయణరెడ్డి,వెంకటాపురం అమర్నాథ్రెడ్డి,వెల్కం ఫోటోస్టూడియో అల్తాఫ్,టిప్టాప్ కలాం,కొణిదేల పుల్లారెడ్డి,ఎర్రబోలు పవన్కుమార్రెడ్డి,నాగేంద్రారెడ్డి,టీడీపీ పట్టణ అధ్యక్షులు ఖాసీంబాబు,నుశి విష్ణువర్ధన్రెడ్డి,బొబ్బల రామమద్దిలేటిరెడ్డి,కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి,పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి,మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్రెడ్డి,గుళ్లదుర్తి హరి,శ్రీను,పట్టణ ఉపసర్పంచ్ బురాహనుద్దీన్,స్టోర్ ఖాసీం,మెకానిక్ సుభాన్,కార్పెంటర్ షబ్బీర్,ఖాదర్ బాషా,వెంకటాపురం గడ్డం నాగేశ్వరరెడ్డి,ఎర్రగుడి దొనపాటి భాస్కర్రెడ్డి,పసుపల షేక్షా,కొంగని శ్రీధర్,కొంగని విజయ్,సుధాకర్,సుబ్రహ్మణ్యం,మీరాపురం ఆర్సి నాగిరెడ్డి,బీసీ అభిమానులు,టీడీపీ నాయకులు,కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## నల్లధనాన్ని అరికట్టే చర్యలకు వైఎస్సార్సీ సంపూర్ణంగా మద్దతు

**విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త** నల్ల ధనాన్ని అరికట్టే చర యలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తుంది. అందులో భాగంగానే 2000 నోట్లును రద్దు చేయాలన్న ఆర్బీఐ నిర్ణయిన్ని స్వాగతిస్తున్నాం అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పార్లమెంటరీ పార్టీ లీడర్ విజయసాయిరెడ్డి ట్విట్టర్లో తెలిపారు.

## అభివృద్ధిలో నాది ముందు చూపు... దోచుకోవడంలో జగన్ ది పక్క చూపు

### టిడిపి అధినేత చంద్రబాబు

**శృంగవరపుకోట, మే19 (ప్రభాత వార్త) :** అభివృద్ధిలో నాది ముందు చూపు, దోచుకోవడంలో జగన్ ది దొంగచూపు అని టీడీపీ పార్టీ అధినేత చంద్రబాబు తెలిపారు. ఎస్.కోటలో చంద్రబాబు రెండు రోజులు పర్యటనలో భాగంగా శుక్రవారం శిరికి గ్రిన్ సిటీలో దాసరి కులస్తులతో చంద్రబాబు ప్రత్యేకంగా ముఖాముఃఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా పలువురు దాసరి కుల సంఘాల నేతలు దాసరి కులం వెనుకబాటుతనం గురించి, అన్ని కులాలు కంటే దాసరి కులం జీవనవిధానం, ఎస్సీ, ఎస్టీలుతో సమానమైన మాకు తగు రిజర్వేషన్లు కల్పించాలని, ప్రస్తుతం ఉన్న బీసీఏ నుంచి ఎస్టీ జాబితాలోకి చేర్చాలని, దాసరి కులస్తులను అన్ని రంగాల్లో ప్రత్యేక స్థానం కల్పించాలని అందుకు మీవంతు కృషి చేయాలని చంద్రబాబును కోరారు. అనంతరం టీడీపీ అధినేత చంద్రబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని అధికారంలోకి వచ్చిన వెంటనే ముందుగా దాసరి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక కృషి చేస్తానని అందుకు పార్లమెంటు ఆమోదం పొందేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో దాసరి కులస్తులు ఎన్నో ఏళ్లుగా వెనుక బాటుతనానికి గురై విద్య, ఉద్యోగ, ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని వారిని ఆదుకోవడం కర్తవ్యంగా బావిస్తున్నానని అధికారంలోకి రాగానే దాసరి కులస్తులకు న్యాయం చేస్తానన్నారు. ప్రస్తుతం జగన్రెడ్డి పరిపాలనలో సంక్షేమం దారితప్పిందని ఎక్కడ చూసినా అవినీతి, అరాచక, భూకబ్జాలకు పాల్పుడుతున్నారని తెలిపారు. యువతకు ఉద్యోగవకాశాలు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. మద్యపాన నిషేధం అటుకెక్కిందని, ఇసుక దోపిడీ ఇలా అన్ని రకాలుగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రాజ్యమేలుతుందని ఆరోపించారు. కొత్తవలసలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు భూములు కేటాయించానని, పతాంజలి సంస్థ ఏర్పాటుకు కూడా భూములు కేటాయించానని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని రద్దు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. బొడ్డవరలో జిందాల్ పరిశ్రమ రాకుండా అడ్డుపడ్డారన్నారు. ఖాళీగా ఎక్కడ భూములు కనపడితే అక్కడ జగన్ రెడ్డి కన్ను పడుతుందని, దోచుకోవడం, దాచుకోవడమే ఆయనకు తెలుసునన్నారు. ఈరోజు టీడీపీ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తుంటే జన సందోహం చూసి జగన్ రెడ్డికి నిద్ర పట్టడంలేదన్నారు. లోకేష్ బాబు పాదయాత్రతో జగన్ రెడ్డికి ముచ్చెమటలు పడుతున్నాయన్నారు. గడచిన నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేశారని ధనార్జనే ధ్యేయంగా జగన్ రెడ్డి పరిపాలన సాగించారని ఆరోపించారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం ఒక్క టీడీపీతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అందుకు మీ అందరి ఆశ్వీర్వాదం కావాలని చంద్రబాబు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ నేతలు, దాసరి కుల సంఘాల నేతలు, కుటుంబం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రాజస్థాన్ నుంచి హైదరాబాద్కు ఓపియం స్మగ్లింగ్

## టాస్క్ఫోర్స్కు చిక్కిన ఇద్దరు స్మగ్లర్లు

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** వేల కిలోమీటర్ల దూరంలో పాకిస్థాన్కు సరిహద్దులో వున్న రాజస్థాన్ నుంచి హైదరాబాద్కు ఓపియం స్మగ్లింగ్ అవుతున్న ఘటన ఇది. రాజస్థాన్లో కొందరు స్మగ్లర్లు దర్జాగా ఓపియం పంట (గసగసాల పంట)ను సాగుచేస్తూ దానిని దేశ వ్యాప్తంగా అనేకచోట్ల పంపిణీ చేస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నారు. ఈ క్రమంలో రాజస్థాన్ నుంచి హైదరాబాద్కు బతుకుదెరువు కోసం వచ్చిన ఇద్దరు రాజస్తానీయలు ఓపియం స్మగ్లింగ్ చేస్తూ టాస్క్ఫోర్స్ పోలీసులకు దొరికిపోయారు. పట్టుబడ్డ ఇద్దరిలో ఒకతను స్మగ్లర్ కాగా మరొకతను వినియోగదారుడు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి రెండున్నర లక్షల రూపాయల విలువ చేసే 1400 గ్రాముల నాణ్యమైన ఓపియంను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి మీడియాకు వెల్లడించారు. రాజస్థాన్కు చెందిన హనుమాన్ రాంశివార్లలోని కుత్బుల్లాపూర్కు కొంతకాలం వలసవచ్చి దినసరి కూలీగా పనిచేయసాగాడు. కాగా నగరంలోని తిరుమల్గిరిలో దినసరి కూలీగా వుంటున్న చున్నీలాల్ కూడా రాజస్థాన్ వాసి. వీరిద్దరు జీడిమెట్లలోని ఓ దేవాలయానికి తరచుగా వెళ్లే సమయంలో ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడింది. అయితే ఇందులో హనుమాన్ రాం తాను పనిచేసే చోట తగినంత వేతనం లభించక పోవడంతో కుటుంబ పోషణ భారంగా మారి ఓపియం స్మగ్లర్గా మారాడు. ఇదే సమయంలో చు న్నీలాల్ కూడా కుటుంబ పోషణకు దారితప్పాడు. తన అవసరాల కోసం హనుమాన్ రాం రాజస్తాన్లోని పిట్కాశ్మీ అనే ప్రాంతం నుంచి కిల్లు అనే బడా స్మగ్లర్ నుంచి ఓపియం కొనసాగాడు. కిల్లు తానుండే ప్రాంతంలోనే ఓపియం సాగుచేస్తూ తనకు నమ్మకంగా వుండే వారికి తక్కువ ధరకు అమ్ముతుంటాడు. కొన్ని రోజుల క్రితం హనుమాన్ రాం పిట్కాశ్మీకి వెళ్లి కిల్లును కలిసి 1400 గ్రాముల ఓపియంను లక్షా 18 వేల రూపాయలకు కొన్నాడు. అనంతరం దానిని భద్రంగా బస్సులో హైదరాబాద్కు తీసుకువచ్చాడు. అనంతరం ఇందులో 360 గ్రాముల ఓపియంను హైదరాబాద్లోని తన స్నేహితుడు చున్నీలాల్కు విక్రయించి మిగతా దానిని తన వద్ద వుంచుకున్నాడు. ఈ సరుకును నగరంలోని గౌలిగూడ వద్దకు తీసుకువచ్చి మరో వ్యక్తికి అమ్మేందుకు యత్నించసాగాడు. దీనిపై పక్కాగా సమాచారం అందుకున్న తూర్పు మండల టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంతోష్కుమార్తోపాటు అఫ్జల్గంజ్ పోలీసులు దాడిచేసి హనుమాన్ రాంను అరెస్టు చేసి అతని వద్ద వున్న 1040 గ్రాముల ఓపియంను జప్తు చేశారు.

దీని తరువాత అతనిచ్చిన సమాచారం ఆధారంగా చున్నీలాల్ను కూడా అరెస్టు చేసి అతని వద్ద వున్న 360 గ్రాముల ఓపియంను కూడా స్వాధీనం చేసుకు న్నారు. కాగా ఇద్దరు నిందితులను, 1400 గ్రాముల ఓపియంను తదుపరి విచారణ నిమిత్తం అఫ్జల్గంజ్ పోలీసులకు అప్పగించారు. కాగా ఈ కేసులో ఓపియంను వీరికి అందజేసిన రాజస్థాన్కు చెందిన కిల్లు కోసం గాలిస్తున్నారు.

## పేద, సన్నకారు రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ

### మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** జిఓ.111 పరిధిలో ఉన్న పేద, సన్నకారు రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి అన్నారు. జిఓ పరిధిలో ఉన్న 80శాతం భూములు ఇప్పటికే రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్, వ్యాపారులు అధికారులు, అనధికారికంగా తక్కువ ధరకు సొంత చేసుకున్నారు. ఎఫ్టిఎల్ పరిధిలో టిఆర్ఎస్ పార్టీ మంత్రులు, మాజీ మంత్రులు, పార్టీ నాయకులు ఫాంహౌజ్లు నిర్మించుకున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తరతరాలుగా వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు మేలు చేయకుండా రైతులు తమ భూములను తెగనమ్ముకునే వరకు జిఓ నెంబరు.111ను అడ్డం పెట్టుకుని ధనవంతులకు, రాజకీయ నాయకులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అండగా నిలిచిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళి కలతో 111 జిఓను సంపూర్ణంగా ఎత్తేసిందన్నారు.

## ఎల్బినగర్ జంక్షన్కు శ్రీకాంతచారి జంక్షన్గా నామకరణం

### జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీలో 11 అంశాలకు ఆమోదం

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** ఎల్బినగర్ జంక్షన్కు తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతచారి జంక్షన్గా రాష్ట్ర ప్రభుత్వం నామకరణం చేసింది. దీనికి సంబంధించి జిహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ శుక్రవారంనాడు ఆమోదం తెలిపింది. గతంలో స్టాండింగ్ కమిటీ పంపిన ప్రతిపాదనలకు అనుకూలంగా మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ ఏప్రిల్ 4వ తేదిన ఉత్తర్వులు జారీ చేసిన ఉత్తర్వులను కమిటీ ప్రస్తావించింది. శుక్రవారం మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 11 అంశాలు స్టాండింగ్ కమిటీ సభ్యులు ఆమోదం చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ లోకేష్కుమార్, స్టాండింగ్ కమిటీ సభ్యులు శాంతి సాయిజెన్ శేఖర్, సయ్యద్ మిన్హాజుద్దీన్, సయ్యద్ సోహెల్ ఖాద్రీ, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, మహ్మద్ అబ్దుల్ ముక్తాదర్,మాజీద్ హుస్సేన్, వనం సంగీతయాదవ్, పండాల సతీష్బాబు, రాజ్ జితేంద్ర, మహేశ్వరి, అధికారులు అదనపు కమిషనర్లు ప్రియాంకఆలా, ఇఎస్ఐ జియాఉద్దిన్, సిసిపి దేవేందర్రెడ్డి, సిఈ దేవానంద్, అదనపు కమిషనర్ విజయలక్ష్మి, జయరాజ్ కెనడీ, జోనల్ కమిషనర్లు మమత, పంకజ, రవికిరణ్, శంకరయ్య, శ్రీనివాస్రెడ్డి, సామ్రాట్ అశోక్, హౌజింగ్ ఓఎస్డి సురేష్, చీఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్రెడ్డి, చీఫ్ ఎంటమాలజిస్టు రాంబాబులు పాల్గొన్నారు. రోడ్నెంబరు.92 జుబ్లిహిల్స్ నుంచి రోడ్ నెంబరు. 12 బంజారాహిల్స్ వరకు ఆర్డిపి కింద 18 లీటర్ల లింక్ రోడ్డు వెడల్పుకు మాస్టర్ ప్లాన్లో చేర్చుట, ప్రభుత్వ ఆమోదంనకు సిఫార్సుతో పాటు 15 ఆస్తుల సేకరణ కమిటీ ఆమోదం. ఎస్ఆర్డిపి ద్వారా నిర్మించిన ఎల్బినగర్ ఆర్హెచ్ఎస్ ఫ్లైఓవర్కు మాల్ మైసమ్మ ఫ్లైఓవర్గా నామకరణం చేసేందుకు మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ ద్వారా 4.4.2023న ప్రభుత్వం ఉత్తర్వు 53ను జారీచేసినందుకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. రంగారెడ్డి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం గ్రామం పెరికి చెరువు వద్ద డ్రైనేజీ డైవర్షన్ను రూ.3కోట్ల వ్యయంతో నిర్మించేందుకు పరిపాలన ఆమోదంతో పాటు టెండర్ అనుమతికి కమిటీ ఆమోదం.

## అసాధ్యాలను సుసాధ్యం చేయడం.. కెసిఆర్కే సాధ్యం

### నూతన సచివాలయాన్ని సందర్శించిన ఎంపి విజయేంద్రప్రసాద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 19:** అతి తక్కువ సమయంలో ఇంత గొప్ప సచివాలయాన్ని నిర్మించడం అద్భుతమని రాజ్యసభ సభ్యుడు, ప్రసిద్ధ సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కొత్త సచివాలయాన్ని ఆయన సందర్శించారు. వారసత్వం, సాంస్కృతిర వైభవం.ఆధునికతల కలబోతకు నిలువెత్తు నిదర్శనంగా సచివాలయం ఉందని ప్రశంసించారు. ఆయన పట్టుదల,అకుంఠిత దీక్షతో అద్భుతమైన దేవాలయాలను,ప్రజా నిర్మాణాలను కెసిఆర్ చేస్తున్నారన్నారు. మనుషులు రుషులవుతారనే నానుడిని... ముఖ్యమంత్రి నిజం చేస్తున్నారని విజయేంద్రప్రసాద్ కొనియాడారు. తన కలంతో ప్రపంచం మెచ్చిన బాహుబలి,ఆర్ఆర్ఆర్ వంటి పాన్ వరల్డ్ సినిమాలను అందించిన విజయేంద్ర ప్రసాద్... కెసిఆర్ నాయకత్వంపై హర్షం వ్యక్తం చేశారు. పది నెలల సమయంలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహ నిర్మాణం. ప్రజా సచివాలయాన్ని నిర్మించడం చాలా గొప్ప విషయమన్నారు.

## ఈటల, రాజగోపాల్రెడ్డి బిజెపి మతతత్వ విధానాలతో రాజీ పడుతున్నారా? తేల్చి చెప్పాలి

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** బిజెపిలోనే కొనసాగతామంటున్న ఈటల రాజేందర్, కోమటి రాజగోపాల్రెడ్డి బిజెపి అనుసరిస్తున్న మతతత్వ విధానాలతో రాజీపడుతున్నారా అన్న విషయాలను తేల్చి చెప్పాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. తాము తప్పనిసరి పరిస్థితుల్లో, అప్పట్లో బిజెపిలో చేరినా వారి రాజకీయ నేపథ్యం, సిద్ధాంతాలు నేడు బిజెపి అనుసరిస్తున్న విధానాలకు పూర్తిగా భిన్నమైనవి కావా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ముస్లింలకు అమలులో ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దుచేస్తామని చేవెళ్ల సభలోన అమిత్ షా చేసిననప్రకటన మీకు సమ్మతమేనా అంటూప్రశ్నించారు.

హిందువుల ఐక్యత పేరుతో విషం చిమ్మే ప్రసంగాలు, సమాజంలో చిచ్చుపెట్టే పోకడలతో మీరు భాగస్వామయం కావాలను కుంటున్నారా అంటూ ప్రశ్నించారు. దేశంలో మోడి, రాష్ట్రంలో కెసిఆర్ అనుసరిస్తున్న విధానాలు ఏ పార్టీ దేశానికి మేలు చేకూరుస్తాయో ఆలోచించుకోవాలన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# దేశావ్యాప్తంగా గుర్తింపు పొందింది వాలంటీర్ల వ్యవస్థ :కలెక్టర్ ప్రశాంతి

భీమవరం, మే 19 ప్రభాతవార్త : ఆపదలో ఉన్నవారికి ఆపద మిత్రులుగా, సంక్షేమ కార్యక్రమాలు అందించే సంక్షేమ సారధులుగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన వాలంటీర్ల వ్యవస్థ అని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు శుక్రవారం భీమవరంలోని త్యాగరాజు భవన్ లో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వాలంటీర్లు సేవలు వెలకట్టలేనివి అని, వాలంటీర్లు సంక్షేమ సేవకులని కలెక్టరు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తు న్నారని ఆమె అన్నారు.వాలంటీర్ల గౌరవించే కార్యక్రమం వరుసగా మూడో ఏడాది నిర్వహిస్తున్న వాలంటీర్లకు వందనం సన్మాన కార్యక్రమ నిర్వహణ లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని, వారి సేవలు వెల కట్టలేనివని అన్నారు. వాలంటీర్లు అంటే సంక్షేమ సారదులని , కరోనా సమయంలో కూడా ప్రజలకు ఎంతో విశేష సేవలు చేశారని తెలిపారు. అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల ముంగిటకు తీసుకెళ్తున్న వాలంటీర్లు నిజమైన సంక్షేమ సేవకులు అని ఆమె అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన అవ్వా తాతలకు, అర్హులైన ఇతరులకు వారి ఇళ్ళ ముంగిటకు వెళ్లి పెన్షన్ అందిస్తున్నారని అన్నారు. వాలంటీర్ల సేవలకు గుర్తింపుగా సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర లుగా వారిని సత్కరించడం, నగదు ప్రోత్సాహకాలు అందించడం జరుగుతోందని అన్నారు. కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకు తీసుకెళ్తున్న వాలంటీర్లకు నిజమైన సేవకులు అని ఆమె అన్నారు. ఇప్పుడు పురస్కారం పొందలేని వాలంటీర్లు పోటీ పడి ఉత్తమ సేవలు అందించి వచ్చే సంవత్సరం పురస్కారం అందుకునేలా కృషి చేయాలని తెలిపారు. వాలంటీర్లు తమకు కేటాయించిన 50 ఇళ్లలోని వారందరూ చదువుకునే విధంగా ప్రోత్సహించాలని ,18 సంవత్సరాల లోపు వారు ఏవరూ కూడా బడి బయట ఉండకుండా చూడాలని కలెక్టరు సూచించారు . అదేవిధంగా బాల్యవివాహాలు జరగకుండా వారికి అవగాహన కల్పించాలని కలెక్టరు అన్నారు. ఆరోగ్యం విషయంలో కూడా మీ 50 మంది కుటుంబాలు ఫ్యామిలీ డాక్టర్ మీ గ్రామానికి వచ్చినప్పుడు వారందరికీ ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే



వారందరినీ పరీక్షలు చేయించాలని కలెక్టర్ అన్నారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా 8370 మంది సేవా మిత్రలు, 128 మంది సేవా రత్నలు 35 మంది సేవ వజ్రాలు ఎంపిక చేయడం జరిగిందని వీరికి ఆయా నియోజకవర్గ స్థాయిలో సన్మానించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా మొత్తం జిల్లా మొత్తం మీద 8,533 మంది కి 8 కోట్ల 73 లక్షల 10 వేల రూపాయలు వారికి ప్రోత్సాహంగా అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి తెలిపారు.

## మినీ మహానాడు ఏర్పాట్లు పరిశీలిస్తున్న నిమ్మల



భీమవరం మే 19 ప్రభాతవార్త :తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావుగారి శత జయంతి ఉత్సవాలలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా, ఉండి నియోజకవర్గం, కాళ్ళ మండలం, జువ్వలపాలెం రోడ్ పెదఅమిరం గ్రామం లిబర్టీ కంపెనీ ఎదురుగా ఈనెల 22 తేది సోమవారం సాయంత్రం 4గంటలకు మినీ మహానాడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలసభ నిర్వహించనున్నారు. ఈ సభ ఏర్పాట్లను పరిశీలించిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామోహన్,స్థానిక శాసనసభ్యులు మంతెన రామరాజు

## రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని నాశనం చేసిన సీఎం జగన్ : టిడిపి నేత బడేటి విమర్శ



ప్రభాతవార్త-ఏలూరు : రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించిన జగన్మోహన్ రెడ్డి విద్యుత్ రంగాన్ని పూర్తిగా నాశనం చేశారని తెలుగుదేశం పార్టీ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడేటి చంటి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మిగులు విద్యుత్తుతో రాష్ట్రాన్ని అప్పగిస్తే జగన్మోహన్ రెడ్డి ఈ నాలుగేళ్ల పాలనలో ఒక్క యూనిట్ కూడా అదనంగా ఉత్పత్తి చేయకుండా రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టి వేశారని మండిపడ్డారు. జగన్ రెడ్డి లూటీ, అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై 57,188 వేల కోట్ల రూపాయల భారాలు మోపారని బడేటి చంటి ధ్వజమెత్తారు. కేవలం నాలుగేళ్ల పాలనలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలకు కోతల లేని నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ కొనుగోళ్ల అవినీతిపైన, ఒప్పందాల పైన విచారణ సంఘం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలపై పెనుబారం మోపుతూ ఏడుసార్లు పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణం తగ్గించాలని, లేకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని బడేటి చంటి హెచ్చరించారు. తన ఖజానా నింపుకోవడానికి మోటార్లకు మీటర్లు బిగించాలనే నిర్ణయాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ఉపసహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# వాలంటీర్ల సేవలు చారిత్రాత్మకం

**-ప్రజలకు ,ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న వాలంటీర్లు**

**-జిల్లాలో 10,163 సేవామిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురష్కారాల కింద రూ.10 కోట్లు అందజేత**



**ప్రభాతవార్త-ఏలూరు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో ప్రజలకు వాలంటీర్లు అందించే సేవలు చారిత్రాత్మకమని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ కొనియాడారు. ప్రజలకు పారదర్శకంగా సేవలందిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య చక్కటి వారధిగా వాలంటీర్లు నిలుస్తున్నారని పేర్కొన్నారు. శుక్రవారం ఏలూరులోని కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో 6 గురు సేవామిత్ర, 6 గురు సేవా రత్న, 5 గురు సేవా వజ్ర పురస్కారాలు పొందిన వాలంటీర్లకు శాలువా, సర్టిఫికేట్, మెడల్స్ ను కలెక్టర్ వెంకటేష్, జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి చేతుల మీదుగా బహుకరించారు. ఈ సందర్భంగా 2023 సంవత్సరానికి గాను ఏలూరు జిల్లాకు చెందిన 10163 మంది వాలంటీర్లలో సేవా వజ్ర 37 మందికి, సేవా రత్న క్రింద 169 మందికి, సేవా మిత్ర 9957 మందికి కలిపి సుమారు 10 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆయా వాలంటీర్ల ఖాతాలకు ఎన్టిఆర్ జిల్లాలో జరిగిన సభ నుండి బటన్ నొక్కి జమ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ పేదవానికి కష్టం వస్తే వారి కుటుంబ సభ్యుల కన్నా ముందే వాలంటీర్ కు ఫోన్ చేస్తున్నారన్నారు. పేద కుటుంభాలను స్వంత మనుషుల్లా భావిస్తూ అలుపెరగని సేవలు అందిస్తు ఆ కుటుంబాలతో వాలంటీర్లు మమేకం అవుతున్నారన్నారు. కోవిడ్ సమయంలో ప్రాణ భయాన్ని కూడా లెక్క చేయకుండా ప్రతి ఇంటికి వెళ్లి సేవలను అందించారని, ఫీవర్ సర్వే లో చురుకుగా పాల్గొన్న వారి సేవలు వేల కట్టలేనివని ఆయన కొనియాడారు. ఆయా గ్రామాల్లో, వార్డులలో వారికీ కేటాయించిన కుటుంభాలను స్వంత కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్నీ అందేలా పని చేసే వాలంటీర్ల సేవలు చారిత్రాత్మకం అని అన్నారు. జిల్లాలో సుమారు 20 లక్షల మంది ప్రజల సమస్యలను ఒకొక్కటిగా తెలుసుకోవడం ఎంతో కష్టమని అయితే ప్రభుత్వానికి కళ్ళు, చెవులు, నోరుగా నిలుస్తూ తమ పరిధిలో కుటుంబాల సమస్యలను సచివాలయాల ద్వారా తమ దృష్టికి తీసుకురావడం జరుగుతున్నదన్నారు. ఇప్పటికే అంకిత భావంతో పనచేస్తున్న వాలంటీర్లు జగనన్నకు చెబుదాం 1902 టోల్ ఫ్రీ నెంబరును ప్రజలకు చేరువు చెయ్యాలన్నారు. ఈ రోజు వాలంటీర్లకు పశంసా ప్రత్రాలు అందించడం కేవలం వారిని మరింత ప్రోత్సహించడానికే అన్నారు. తమ ఫెర్మార్మెన్స్ ఇండికేటర్లను మరింత మెరుగుపరచుకొని సేవా వజ్ర, సేవారత్న,

3వ పేజీలో

# విద్యుత్ వైర్లు తెగి గేదె మృతి



పోలవరం ప్రభాత వార్త 18: విద్యుత్ వైర్లు తెగి గేదె మృతి చెందిన సంఘటన పోలవరం మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం పోలవరం పంచాయతీ కమ్మరిగూడెం గ్రామానికి చెందిన యాదాల యేసు పొలాల్లో గేదెలను మేపుతుండగా గాలికి వైర్లు తెగి గేదెలపై పడ్డాయని యేసు చెబుతున్నాడు. ఒక గేదె తప్పించుకుందని, మరొక గేద తప్పించుకోలేక వైరు మీదే పడి మృతి చెందిందన్నారు. రోజుకి ఉదయం సాయంత్రం 12 లీటర్ల పాలు ఇచ్చే గేదె మృతి చెందడంతో యజమాన దంపతులు ఆవేదనకు గురయ్యారు. ఈ విషయంపై ట్రాన్స్కో అధికారిని వివరణ కోరగా పశు శాఖ వైద్యులు పోస్టుమార్టం చేసిన తర్వాత ఆ నివేదికను ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు

## విద్యార్థులు లక్ష్యం మేర విద్యను అభ్యసించాలి..



భీమవరం, మే 18 ప్రభాతవార్త : విద్యార్థులు లక్ష్యం మేర విద్యను అభ్యసించాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆరుగురు విద్యార్థులను స్థానిక క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు విద్యలో గాని, ఇతర అంశాల్లో గాని ఉన్నత శిఖరాలు అధిరోహించినప్పుడు ఎంతో ఆనందపడతారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య కోసం వేలకోట్ల నిధులను ఖర్చు చేస్తూ విద్యార్థులకు బంగారు భవిష్యత్తును కల్పించే దిశగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, రేవూరి గోగురాజు, పులపర్తి శ్రీనివాస్, గంటా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపురం కాలువకు ముదునూరి కృషితో మోక్షం





ప్రభాతవార్త...నర్సాపురం: 28 లక్షల రూపాయలు నిధులతో ప్రధాన కాలువ పూడికతీత పనులు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు. శుక్రవారం నరసాపురం పట్టణం 29 వ వార్డు మేదర్ల వంతెన వద్ద 28 లక్షల రూపాయల ఓఅండ్ఎం గ్రాంట్ నిధులతో నరసాపురం నుండి మొగల్తూరు వరకు ప్రధాన పంటకాలవ పూడిక తీత పనులను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువ గట్లు రహదారులు, సిల్టు తొలగింపు, గుర్రపు డెక్క తొలగింపు, చెత్త తొలగింపు, పిచ్చి మొక్కలు తొలగింపు లాంటి వివిధ రకాల 35 పనులకు ఈ ఏడాది సుమారు 6కోట్ల 50 లక్షల రూపాయలు ఓఅండ్ఎం గ్రాంట్ నిధులతో ఇరిగేషన్, డ్రైనేజ్ శాఖల నుంచి నిధులు మంజూరు చేసుకున్నామని తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తి చేసుకుని పనులు ప్రారంభించామని తెలిపారు. నరసాపురం నియోజకవర్గంలో అన్ని కెనాల్ లను ఆధునీకరణ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు నీటి ఎద్దడి లేకుండా శివారు ప్రాంతాలకు నీరు పుష్కలంగా అందే విధంగా చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో డెల్టా మోడ్రనైజేషన్ ద్వారా అనేక పనులు చేపట్టడం జరిగిందని ఆయన అకాల మరణంతో పనులు నిలిచిపోయాయని గుర్తుచేశారు. నరసాపురం బస్ స్టాండ్ వద్ద ఉన్న కాలవ నుంచి సీతారామపురం మెయిన్ కర్వర్ట్ వరకు ఎక్కువ పూడిక ఉందని రెండువైపులా పూడిక తీసి ఆధునీకరణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ,మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మొగల్తూరు జడ్పీ తిరుమని బాపూజీ, బర్రి శంకర్, మూసూడి రత్నం, యార్లగడ్డ రవి, ప్రసన్న కుమార్, కావలి నాని,



దొంగ మురళి ,కర్రీ ఏసుబాబు,శరత్, మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు తదితర వివిధ హోదా నాయకులు పాల్గొన్నారు.

# నూకాలమ్మ ఆలయంలో నాల్గవ వార్షికోత్సవం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఇలవేల్పు శ్రీనూకాలమ్మ వారి ఆలయ నాల్గవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. మున్సిపల్ మాజీ చైర్పర్సన్ బంగారు శివలక్ష్మి, ఆలయ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు) - రామలక్ష్మి దంపతులు ఉత్సవాలను ప్రారంభించారు. నూకాలమ్మ వారు విశేషలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి ఆలయానికి కారింగుల రామకృష్ణమూర్తి, శ్రీరామనాగరత్నం దంపతులు, వారి కుటుంబ సభ్యులు సహకరించారు. పీఎ.కృష్ణమూర్తి, సుజాత దంపతులు ద్రవ్య సహాయంతో భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు. మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు రొంగల నాగేశ్వరరావు, పోలుపర్తి రాము, చిట్లూరి సర్వేశ్వరరావు, నూకాంబిక సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు.

# చింతలపూడిలో ఈ నెల 30న మెగా జాబ్ మేళా


జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ఏపీ డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్ డవలప్మెంట్, ట్రయినింగ్ శాఖ ద్వారా నియోజకవర్గ కేంద్రమైన చింతలపూడిలో ఈ నెల 30న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా తెలిపారు. శుక్రవారం జంగారెడ్డిగూడెం క్యాంపు కార్యాలయంలో ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రప్రథమంగా స్కిల్, ఏపీ ఆధ్వర్యంలో చింతలపూడి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 30వ తేది ఉదయం 9 నుంచి ఈ జాబ్ మేళా జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 12 గంటల అనంతరం రెండవ బ్యాచ్కు జాబ్ మేళా జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాతో నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను కొంత వరకైనా తీర్చగలమన్నారు. మెరిట్ ప్రాతిపదికన జరగనున్న ఈ జాబ్ మేళాను నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కోరారు. జిల్లా స్కిల్ దవలప్మెంట్ ఆఫీసర్ ఇ.తమ్మాజీరావు మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది ప్రప్రథమంగా చింతలపూడిలో జాబ్ మేళా సీఎం జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు రెండు వేల మంది నిరుద్యోగ యువతీ,యువకులకు 18 కంపెనీలలో ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. ముత్తూట్ ఫైనాన్స్, వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు నిర్వహించే ఈ జాబ్ మేళాలో వారే నేరుగా ఎంపిక చేసుకోవడానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. ఏడవ తరగి నుంచి పీజీ, ఐటీఐ, డిప్లమో చేసిన వారికి ఉద్యోగావకాశాలు ఉన్నాయన్నారు. నిరుద్యోగ యువత ఉపాధి పొందడానికి వారి నైపుణ్యాన్ని పెంపొందించడానికి రాష్ట్ర స్థాక్ష్మిఇలో ప్రవేశపెట్టిన స్కిల్ యాప్ ద్వారా వివరాలు పొందవచ్చన్నారు. ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గంలో స్కిల్



కాలేజీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. చింతలపూడి ఐటీఐలో 56మంది స్కిల్ యాప్ ద్వారా ఉద్యోగాలు పొందారన్నారు. జిల్లాలో గతంలో నాలుగు చోట్ల జాబ్ మేళాను నిర్వహించామన్నారు. విలేఖర్ల సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి, పట్టణ, మండల వైసీపీ అధ్యక్షుడు పిపిఎన్.చంద్రరావు, వామిశెట్టి హరిబాబు, నాయకులు బత్తిన చిన్న, శ్రీనివాసపురం సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం .....

ఉండి. మే18. ప్రభాతవార్త : బాటసారులు, వాహనదారులు,ప్రజలు ,బ్యాంకు ఖాతాదారులు దాహార్తిని తీర్చడానికి 216 జాతీయ రహదారిని ఆనుకుని రూరల్ బ్యాంకు సహకారంతో మజ్జిగ చలివేంద్రంఏర్పాటు చేయటం అభినందనీయమని వైఎస్ఆర్సిపి ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహారాజు అన్నారు .బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని నరసింహారాజు గురువారం ప్రారంభించారు .ఈ సందర్భంగా నరసింహరాజు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలు దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు.చలివేంద్రాలు రహదారి పొడవునా అక్కడక్కడ ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు రోజురోజుకు వాతావరణం లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .వేసవి ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వేసవిలో చలివేంద్రాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు .ఈ కార్యక్రమంలో రూరల్ బ్యాంక్ అధ్యక్షులు పేరిచర్ల సూర్యనారాయణ రాజు ,త్రిసభ్య కమిటీ సభ్యులు కరిమేరక శివ నాగరాజు ,చిట్టూరి రత్నం రాజు ,వైసిపి జిల్లా కార్యదర్శి బడుగు బాలాజీ ఉండి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ వర్మ



,ఎంపీటీసీల మండల అధ్యక్షులు ఆంజనేయరాజు ,గుల్లుపల్లి అచ్చారా వు,శేషాద్రి శ్రీను, రాయి సతీష్ ,తదితరులు పాల్గొన్నారు .

## ప్రజా సమస్యల పరిష్కారంపై మహానాడులో నిర్ణయించనున్న చంద్రబాబు

ప్రభాతవార్త-ఏలూరు : ఇదేం కర్మ మన రాష్టానికి కార్యక్రమంలో భాగంగా వివిధ డివిజన్ల పాదయాత్రలో ప్రజల నుంచి వచ్చిన సమస్యల వినతి పత్రాలను స్వీకరించి శుక్రవారం బడేటి క్యాంపు కార్యాలయం నుంచి ఏలూరు జిల్లా టీడీపీ కార్యాలయంకు పంపడం జరిగింది. అక్కడ నుంచి ఏలూరు పార్లమెంట్ లో ఉన్న అన్ని నియోజకవర్గల నుంచి వచ్చిన వినతి పత్రాలను టీడీపీ కేంద్ర పార్టీ కార్యాలయనికి పంపించడం జరుగుతుంది. ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారం ఎలా చేయాలనే దానిపై ఈ నెల 27,28న జరగబోయే మహానాడులో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకొని ప్రకటిస్తారని ఏలూరు టీడీపీ ఇంచార్జ్ బడేటి రాధాకృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో చోడే వెంకటరత్నం, నేరుసు గంగరాజు, పెద్దిబోయిన శివప్రసాద్, రెడ్డి నాగరాజు, దాకారపు రాజేశ్వరరావు, మారం అను, వందనాల శ్రీనివాస్, అర్నెపల్లి తిరపతి, మాణిక్యాలరావు, జాలా బాలాజీ మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సరిపల్లికి ఎంపి నిధులు రూ 15 లక్షలు



నరసాపురం రూరల్ ప్రభాతవార్త : సరిపల్లి హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి డ్రైన్ నిర్మాణానికి ఎంపి ల్యాండ్స్ నిధులు నుండి రూ. 15 లక్షలు మంజూరు చేసిన ఎంపి. రఘురామ కృష్ణంరాజు కు కృతజ్ఞతలు – మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు. నరసాపురం మండలం సరిపల్లి గ్రామంలో హిందూ స్మశాన వాటిక నూతన గోడ మరియు బరియల్ గ్రౌండ్ అభివృద్ధి కి రూ. 10 లక్షలు, రామాలయం రోడ్డు లో డ్రైనేజీ నిర్మాణానికి రూ. 5 లక్షలు మొత్తం రూ. 15 లక్షలు ఎంపి రఘురామ కృష్ణంరాజు ఎంపి లాండ్స్ నుండి మంజూరు చేశారని మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు తెలిపారు. గత ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు హయాంలో సరిపల్లి హిందూ బరియల్ గ్రౌండ్ అభివృద్ధికి ఎస్.డి.ఎఫ్. నుండి నిధులు మంజూరు చెయ్యగా వైసిపి ప్రభుత్వం ఆ పనులకు నిలుపుదల చేశారు. స్థానిక గ్రామ ప్రజలు బరియల్ గ్రౌండ్ పరిస్థితిని మాధవ నాయుడు వద్ద ప్రస్తావించగా స్పందించిన మాధవ నాయుడు ఎంపి రఘురామ కృష్ణంరాజు తో మాట్లాడి బరియల్ గ్రౌండ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరగా ఎంపి వెంటనే అభివృద్ధి పనులకు రూ. 15 లక్షలు మంజూరు చేశారు. అధికారులు తక్షణమే స్పందించి నిధులు మంజూరు చేసిన పనులు త్వరితగతిన పూర్తి చెయ్యాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. గ్రామ అభివృద్ధి కి రూ. 15 లక్షలు మంజూరు చేసిన ఎంపి రఘురామ కృష్ణంరాజు కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అర్బన్ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేసిన డీఎంహెచ్ ఓ

.తణుకు – ప్రభాత వార్త :పశ్చిమ గోదావరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు తణుకు పట్టణంలో కొమ్మాయిచెరువు గట్టు అర్బన్ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేసి రికార్డ్స్ ను పరిశీలించి, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిని పి.హెచ్.సి.మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజా నాగ భూషణం ని అడిగి తెలుసుకున్నారు.అనంతరం కొమ్మాయిచెరువు వార్డ్ సచివాలయం ఏరియాలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే పాటించడం ద్వారా ను,మురుగు నీరు పారుదలకు ఆటంకం కలగకుండా డ్రైన్ లలో చెత్త వేయకుండా పరిశుభ్రత పాటించడం ద్వారా మాత్రమే దోమల వ్యాప్తి నిలుపుదల సాధ్యమౌతున్నారు. దోమల నివారణ సామాజిక భాధ్యత గా ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ గుడిమెట్ల వెంకటేశ్వరరావు,ఫైలేరియా యూనిట్ సూపర్వైజర్ కె.సత్యన్నారాయణ,వార్డ్ హెల్త్ సెక్రటరీలు,హెల్త్ అసిస్టెంట్స్, ఆశా కార్యకర్తలు,పి. హెచ్.సి. సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మిక నేత సుందరయ్యకు జోహార్లు






నరసాపురం ప్రభాత వార్త : స్వాతంత్ర సమరయోధుడు బడుగు బలహీన వర్గాలు పీడిత ప్రజానీకం కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి కార్మిక వర్గ నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారు 29 వర్ధంతిని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మీరా గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి బలరాం మాట్లాడుతూ దేశంలో అత్యున్నతమైన ప్రజాదారం కలిగిన కార్మిక వర్గ నాయకులలో సుందరయ్య మొదటి వరుస కలిగి ఉన్నారన్నారు విద్యార్థి దశలోనే స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని కమ్యూనిస్టు సిద్ధాంతం పట్ల ఆకర్షణ కలిగి దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించిన మహోన్నత వ్యక్తి తెలంగాణ నిజాం నవాబు నియంతృత్వ బానిసత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ విముక్తి ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారిని కొనియాడారు సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శిగా ఎమ్మెల్యేగా ఎంపీగా చట్టసభల్లో దేశం రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజల పక్షాన నిలబడి పనిచేసిన వ్యక్తి ఆదర్శవాది మేడారంబర వాది పుచ్చలపల్లి సుందరయ్య నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు అనంతరము సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కవురు పెద్దిరాజు పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు పొన్నాడ రాము పొగాకు నారాయణరావు బూడిద జోగేశ్వరరావు నోముల కొండ మండల కమిటీ సభ్యులు తెలగంశెటీ సత్యనారాయణ జల్లి రామ్మోహన్రావు గుత్తుల రామచంద్రుడు వాటాల ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు

# తణుకు మున్సిపాలిటీ జనసేన గెలుచుకుంటుంది

తణుకు – ప్రభాత వార్త : తణుకు పట్టణంలోని 29వ వార్డు లో తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు ఆధ్వర్యంలో జనంలోకి జనసేన జనం కోసం జనసేన అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ఆశయాలను రాష్ట్ర ప్రజలకు ఆయన చేసిన సేవలను తెలిపారు. విడివాడ మాట్లాడుతూ తణుకు మున్సిపాలిటీలో పాలకవర్గం లేకపోవడం వలన అభివృద్ధి కుంటుపడిందని ఏ వార్డులో చూసిన పారిశుధ్యం లేదని అన్నారు. త్వరలో తణుకు మున్సిపాలిటీలో జనసేన పాలకవర్గం ఏర్పడుతుందని తణుకు నియోజకవర్గంలో జనసేన జెండా ఎగరవేస్తామని రామచంద్ర రావు చెప్పారు. ఈ కార్యక్రమంలో తణుకు టౌన్ జనసేన పార్టీ అధ్యక్షులు కొమిరెడ్డి శ్రీనివాస్ తణుకు టౌన్ యూత్ అధ్యక్షులు గ్రరైతులసీరామ్, తణుకు మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు చిక్కాల వేణు, 29వ వార్డు జనసేన పార్టీ నాయకులు సుంకర ప్రసాదు, కొక్కిరిమెట్టి సత్తిబాబు, ఎల్లమిల్లి సత్యనారాయణ, మండపాక గ్రామం ఎంపి టి సి వేల్పూరి శ్రీనివాస్ , టౌన్ ప్రధాన కార్యదర్శి పంతం నానాజీ, జనసేన పార్టీ జిల్లా సెక్రెటరీ తామరపు నరసింహారావు, కురసాల శ్రీనివాస్, జవ్వాది ప్రసాదు , శివటం శీను వీర మహిళలు కొమ్మిరెడ్డి సూర్య కుమారి ,సునీత పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి గారు... విద్యుత్ తీరు ఘోరాతి ఘోరం

ప్రభాతవార్త పాలకొల్లు :పాలకొల్లు శాసనసభ్యులు డా.నిమ్మల రామానాయుడు వ్రాయునది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లినా, ఏ పట్టణానికి వెళ్లినా అప్రకటిత కరెంటు కోతలతో, 7సార్లు పెరిగిన విద్యుత్ ఛార్జీల భారంతో పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు ఆందోళనతో ఉన్నారు. ఇష్టానుసార కరెంటు కోతలు, 7సార్లు కరెంటు చార్జీల పెంపుకు నిరసనగా పాలకొల్లు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద లాంతరుతో రాత్రినిద్ర చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. 2014–19 వరకు గత ప్రభుత్వ హయాంలో ఇటువంటి కరెంటు కోతలు, విద్యుత్ చార్జీల భారం ప్రజలపై లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన 4 సంవత్సరాలలో ఇంధన చార్జీలు, సర్దుబాటు చార్జీలు అంటూ వినియోగదారుడు పై భారం మోపడం జరిగింది. విద్యుత్ కార్పొరేషన్ ద్వారా 25 వేల కోట్లు అప్పులు, 7సార్లు విద్యుత్తు చార్జీలు పెంచడం ద్వారా వినియోగదారుడుపై 30 వేల కోట్ల భారం మొత్తం కలిపి 55 వేల కోట్ల భారం పేదవాడి నెత్తి మీద పెట్టారు. రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు పేరుతో 29 వేల కోట్ల కుంభకోణానికి శ్రీకారం చుట్టడంతో పాటు భవిష్యత్తులో ముందుగానే అడ్వాన్స్ గా కరెంటు బిల్లులు కట్టే పరిస్థితి వచ్చేలా ఉంది. అప్రకటిత కరెంటు కోతలతో చంటి బిడ్డల తల్లిదండ్రులు పిల్లలను తీసుకుని సబ్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూ కరెంటు ఎప్పుడు వస్తుంది అని నిలదీసే పరిస్థితి ఏర్పడింది. వృద్ధులు, గర్భవతులు, బాలింతలు, పసిపిల్లలు వడగాల్పుల వేడికి తట్టుకోలేక, రాత్రిపూట విద్యుత్తు లేక, ఇంట్లో పడుకుంటే ఉక్కపోతతో, బయట పడుకుంటే దోమలమోతతో అనారోగ్యం పాలవుతున్నారు. ఆక్వా రంగానికి కూడా కరెంటు లేక ఆక్సిజన్ అందక చెరువులు దెబ్బతింటున్నాయి. కరెంటు లేక పరిశ్రమలు మూతపడుతున్నాయి. అందుచేత నాణ్యమైన కరెంటు 24/7 అందించి ప్రజలను ఆదుకోకపోతే, 7 సార్లు పెంచిన కరెంటు చార్జీలను వెంటనే తగ్గించకపోతే పెద్ద ఎత్తున ప్రతి ఇంటి నుండి ఒక లాంతరు, మడత మంచంతో వచ్చి సబ్ స్టేషన్ దగ్గర బస చేసి నిరసన తెలుపుతాము అని మీకు తెలియజేస్తున్నాము. అని ఎం.ఎల్.ఎ నిమ్మల సీఎంకు లేఖ పంపారు.



# సంక్షేమం,అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాం

## డిసిసిబి చైర్మన్, ఉండి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త పివిఎల్ నరసింహారాజు

పాలకోడేరు : ప్రభాతవార్త: పాలకోడేరు మండలం వేంద్ర గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం రెండవ రోజు భాగంగా ఉండి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త పివిఎల్ నరసింహారాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పథకాలు లాంటి మంచి పనుల వల్ల రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా వైయస్సార్సీపీ ప్రభుత్వం మరలా 2024లో 175 కి 175 సీట్లు గెలిచి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పడుతుందని పివిఎల్ నరసింహారాజు దేమ వ్యక్తం చేశారు. అలాగే మీ గ్రామంలో ఏమన్నా సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వాటిని కూడా పరిష్కరిస్తానని ఆయన చెప్పారు. ప్రతి గడపగడపకు తిరుగుతూ అవ్వ తాతలను పలకరిస్తూ మీకు ప్రభుత్వం పథకాలు మీకు అందుతున్నాయని నేరుగా అవ్వ తాతలను మరియు లబ్ధిదారులను ఆయన అడుగుతూ ఈ కార్యక్రమంలో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో పాలకోడేరు మండల పరిషత్ అధ్యక్షులు భూపతి రాజు సత్యనారాయణ రాజు( చంటి రాజు), పాలకోడేరు సహకార బ్యాంకు చైర్మన్ కే విశ్వనాథరాజు, వ్యాన్ రా%ష్టబ% గ్రామ సర్పంచ్ కడలి నాగేశ్వరి, వైయస్సార్సీపి గ్రామ అధ్యక్షులు సాను బోయిన వేణు, మండల సొసైటీ బ్యాంకు చైర్మన్లు, గృహ సారథులు, మండల వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో మజ్జిగ చలివేంద్రం

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం జంగారెడ్డిగూడెం తొమ్మిదవ వార్డులో కరెంటు ఆఫీస్ వద్ద అమ్మ చలివేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా మజ్జిగ పంపిణీచేశారు. తొలుత సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు షేక్ మాబూ సుభాని, లెనిన్, మానుకొండ జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య వర్ధంతి

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : పీడిత ప్రజల నేత పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని జంగారెడ్డిగూడెం సీపీఎం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. తొలుత సుందరయ్య చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జీవరత్నం, సూర్యారావు, అందుగుల ప్రభాకరరావు, ఆర్.దుర్గారావు, మస్తాన్, సుభాషిణి, గోపీ తదితరులు పాల్గొన్నారు.

# వేల్పూరు లో సుందరయ్య వర్ధంతి

తణుకు – ప్రభాత వార్త : పీడిత ప్రజల ఆశాజ్యోతి అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని సిపిఎం పార్టీ వేల్పూరు గ్రామ కార్యదర్శి బళ్ళ చిన వీరభద్రరావు కొనియాడారు. స్వాతంత్ర సమరయోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజా సంఘాలు భవనంలో నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ దక్షిణ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతగా నిర్మాణంలో కీలక పాత్ర పోషించి శ్రమ దోపిడీకి గురవుతున్న కూలీల హక్కుల కోసం 1934లో ఏర్పాటు చేసిన వ్యవసాయ కార్మిక సంఘం నేడు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం గా విస్తరించి దేశవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ కార్మికులకు ఉపాధి కోసం వలసలు నివారణ కోసం పాటు పడ్డారని అన్నారు. ఉన్న ఊరిలోనే పని కల్పించడం కోసం వామపక్షాలు వ్యవసాయ కార్మిక సంఘం చేసిన రెండు దశాబ్దాల పాటు చేసిన పోరాటాల ఫలితంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పురుడు పోసుకుని నేడు దేశంలో కోట్లాది మందికి పని కల్పిస్తూ కూలీలకు భరోసానిచ్చే ఒక వరం ల ఉన్నదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బళ్ళ నాగలక్ష్మ,తిప్పా హేమంత్,కాసా మోహన్, లంకె నికిల్, చల్ల హేమంత్,నక్క లీల శ్రీనివాస్, బండి పనేంద్ర,గూడూరి సాయి. లంకె చం దు,జల్దాని రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసన గా గడ్డిబొమ్మ దగ్ధం



.అత్తిలి – ప్రభాత వార్త : టీడీపీ అధినేత చంద్రబాబు వైజాగ్ లో ఇండ్ల స్థలాల పట్టాల పంపిణి పై చేసిన వ్యాఖ్యలకు నిరసన తెలియచేస్తూ మండల వైస్సార్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అత్తిలి బస్సు స్టాండ్ సెంటర్ వద్ద చంద్రబాబు గడ్డిబొమ్మను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా వైసీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ మాట్లాడుతూ చంద్రబాబు వ్యాఖ్యలు లబ్దిదారులను అవమాన పరిచేలా ఉన్నాయన్నారు .సెంటుభూమి ఖననానికి పనికి వస్తుంది అనే వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు .జగన్ అధికారంలోకి వచ్చాక 31 లక్షల ఇళ్లపట్టాలు ఇచ్చారని 22 లక్షల ఇళ్ళు కట్టించారన్నారు .సెంటు భూమి అంటే 440 చదరపు అడుగులు ఇస్తున్నారని తెలిపారు .టిడికో ఇళ్లకు ఒక్క రూపాయి కూడా తీసుకోవటం లేదని చెప్పారు .ప్రభుత్వ మంచిపనులు చూసి ఓర్వలేకే విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు .కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుద్ధరాతి భరణి ప్రసాద్ , ఎంపిపి మక్కా సూర్యారావు , జెడ్పి కోఆప్టెడ్ సభ్యుడు హబిబుద్దీన్ బిసి సెల్ అధ్యక్షుడు రంభ సూరిబాబు , ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్ , కంకటాల సతీష్ గంటా నాగరాజు , దిరిశాల నాగబాబు సింగంశెట్టి శ్రీనివాస్ , దాసిరెడ్డి భగవాన్ వేంద్ర రాంపండు , రాజిరెడ్డి రాజేంద్ర ప్రసాద్ కందుల సత్యనారాయణ ,ఆకుల చినబాబు , కూనపరెడ్డి జయరాజు బుంగా పద్మారావు పంపన బుజ్జి , కసాగాన అబ్బులు , చిటికన వెంకట్రావు , పెన్మెత్స వేంకటపతి రాజు తదితరులు పాల్గొన్నారు .

# ముఖ్యమంత్రి గారు... విద్యుత్ తీరు ఘోరాతి ఘోరం

ప్రభాతవార్త పాలకొల్లు : పాలకొల్లు శాసనసభ్యులు డా.నిమ్మల రామానాయుడు వ్రాయునది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లినా, ఏ పట్టణానికి వెళ్లినా అప్రకటిత కరెంటు కోతలతో, 7సార్లు పెరిగిన విద్యుత్ ఛార్జీల భారంతో పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు ఆందోళనతో ఉన్నారు. ఇష్టానుసార కరెంటు కోతలు, 7సార్లు కరెంటు చార్జీల పెంపుకు నిరసనగా పాలకొల్లు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద లాంతరుతో రాత్రినిద్ర చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. 2014–19 వరకు గత ప్రభుత్వ హయాంలో ఇటువంటి కరెంటు కోతలు, విద్యుత్ చార్జీల భారం ప్రజలపై లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన 4 సంవత్సరాలలో ఇంధన చార్జీలు, సర్దుబాటు చార్జీలు అంటూ వినియోగదారుడు పై భారం మోపడం జరిగింది. విద్యుత్ కార్పొరేషన్ ద్వారా 25 వేల కోట్లు అప్పులు, 7సార్లు విద్యుత్తు చార్జీలు పెంచడం ద్వారా వినియోగదారుడుపై 30 వేల కోట్ల భారం మొత్తం కలిపి 55 వేల కోట్ల భారం పేదవాడి నెత్తి మీద పెట్టారు. రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు పేరుతో 29 వేల కోట్ల కుంభకోణానికి శ్రీకారం చుట్టడంతో పాటు భవిష్యత్తులో ముందుగానే అడ్వాన్స్ గా కరెంటు బిల్లులు కట్టే పరిస్థితి వచ్చేలా ఉంది. అప్రకటిత కరెంటు కోతలతో చంటి బిడ్డల తల్లిదండ్రులు పిల్లలను తీసుకుని సబ్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూ కరెంటు ఎప్పుడు వస్తుంది అని నిలదీసే పరిస్థితి ఏర్పడింది. వృద్ధులు, గర్భవతులు, బాలింతలు, పసిపిల్లలు వడగాల్పుల వేడికి తట్టుకోలేక, రాత్రిపూట విద్యుత్తు లేక, ఇంట్లో పడుకుంటే ఉక్కపోతతో, బయట పడుకుంటే దోమలమోతతో అనారోగ్యం పాలవుతున్నారు. ఆక్వా రంగానికి కూడా కరెంటు లేక ఆక్సిజన్ అందక చెరువులు దెబ్బతింటున్నాయి. కరెంటు లేక పరిశ్రమలు మూతపడుతున్నాయి. అందుచేత నాణ్యమైన కరెంటు 24/7 అందించి ప్రజలను ఆదుకోకపోతే, 7 సార్లు పెంచిన కరెంటు చార్జీలను వెంటనే తగ్గించకపోతే పెద్ద ఎత్తున ప్రతి ఇంటి నుండి ఒక లాంతరు, మడత మంచంతో వచ్చి సబ్ స్టేషన్ దగ్గర బస చేసి నిరసన తెలుపుతాము అని మీకు తెలియజేస్తున్నాము. అని ఎం.ఎల్.ఎ నిమ్మల సీఎంకు లేఖ పంపారు.

# మా భూమి మాకు ఇప్పించండి మహాప్రభో

ద్వారకా తిరుమలమ ప్రభాతవార్త : మండలంలోని పి కన్నాపురం గ్రామం లో కొంతమందిప పేద రైతులు గత 60 సంవత్సరాలు నుంచి వారు భూమి ని సాగు చేస్తున్నారు. కానీ ఈ ప్రభుత్వం కక్ష్య పూరితంగా అది ప్రభుత్వభూమి అని చేరువు తవ్వుతున్నారు. ఆ రైతులు కు జీవనదారం అయినా భూమి పోవడం వల్ల వారు బాధపడుతున్నారు. వారిని మన తెలుగుదేశం పార్టీ గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జ్ మద్దిపాటి వెంకటరాజు శుక్రవారం ఉదయం పరామర్శించి.వారికీ దైర్యం చెప్పి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక వారికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కన్నాపురం గ్రామం లో గత వారం వచ్చిన గాలి వల్ల చెట్టు పడి ఒక మహిళా మృతి చెందేంది వారి కుటంబాన్ని ఈ రోజు మన తెలుగుదేశం పార్టీ గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జి మద్దిపాటి వెంకటరాజు గారు పరామర్శించి వారికీ దైర్యం చెప్పి వారికీ 15 వేలు రూపాయలు ఆర్థిక సాయం అందించారు. మరియు వారి పిల్లల చదువు బాధ్యత తను తీసుకుంటానని వారికీ భరోసా ఇచ్చారు. దీని పై వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు లంక సత్తిపండు,గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్,నాయకులు రామారావు విజయకుమార్, రాజకుమార్, శివ పండు,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడల్ గృహాలను ముందుగా పూర్తి చేయాలి



నరసాపురం:ప్రభాతవార్త : గృహా నిర్మాణాల పురోగతిపై సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు. శుక్రవారం స్థానిక శాసన సభ్యులు క్యాంపు కార్యాలయంలో జగనన్న కాలనీలో నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ నిర్మాణాల పురోగతిపై గృహ నిర్మాణ శాఖ అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి. ప్రసాదరాజు సమీక్షించారు. అధికారుల సమన్వయ లోపం వలన గృహ నిర్మాణాల ప్రగతి ఆశాజనకంగా లేదని ఆయన అధికారులపై మండిపడ్డారు. అర్బన్ లే అవుట్లు మట్టి పూడిక పనులు వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మూడు రకాల మోడల్ గృహాలు నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అప్పుడే లబ్ధిదారులకు ఒక అవగాహనకు వచ్చి నిర్మాణాలకు ముందుకు వస్తారని ఆయన వివరించారు. రోజు రోజుకు గృహా నిర్మాణాలు ప్రగతి చూపాలని,లబ్ధి దారులలు మనోభావాలకు అనుగుణంగా నిర్మాణాలు జరపాలని ఆయన అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పనులు చురుకుగా కొనసాగేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని , ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా చెయ్యాలని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు సూచించారు. ఈ సమీక్షలో వ్యవసాయ మార్కెటు కమిటీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, గృహ నిర్మాణ శాఖ డి ఈ ఈ వి వి యస్ సిద్ధాంతి, డి ఈ పి వెంకటేశ్వర రావు, ఏ ఈ ఎం ఎన్ వి రవీంద్ర, ఎంపీడీఓ వై ఎన్ యస్ శివ ప్రసాద్ యాదవ్, జడ్పిటిసి సభ్యులు తిరుమాని బాపూజీ, కడలి రాంబాబు, తదితర అధికారులు, సిబ్బంది, .

# వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో యువత భాగస్వామ్యం ఎంతో కీలకం

## -జూన్ 5న మేరీలైఫ్ మేరా స్వచ్ఛ షహార్




ప్రభాతవార్త–ఏలూరు : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 5న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మేరీలైఫ్ మేరా స్వచ్ఛ షహార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ఇందుకు సంబంధించిన లోగోను శుక్రవారం కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పర్యావరణాన్ని పరిరక్షించడానికి నా జీవితంలో సాధ్యమయ్యే అన్ని మార్పులను నా ప్రవర్తనలో చేసుకుంటానని కార్యక్రమంలో పాల్గొన్న వారితో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణ అనుకూల అలవాట్ల ప్రాముఖ్యత గురించి నాకుటుంబం, స్నేహితులు, ఇతరులకు నిరంతరం ప్రేరేపించడానికి కూడా నేను కట్టుబడివున్నానని ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరి జీవనశైలిలో మార్పు రావాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించడం, ఆర్యోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడం వంటి చర్యలు చేపట్టాలన్నారు. రెడ్యూస్%--%రీసైకిల్ రీయూజ్ నిధానంతో చేపడుతున్న కార్యక్రమానికి ప్రజలు తమవంతు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, జెడ్పి సిఇఓ కె.రవికుమార్, నగరపాలక సంస్థ కమీషనరు ఎస్.వెంకటకృష్ణ, డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు, జివిఎస్ డబ్ల్యూఎస్ స్పెషల్ ఆఫీసరు రమణ, పలువురు గ్రామ, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వంట మేస్త్రీ మృతి

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని తల్లాడ – దేవరపల్లి రహదారిలో గురువారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో గు ర్తు తెలియని వాహనం ఢీకొని రుషి అనే వంట మేస్త్రి అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన జరిగింది. ప్రమాద స్థలాన్ని జంగారెడ్డిగూడెం సీఐ బాలసురేష్‌బాబు సందర్శించారు. గంటల వ్యవధిలో కొయ్యలగూడెం సమీపంలో లారీని గుర్తించి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జంగారెడ్డిగూడెం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పక్షుల వేసవి విడిది కేంద్రాలు

.అత్తిలి – ప్రభాత వార్త :విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం వారి ఉమర్ అలీషా రూరల్ డవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వల్లూరుపల్లి గ్రామం పీఠం సభ్యులు దంగేటి రామకృష్ణ శ్రీమతి ఉషశ్రీదంపతులు సౌజన్యం తో తెలుగు రాష్ట్రాల్లో పక్షుల వేసవి విడిది కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రేలంగి, బల్లిపాడు, అత్తిలి, ఉరదళ్లపాలెం గ్రామం లో వున్న ఆశ్రమ శాఖలలో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో శ్రీ యిర్రి నాగ సూర్య ప్రసాద్ గారు, శ్రీకట్రెడ్డి పాపారావు,గారు , శ్రీ దిరిశాల సుధాకర్,గారు, శ్రీ సత్యంశెట్టి అంజనేయులు గారు మరియు ఆయా గ్రామల పీఠం సభ్యులు పాల్గొన్నారు

## ఇంగ్లీష్ భాషపై అవగాహన అవసరం

ద్వారకా తిరుమల ప్రభాతవార్త :వేసవి విజ్ఞాన శిబిరములో భాగముగా శుక్రవారం ఉదయం ద్వారకా తిరుమల శాఖ గ్రంథాలయము నందు స్కూల్ విద్యార్థులకు పుస్తక పఠనము చేయించి, స్పోకెన్ ఇంగ్లీష్ పై, అవగాహన మరియు మాట్లాడించే కార్యక్రమము నిర్వహించారు. తెలుగు భాషా తో పాటు ఇంటర్నేషనల్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ రాయడం, చదవడం, మాట్లాడం చేసి ఈ భాషా పై పట్టు సాధించిన విద్యార్థులు, ప్రపంచములో ఏ దేశములోనైనా ఉద్యోగ అవకాశాలు పొంది,రాణిస్తారు అని గ్రంథాలయ నిర్వాహకురాలు, జి. బంగారు పాప విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు స్నాక్స్, శీతల పానీయం ఇచ్చి కార్యక్రమము ముగించారు,ఈ కార్యక్రమములో, సహాయకురాలు బట్టుమణి, పాఠకులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలకు వాక్సినేషన్ కార్యక్రమము



ప్రభాతవార్త..నర్సాపురం నరసాపురం పట్టణ పరిధిలోని వీధి కుక్కలు ప్రజలపై పడి తీవ్రమైన గాయాలకు గురి చేయుచున్నవని ప్రజల నుండి మరియు ప్రజాప్రతినిధుల నుండి పలుమార్లు ఫిర్యాదులు వచ్చుచున్నందున, ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ఈ రోజు పురపాలక సంఘ పరిధిలోని వీధి కుక్కలకు యాంటీ ర్యాబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టిన్నారు. కార్యక్రమం కుక్కలు బాగా ఉన్న ప్రాంతములలో సంచార వాహనముల ద్వారా వెళ్ళి అక్కడకు వెల్లి అక్కడే వాక్సినేషన్ వేసి అక్కడే వదిలి పెట్టడం జరిగింది. ఆవిధముగా ఈ కార్యక్రమం లో మొత్తం 26 వీధి కుక్కలకు ఏ.ఆర్.వి వ్యాక్సిన్ వేయుట జరిగినది.ఈ కార్యక్రమంలో పసుసంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ సుధాకర్ నరసాపురం వెటర్నరీ డాక్టర్ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వర్ రావు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, నరసాపురం శానిటరీ ఇన్స్పెక్టర్ పి.ప్రభాకర్ వార్డు శానిటేషన్ %ఽ% ఎన్విరాన్మెంట్ సెక్రెటరీ లు, మేస్త్రిలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వాలంటీర్ల సేవలు చారిత్రాత్మకం

సేవామిత్ర అవార్డులు పొందాలన్నారు. జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోనికి సమర్ధవంతంగా తీసుకువెళ్ళడం లో వాలంటీర్ల పాత్ర అభినందనీయమన్నారు. జిల్లాలో వాలంటీర్లను అవార్డుల కోసం వారి పనితీరు ఆధారంగా ఎంపికచేయడం జరిగిందన్నారు. అర్హత మాత్రమే ప్రామాణికంగా ప్రతి పేదవానికి మంచి చేయాలనే తపనతో ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని ప్రజలకు చేరువచేయడంలో మరింత చురుగ్గా పనిచేయాలన్నారు. ఏలూరు 3వ వార్డుకు చెందిన వాలంటీరు సాయి శరణ్య మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా తాను 70 కుటుంబాలకు సేవలు అందిస్తున్నానన్నారు. ఎవరైనా ఆయా కుటుంబాలను ఆధార్ కార్డు నెంబరు చెప్పమంటే మా వాలంటీరును అడిగి చెబుతామని వారు చెప్పే విధంగా విశ్వానం పొందగలిగానన్నారు. 30 మందికి పెన్షన్లు ప్రతి నెలా అందిస్తున్నానన్నారు. ఇళ్లులేని 23 కుటుంబాలను గుర్తించి వారికి ఇళ్లు మంజూరు చేయించగలిగామన్నారు. ఏ ఆధారం లేని 13 కుటుంబాలకు చేయుత కింద ఆర్ధిక సహాయం అందించగలిగామన్నారు. తాను విధి నిర్వహణలో 75 సంవత్సరాల వృద్ధురాలు 10 సంవత్సరాల విభిన్న ప్రతిభావంతుడైన తన మనవడితో కలిసి జీవిస్తుందని అయితే కొన్ని రోజుల క్రితం ఆ వృద్ధురాలు మరణించగా ఆ బాలుడి సంక్షేమ విషయాన్ని అధికారులు ముందు ఉంచానని దానితో వారు హనుమాన్ జంక్షన్ లోని మంచి ఆశ్రమంకు చేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కె.రవికుమార్, డిఆర్డిఎ పిడి ఆర్.విజయ రాజు, మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకటకృష్ణ, జివిఎస్ డబ్ల్యూఎస్ స్పెషల్ ఆఫీసర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు ఇళ్ళస్థలాలిస్తుంటే చంద్రబాబు అడ్డుకోవడం దారుణం



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమరావతిలో 50వేల మంది పేద మహిళలకు ఇళ్ళస్థలాలు ఇస్తుంటే టీడీపీ నాయకుడు చంద్రబాబు నాయుడు అడ్డుయికోవడం చాలా దారుణమని, ఆయన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఎ.పోలవరంలో శుక్రవారం ఎమ్మెల్యే ఎలీజా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జ్యోతి, సర్పంచ్ బుద్దాల సీతారామరాజు, వైసీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, ఎమ్పీటీసీ పసుపులేటి వరలక్ష్మి,మండల సచివాలయ కన్వీనర్ గురజాల పార్థసారధి, తాడువాయి సొసైటీ అధ్యక్షుడు వీరంకి సత్యనారాయణ,మండల కోఆప్షన్ సభ్యుడు లాల్ అహ్మద్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రాఫ్ట్ వర్క్ పై శిక్షణ

కొయ్యలగూడెం, మే-18, ప్రభాతవార్త: విద్యార్థులకు వేసవి శిక్షణా తరగతులు మరుగున పడిన అనేక కళాత్మక అంశాలను వెలుగులోకి తీసుకురావడంలో దోహదపడుతున్నాయి అని చిలకమర్తి ఆర్ట్స్ అసోసియేషన్ సభ్యులు ప్రముఖ రంగస్థల నటులు, అని పెద్ది రాదాకృష్ణ శర్మ మూర్తి పేర్కొన్నారు. స్థానిక శాఖ గ్రంధాలయంలో 11వ రోజుకు చేరిన వేసవి శిక్షణా తరగతులను ఆయన గురువారం పర్యవేక్షించారు. ఉదయం 8 గంటల నుండి దేశ నాయకుల జీవిత చరిత్రలను చదివించడం, కథలు, రచనలు, కవితలు, వ్రాయించడం క్రాఫ్ట్ వర్క్ లో భాగంగా కలర్ పేపర్ తో డిజైన్ జెండా కటింగ్ ,ఫ్లవర్ తయారీ శిక్షణ పై విద్యార్థులు తాము తయారుచేసిన కళాత్మక చిత్రపటాలను ప్రదర్శించారు. లైబ్రేరియన్ యు రాముడు ఆధ్వర్యంలో వందేమాతరం తో ప్రారంభమయ్యే కార్యక్రమాలు జనగణమనతో ముగుస్తూ విద్యార్థులలో నైతిక విలువలను దేశభక్తిని పెంపొందిస్తుండడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వేసవి శిక్షణా తరగతుల ముగింపు రోజున విద్యార్థులకు బహుమతి ప్రధాన ఉత్సవం నిర్వహిస్తామని రాముడు తెలిపారు.

## పది మెరిట్ విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు ఘన సన్మానం



ఉండి. మే 18.ప్రభాతవార్త : పదవ తరగతి పరీక్షా ఫలితాలలోఅత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను,ఆయాప్రభుత్వ ,ప్రైవేటు , పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఎన్ ఆర్ పి అగ్రహారం గ్రామ సర్పంచ్ కనకదుర్గ ,వెంకటాచారులఆర్థిక సహాయ సహకారాలతో తమ ఫర్నిచర్ షాప్ వద్ద వైఎస్ఆర్సిపి ఉండి నియోజకవర్గ ఇన్చార్జి నరసింహారాజు, కనకదుర్గ, వెంకటాచార్యులు గురువారంవిద్యార్థులను ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు .మెరిట్ విద్యార్థులకు నరసింహ రాజు చేతుల మీదుగా కనకదుర్గ వెంకటాచార్యులు నగదు ప్రోత్సాహాలు అందించారు .ఈ సందర్భంగా నరసింహారాజు మాట్లాడుతూ కనకదుర్గ వెంకటాచార్యులు విద్యార్థులకు నగదు ప్రోత్సాహాలు అందించటం ఎంతో ఆనందదాయకమన్నారు .ఈ దంపతులను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కండవరపు శ్రీనివాసు ,నాగమణి ,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,మెరిట్ విద్యార్థులు ,వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

## వృద్ధులకు, యాచకులకు అన్నదాన, వస్త్ర దానాలు



కొయ్యలగూడెం, మే-18, ప్రభాతవార్త: వృద్ధులకు, యాచకులకు, వలస కార్మికులకు అన్న సమారాధన కార్యక్రమం పోలవరం రోడ్ లోని ఎంపీపీ స్కూల్లో గురువారం నిర్వహించారు. వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మందికి పైగా అన్నార్తులకు అన్న సమారాధన నిర్వహించి పండ్ల రసాలను పంపిణీ చేశారు. అదేవిధంగా రాజవరం చర్చిలో సర్పంచ్ ఏలేటి చిన్న తుక్కయ్య గ్రామ కన్వీనర్ శ్రీరంగ నిలయం విశ్వనాథంల ఆధ్వర్యంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వస్త్ర దానం చేశారు. అనంతరం జడ్పిటిసి దాసరి శ్రీలక్ష్మి విష్ణుమూర్తి దంపతులను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోతన తాతారావు, సచివాలయాల మండల కన్వీనర్ నూకల రాము, వైఎస్ఆర్సిపి నాయకులు మారిశెట్టి శ్రీను, మాజీ సర్పంచ్ పాముల నాగముని స్వామి, చిటికెన నాగార్జున, కండెల్లి శివ, జిలేబి అయ్యప్ప, గంగవరం గ్రామ కన్వీనర్ కంచర్ల సత్యనారాయణ, ఎస్కే మస్తాన్, ఆకుల తాతబ్బాయి, తీపర్తి వెంకటరెడ్డి, కురు నాగబాబు, మద్దిపాటి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓ ఆర్ ఎస్ తో వడదెబ్బ దూరం



లింగపాలెం (చింతలపూడి ) ప్రభాతవార్త19 : వేసవి ఉష్ణోగ్రతల తీవ్రత దృష్ట్యా ఎండల్లో పని చేసే వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ కార్మికులు ఓ ఆర్ ఎస్ ద్రావణం తీసుకోవడం ద్వారా వడదెబ్బ నుంచి నివారణ పొందవచ్చునని ఆరోగ్య విస్తరణ అధికారి ఎస్కే అబ్రార్ హుస్సేన్ పేర్కొన్నారు.చింతలపూడి మండలం వెలగలపల్లి గ్రామంలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఎండ తీవ్రత ఉన్న సమయాల్లో ఆరుబయట పనిచేయడం వల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందన్నారు.ఎండలో సంచరించే వారు పలుచట నూలు వస్త్రాలు ధరించటం, గొడుగు వాడడం ద్రవాహారాలు తీసుకోవడం వంటి జాగ్రత్తలతో వడదెబ్బ నుంచి నివారణ పొందవచ్చు అన్నారు.ఎం ఎల్ హెచ్ పి అరుణ, సునీత తదితరులున్నారు

# మినీ మహానాడును జయప్రదం చేయాలి



కామవరపుకోట, మే 19, ప్రభాతవార్త.: మే 24న కామవరపు కోటలో జరిగే మినీ మహానాడుకు ఏలూరు పార్లమెంట్ పరిధిలో గల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని చింతలపూడి మాజీ ఎమ్మెల్యే గంటా మురళి రామకృష్ణ కోరారు. ఈ మినీ మహానాడును కామవరపుకోట నుండి ఏలూరు వెళ్లే రహదారిలో గల కిలారు ఫామ్స్ నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా శుక్రవారం సబాస్థలిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు కిలారు సత్యనారాయణ,బొమ్మాజీ అనిల్ , సర్పంచ్లు పసుమర్తి పార్థసారధి, గోరిక దాసు, కొయ్యగూర వెంకటేష్, డోలా విజయ్, బేతిన వెంకటరావు, జుజ్జూరు బాబ్జి, డాన్ దివాకర్,పరస శ్రీను, పాకలపాటి రవి, బొల్లు బోయిన కళ్యాణం, పందు పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

### బిజెపి పార్టీ ఏలూరు పార్లమెంటు సమన్వయకర్తగా గరపాటి



సీతారామాంజనేయ చౌదరి.( తపన)... మే 19 : భారతీయ జనతా పార్టీ ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్తగా నియమితులైన శ్రీ గారపాటి సీతారామాంజనేయ చౌదరి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన లింగపాలెం మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్

## నిర్వాసిత కాలనీని సందర్శించిన ఆర్డీవో



**జీలుగుమిల్లి, మే-19, ప్రభాతవార్త:** మండలంలోని యర్రవరం నిర్వాసిత కాలనీని జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి యమ్ ఝాన్సీరాణి శుక్రవారం సందర్శించారు ఈ సందర్భంగా ఆమె కాలనీ నిర్వాసితులతో సమావేశమై నిర్వాసితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం ఇన్చార్జి తహసిల్దార్ సందీప్ గౌడ్, స్థానిక వీఆర్వో మాధురి తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణాన్ని కాపాడాలి




జీలుగుమిల్లి, మే-19, ప్రభాతవార్త: పర్యావరణాన్ని కాపాడే బాధ్యత అందరిపై ఉండాలి స్థానిక అటవీ శాఖ చెక్ పోస్ట్ ఫారెస్ట్ సెక్షన్ అధికారి వి ధర్మారావు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక ట్రక్ ఆటో స్టాండ్ వద్ద అటకశాఖ ఆధ్వర్యంలో లైఫ్ ( పర్యావరణం కోసం జీవనశైలి) అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోక పోతే రానున్న రోజుల్లో మనిషి మనవడా ప్రశ్నార్ధకంగా మారుతుందని తెలిపారు. ఇందుకోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని కాపాడేందుకు కృషి చేయాలన్నారు. అంతేకాకుండా ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అనంతరం పర్యావరణం కోసం జీవనశైలి పై విద్యార్థులతో పాటు అటవీ శాఖ సిబ్బంది పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిర్రి జగదాంబ, స్థానిక ఫారెస్ట్ బీట్ అధికారి మారిష్, దర్భ గూడెం బీట్ అధికారి లలిత కుమారి, అటవీ శాఖ సిబ్బంది అల్లాడి రాఘవులు, షేక్ రహమత్, ఆటో స్టాండ్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# మండల ఇటుక బట్టీల నూతన కమిటీ ఎంపిక



**టి.నరసాపురం, మే-19, ప్రభాతవార్త: మండల ఇటికబట్టీల నూతన కమిటీని శుక్రవారం బొర్రంపాలెంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు .అధ్యక్షులుగా గంట పెద్ద ఆంజనేయులు, కార్యదర్శిగా కైతేపల్లి రమేష్ , కోశాధికారిగా పగడాల గంగాధర్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీఅధ్యక్షులు పెద్ద ఆంజనేయులు మాట్లాడుతూ ఇటుక బట్టి దారుల సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు. కమిటీ సభ్యులు అంతా కూడా తనకు అండగా ఉండి ముందుకు నడిపించాలని కోరారు.**

## ప్రజల దాహార్తిని తీర్చడానికే చలివేంద్రాలు



**నిడమర్రు, మే 19, ప్రభాతవార్త :** ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతగానో ఉపకరిస్తాయని జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉంగుటూరు మండలం రావులపర్రు, రాచూరు, సీతారాంపురం, నిడమర్రు మండలం మందలపర్రు, బువ్వనపల్లి, గణపవరం బస్టాండ్, సరిపల్లి గ్రామాల్లో పదాచారులకు ప్రయాణీకులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ తోట శ్రీను, జనసైనికులు పాల్గొన్నారు.

## రక్తదానం...ప్రాణదానంతో సమానం



**నిడమర్రు, మే 19, ప్రభాతవార్త :** రక్తదానం... ప్రాణదానంతో సమానమని జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. నిడమర్రు మండలం పెదనింద్రకొలను గ్రామంలో ధర్మరాజు జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ రక్తదానాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. రక్తదానం ప్రాముఖ్యతను ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉంగుటూరు నియోజకవర్గ సోషల్ మీడియా ఐటీ ఇన్‌ఛార్జ్ అయితం ప్రసాద్, వంగా రఘు, మాజీ వైస్ ఎంపీపీ తోట శ్రీను, తానేటి జోగేశ్వరరావు, బేతు మురళి, కోటి శ్రీను, బద్దిరెడ్డి నందా, గోలి పుండరీకాక్షుడు, వేల్పూరి నరేష్, జనసైనికులు పాల్గొన్నారు.

## నిడమర్రులో సుందరయ్య వర్ధంతి



**నిడమర్రు, మే 19, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నిడమర్రు ప్రజాసంఘాల కార్యాలయంలో శుక్రవారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. తొలుత సుందరయ్య చిత్రపటానికి సీపీఎం మండల కన్వీనర్ నారపల్లి రమణారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమసమాజం కోసం నిత్యం తపించే ఆదర్శవాది సుందరయ్య అని కొనియాడారు. తన యావదాస్తిని ఉద్యమానికి ఖర్చు చేశారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గవర సత్యనారాయణ, కంచం వరప్రసాద్, వెలగలేటి మోహన్, బోనాల ప్రసాద్, ఝాన్సీ, రంగారావు, సుదర్శన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం వినియోగించుకోవాలి



గణపవరం మే 19 ప్రభాతవార్త: గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వరదరాజపురం గ్రామంలో డాక్టర్ వైయస్సార్ హెల్త్ క్లినిక్ లో భాగంగా శుక్రవారం పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ పి హెచ్ ఆర్ సంతోష్ నాయుడు ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం గ్రామ సచివాలయంలో నిర్వహించారు. బీపీ, షుగర్ ,గర్భవతులు ,బాలింతలు, సాధారణ వ్యాధుల గల వారిని పరీక్షించి ఉచితంగా మందులు ఇచ్చినట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ ప్రోగ్రాం లో 67 రకాల మందులు 14 రకాల టెస్టులు, చేస్తారని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ వారి గ్రామంలో ఉండి వైద్య సేవలు అందిస్తారని ఈ అవకాశం ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ క్యాంపులో 191 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జె విల్సన్ బాబు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశ కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



కామవరపుకోట, మే 19, ప్రభాతవార్త.: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని అటవీ శాఖ ఏలూరు డిప్యూటీ రేంజ్ అధికారి కే వీ. రామలింగా చార్యులు అన్నారు. శుక్రవారం కామవరపుకోట మండల పరిషత్ కార్యాలయంలో లైఫ్ స్టైల్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ అధికారి కేవీ లింగాచార్యులు మాట్లాడుతూ పర్యావరణహితజీవన శైలిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. ప్రతి వ్యక్తి తన జీవనశైలిని మార్చుకోవడం మార్చుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్య పడుతుందన్నారు.అనంతరం పలు గ్రామాల్లో తిరుగుతూ ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే శ్రీదేవి, ఎంఈఓ సుబ్బారావు, అటవి శాఖ అధికారులుస్క మహబూబ్, రాజు, మండలంలోని అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సగరులను ప్రోత్సహించింది చంద్రబాబు నాయుడే



టి.నర్సాపురం, మే-19, ప్రభాతవార్త: సగరులను గుర్తించి రాజకీయంగా, ఆర్థికంగా ప్రోత్సహించింది చంద్రబాబు నాయుడేనని తెలుగుదేశం పార్టీ సగర సాధికార రాష్ట్ర అధ్యక్షులు జంపన వీర శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని మక్కిన వారి గూడెం గ్రామంలో జరిగిన బిసి పోరుబాట కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరలా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవడమే మనముందున్న ధ్యేయమనియన్నారు. ఆనాడు సగర కార్పొరేషన్ కి కోటాను కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిన ఘనత శ్రీ చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అన్నారు. భగీరథ జయంతి వేడుకలు రాష్ట్ర పండుగగా జరపాలని జిఓ ఇచ్చినది కూడా చంద్రబాబే నన్నారు. ఈ జగన్ ప్రభుత్వం ఏర్పడిన 4 సంవత్సరాలలో సగరులకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ఒక సగరులనే కాదు మన తోటి బీసీ కులాలన్నింటినీ అన్ని రంగాల్లో అణచివేస్తూ, బీసీలకు ఏదో చేస్తున్నట్లు మనపై కపట ప్రేమ చూపిస్తున్నాడని అన్నారు. రాబోయే రోజుల్లో మనందరం కలిసికట్టుగా పనిచేస్తూ చంద్రబాబు నాయుడు నీ ముఖ్యమంత్రి గా అసెంబ్లీలో కూర్చోబెట్టే బాధ్యత మన బీసీలందరం తీసుకుందామని సగరులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ సగర సాధికార కన్వీనర్ తాడిశెట్టి రామకృష్ణ, రాష్ట్ర సగర సాధికార మెంబర్ రెడ్డి రాంబాబు, రాష్ట్ర సగర సాధికార మీడియా కో-ఆర్డినేటర్ గజ్జల గణేష్, టి.నర్సాపురం మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఆచంట బాబి, సురేష్ గౌడ కుప్పల నాగరాజు తంగేళ్ల ఆంజనేయులు, సాధికార జిల్లా మెంబర్ ఎల్లపు సురేష్, వార్డు మెంబర్లు గుల్లపల్లి నాగమణి, మల్లికార్జున్ రావు మరియు పెద్ద ఎత్తున సగర కుల మహిళలు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ రాజుకు పితృవియోగం .....



ఉండి. మే .19.ప్రభాతవార్త : తెదేపా పార్టీ మాజీ ఎమ్మెల్సీ ,పార్టీ సీనియర్ నాయకులు మంతెన సత్యనారాయణ రాజు (పాందువ్వ శ్రీను )కు పితృవియోగం కలిగింది .సత్యనారాయణ రాజు తండ్రి మంతెన నారాయణరాజు (76)హైదరాబాదులోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు .ఆయన గత కొంతకాలంగా అనారోగ్య తో బాధపడుతున్నారు .నారాయణరాజు మృతి వార్తదావనంల పాందువ్వ గ్రామంలో వ్యాపించింది.ఆయన మృతి తో గ్రామంలోవిషాద సాయిలు అలుముకున్నాయి. టిడిపి కార్యకర్తలు నాయకులు ప్రజలు పెద్ద దిక్కును కోల్పోయామని కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు .నారాయణరాజురిటైర్డ్ ఉపాధ్యాయుడు కావడంతో ఆయన శిష్యులు నారాయణరాజు ఇక లేరు అనే వార్తను జీర్ణించుకోలేకపోతున్నారు. నారాయణరాజు మరణ సమాచారం తెలుసుకున్న టిడిపి జిల్లా అధ్యక్షురాలు మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ,స్థానిక ఎమ్మెల్యే మంతెన రామరాజు,పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ,ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపురాజు ,నారాయణరాజుభౌతిక గాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు .కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు .

# ఘనంగా పుచ్చలపల్లి వర్ధంతి



భీమవరం మే 19 ప్రభాతవార్త : భీమవరం పట్టణంలో ఆరో వార్డు శాఖ ఆధ్వర్యంలోపుచ్చలపల్లి సుందరయ్య 38 వర్ధంతి జరిగింది ముందుగా సుందరయ్య గారి చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి బలరాం గారు సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు జె ఎన్ వి గోపా లన్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి బలరాం గారు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ప్రజలందరికీ ఆదర్శమని అన్నారు అన్ని రాజకీయ పార్టీలు కార్యకర్తలు సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు ఆయన రచనలు ఆయన జీవితం సమాజం పట్ల అంకితభావం బాధ్యతను గుర్తిస్తున్నాయన్నారు పార్లమెంట్ సభ్యుడిగా ఉండి పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లి ప్రజల డబ్బులు ప్రజల కొరకే ఉపయోగించాలని చాటి చెప్పిన మహానేత పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు సుందరయ్య గారు అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహా వ్యక్తి దళితులు తో సహా బంతి భోజనాలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిన వ్యక్తి సుందరయ్య గారు భూస్వామి కుటుంబంలో పుట్టి మానవులందరూ సమానులే అని చాటిచెప్పిన మహానేత సుందరయ్య గారు అని ఆయన తెలిపారు సుందరయ్య గారి ఆశయాలను ముందుకు తీసు వెళ్లడమే ఆయనకు అర్పించే ఘనమైన నివాళులని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం ఆరో వార్డు శాఖ కార్యదర్శి బొక్క సత్యనారాయణ గాదిరాజు సూర్యనారాయణ రాజు జి శ్రీనివాస్ బోస్ రాజు గణిరాజు రమేష్ స్థానికులు పాల్గొన్నారు.

# మద్యం స్థావరం పోలీసులు మెరుపు దాడి

### .400 మద్యం సీసాలు స్వాధీనం- .మద్యం విలువ రూ.2,38,960



గణపవరం మే 19 ప్రభాతవార్త:: గణపవరం మండలం పిప్పర గ్రామంలో అక్రమంగా నిలవంచిన మద్యం స్థావరంపై శుక్రవారం ఉదయం పోలీసులు దాడి చేశారు ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా నిలవంచిన 400 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు వారు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ యు రవిప్రకాష్ ఆదేశాలతో తాడేపల్లిగూడెం ఇన్చార్జి డిఎస్పి భీమవరం డిఎస్పి శ్రీనాథ్ పర్యవేక్షణలో తాడేపల్లిగూడెం సీఐ ఎస్ వి వి ఎస్ మూర్తి ఆధ్వర్యంలో గణపవరం ఎస్సై వేముల వెంకటేశ్వరరావు తన సిబ్బందితో రెండు చోట్ల దాడి చేసి అరుణాచల్ ప్రదేశ్,కర్ణాటక పాండిచ్చేరి రాష్ట్రాల నుండి అక్రమంగా తెచ్చి మద్యం( మద్యం విలువ సుమారు 2,38,960 రూపాయలు) స్వాధీనం చేసుకున్నారు జిల్లా ఎస్పీ రవి ప్రకాష్ మాట్లాడుతూ గణపవరం మండలం పిప్పర గ్రామానికి చెందిన రావిపాటి శ్రీనివాసరావు అక్రమంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో ఉంగ్రాజువరం వడ్లూరు గ్రామానికి చెందిన ఐ పాపినాయుడు లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు అతని ద్వారా ఇతర రాష్ట్రాల నుండి మద్యం సీసాలు తెచ్చుకుని ఇక్కడ అధిక ధరలకు అమ్ముతున్నాడు రావుపాటి శ్రీనివాసరావు పాపి నాయుడు వద్ద నుండి కొని జుత్తిగ నాగేశ్వరరావు గాదిరాజు రాంబాబు వారికి డబ్బు ఆశ చూపి వారికి తెలిసిన వారికి మద్యం ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు. మరియు కొలనువాడ సురేష్ రాజు కూడా పాపినాయుడు వద్దనుండి ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా తెప్పించుకున్న మద్యం తోటకూర శివరామరాజు వద్ద ఉంచి ఉంచి సురేష్ రాజు వారికి తెలిసిన వారికి ఎక్కువ రేటుకి మద్యం అమ్ముతున్నాడు రాబడిన సమాచారం ప్రకారం పిప్పర గ్రామంలో వారి స్థావరంపై దాడి చేసి అక్రమంగా నిలువ ఉంచిన మద్యం చేశారు స్వాధీనం చేసుకున్నామని అన్నారు గణపవరం ఎస్సై వేముల వెంకటేశ్వరరావు పెంటపాడు ఎస్ఐ సత్యనారాయణ తాడేపల్లిగూడెం రూరల్ ఎస్సై భద్ర,డి రత్నప్రసాద్,కాంతయ్య,కే భీమరాజు,పిట్ట జగపతి వారిని జిల్లా ఎస్ పి రవిప్రకాష్ అభినందించారు

# 'దౌర్జన్యం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి'



గోపాలపురం మే 19, (ప్రభాతవార్త): ఉపాధి కూలీలపై దౌర్జన్యం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని దొండపూడి గ్రామ సర్పంచ్ మల్లిపూడి అచ్చిబాబు, ఉపాది కూలీలు పోలిసులకు ఫిర్యాదు చేశారు. దొండపూడి పంచాయితి పరిధిలోని సాగిపాడు శివారు గ్రామానికి సంబంధించిన 79/1 సర్వే నంబరులో ఎ.3.96ట్లు భూమిని పేరూరి ప్రసాద్ అనే వ్యక్తి అన్యాక్రాంతం చేయడంతో కోర్టు ఆ భూమిపై తీర్పునిస్తూ రెవెన్యూ అధికారులకు అనుకూలంగా తీర్పునిచ్చించి. దింతో తహశీల్దార్ బి.రవీంద్రనాథ్ పోలీసుల బందోబస్తు మధ్య జేసీబీ సహాయంతో ఆ స్థలాన్ని చదును చేయించారు. ఇదిలా ఉండగా, ఆ స్థలాన్ని శుభ్రపరిచేందుకు వెళ్లిన ఉపాధి కూలీలపై సదరు వ్యక్తి పేరూరి ప్రసాద్ దౌర్జన్యం చేసి, కులం పేరుతో దూషించి చెయ్యి చెసుకున్నాడని పోలీసులకు ఉపాధి కూలీలు ఫిర్యాదు చేశారు. అంతేగాక, అక్కడ రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కూడా చించిపారెసి, దౌర్జన్యం చేస్తున్నాడని మరో ఫిర్యాదును గ్రామ సర్పంచ్ అచ్చిబాబు కూడా పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారు. సదరు ప్రసాద్ పై చర్యలు తీసుకుని గ్రామానికి సంబంధించిన స్మశానవాటిక భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని సర్పంచ్, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కమ్యూనిస్టు విప్లవ యోధుడు సుందరయ్యకు ఘన నివాళి



నిడదవోలు మే 19 ప్రభాతవార్త : కమ్యూనిస్టు విప్లవ యోధుడు ఆదర్శ కమ్యూనిస్టు వీర తెలంగాణ విప్లవ పోరాట యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా సిపిఎం గ్యాస్ ఏజెన్సీల శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఎం నాయకులు జువ్వాల రాంబాబు మాట్లాడుతూ తెలుగు జాతి ముద్దు బిడ్డ అంతర్జాతీయ కమ్యూనిస్ట్ నాయకుల్లో ఒకరుగా ఉన్న సుందరయ్య తన తుదిశ్వాస విడిచే వరకూ కార్మిక కర్షక రైతు వ్యవసాయ హక్కుల కోసం నిరంతరం పోరాటం చేశారని చిన్న వయసులోనే కుల వివక్ష వ్యతిరేక పోరాటం అంటరానితనానికి వ్యతిరేకంగా. తన సొంత ఇంట్లోనే పోరాటం ప్రారంభించి. రాష్ట్ర స్థాయిలో వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం సంఘాన్ని ఏర్పాటు చేశారన్నారు తన జీవితాన్ని అత్యంత అరుదైన నిరాడంబరం. గా గడిపారని ఢిల్లీ లో పార్లమెంట్ సమావేశాలకు. సైకిల్ మీద వెళ్ళేవారని దేశంలోని పీడిత ప్రజల హక్కులపై ఎలుగెత్తి పోరాడే గొప్ప యోధుడు సుందరయ్య అని ఆయన అన్నారు . పీడిత ప్రజల విముక్తి కోసం ఏర్పడిన సీపీఎం పార్టీని ముందుకు తీసుకెళ్లటమే సుందరయ్యకి నిజమైన నివాళి అని రాంబాబు అన్నారు .అనంతరం 1000మంది దాహర్తులకు "సుందరయ్య సేవాసమితి కార్యకర్తలు మజ్జిగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీ డానియల్. ఉస్మాన్. గంటి కృష్ణ రసూల్. గండి శ్రీనివాస రావు. కొర్లపాటి ప్రసాద్ %+% శ్యామ్ తారక్ సత్యనారాయణ.%ఎ% సత్య నారాయణ తది తరులు పాల్గొన్నారు

# నావరకూ కోహ్లీకంటే క్లాసెన్ సూపర్


## ఇంగ్లండ్ మాజీ లెజెండ్ కెవిన్ పీటర్సన్



**ముంబయి:** సన్‌రైజర్స్‌తో తప్పక గెలిచే మ్యాచ్‌లో ఆర్సీబీ స్టార్ కోహ్లీ చెలరేగాడు. అద్భుత సెంచరీతో జట్టుకు మంచి విజయం తెచ్చాడు. దీనితో ఆజట్టు ప్లే ఆఫ్స్ రేసులో కీలకంగా ఉంది. అదేమ్యాచ్‌లో సన్‌రైజర్స్ వికెట్‌కీపర్ బ్యాటర్ హెన్రిక్ క్లాసెన్‌కూడా సెంచరీచేసాడు. వీళ్లిద్దరిలో అందరూ కోహ్లీసెంచరీని మెచ్చుకుంటుంటే ఇంగ్లండ్ మాజీ లెజెండ్ కెవిన్ పీటర్సన్‌మాత్రం క్లాసెన్ సెంచరీయే సూపర్ అంటున్నాడు. ఈ మ్యాచ్‌లో ఐపిఎల్ చరిత్రలోనే తొలిసారి రెండుజట్లలో ఒక్కొక్కరు ఒక్కో సెంచరీతో చెలరేగారు. ఇలా ఇప్పటివరకూ ఐపిఎల్‌లో జరగలేదు. అంత పాపులర్ అవని ఓపినియన్ చెపుతున్నా వినండి కోహ్లీ, క్లాసెన్ ఇద్దరూ సెంచరీచేసినా నావరకూ హెన్రిక్ సెంచరీ బెటర్. సరైన సహకారం కూడా లేని సరిగ్గా పనిచేయని ఒక టీమ్‌లో నువ్వు ఉన్నావనుకో అలాంటప్పుడు ఇంత అద్భుత సెంచరీ చేయడం మాటలు కాదు. ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసునుంచి తప్పుకున్న జట్టుకు ఆడుతూ కూడా క్లాసెన్ ఇరగదీశాడు అని మెచ్చుకున్నాడు. ఓవరాల్‌గా చూసుకున్నా క్లాసెన్ తన ఆటలో ప్రత్యర్థిపై బాగా ఎదురుదాడికి దిగాడని చెప్పాలి. కొన్ని అద్భుత షాట్లతో 200కిపైగా స్ట్రైక్‌రేట్‌తో క్లాసెన్ తన సెంచరీ పూర్తిచేసుకున్నాడు.

ముఖ్యంగా స్పిన్నర్లను క్లాసెన్ ఎదుర్కొన్న తీరు అందరికీ ఆశ్చర్యం కలిగించింది. చాలామంది ఓవర్సీస్ బ్యాటర్లు స్పిన్నర్లను ఎదుర్కొనడంలో తడబడతారనే విషయం తెలిసిందే. కానీ క్లాసెన్‌మాత్రం స్పిన్ బౌలింగ్‌లోనే తన ప్రతాపంచూపించడం చాలా మందిని ఆకర్షించింది. రివర్స్‌స్వీప్, స్వీప్ వంటిషాట్ల జోలికి క్లాసెన్ వెళ్లలేదు. క్లాసిక్‌షాట్లతోపాటు తన బలాన్ని నమ్ముకుని ఝుభారీ షాట్లు ఆడటం అందరికీ నచ్చింది. ముఖ్యంగా భారత పిచ్‌లపై స్పిన్నర్లను ఇలా ఒక విదేశ ఈప్లేయర్ ఎదుర్కొనడం చాలామందికి ఆశ్చర్యం కలిగించింది.

అయితే కోహ్లీసెంచరీని కూడా తక్కువ అంచనా వేయకూడదు. ప్లే ఆఫ్స్ రేసులో కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లో కోహ్లీ అదరగొట్టాడు. క్రీజులో అడుగుపెట్టినప్పటినుంచే సన్‌రైజర్స్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. అలాగే ఐపిఎల్‌లో ఆరుసెంచరీలు సాధించిన ఏకైక ఇండియన్ క్రికెటర్‌గా రికార్డు సాధించాడు.





# ఉమ్రాన్‌ను పక్కనపెడుతున్న సన్‌రైజర్స్

## స్పీడ్‌స్టర్‌కు మద్దతుగా పలువురు మాజీల ఆరోపణ

**ముంబయి:** ఐపిఎల్ 2023సీజన్‌లో ఉమ్రాన్ మాలిక్‌ను సరిగ్గా వినియోగించలేదని సన్‌రైజర్స్‌పై మాజీలు విమర్శలుచేసారు. మేనేజ్‌మెంట్ ఆతడికి అండగా లేదని ఆరోపించారు. యువపేసర్ జీవితంతో చెలగాటం ఆడుతున్నారన్న విమర్శలు కూడా వెల్లువెత్తాయి. గంటకు 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేసే మాలిక్ ప్రత్యర్థి బ్యాటర్లకు చెమటలు పట్టించాడు. టీమిండియాకు మరో స్పీడ్‌స్టర్ దొరికాడని భావించారు. మాలిక్ ప్రతిభకు మరింత మెరుగుపెడితే భారత జట్టుకు ఒక ఆయుధం అవుతాడని భావించారు. ఐర్లాండ్‌తో జరిగిన టి20 మ్యాచ్‌తో అరంగేట్రం కూడా చేసాడు. ఈసీజన్‌లో మాత్రం ఉమ్రాన్ ఆకట్టుకోలేదు. ఏడు మ్యాచ్‌లు ఆడిన మాలిక్ ఐదు వికెట్లు మాత్రమే తీసాడు. 10.35 ఎకానమితో పరుగులిచ్చాడు. ఆడిన చివరిమూడు మ్యాచ్‌ల్లో ఒక్కవికెట్‌కూడా తీయలేదు. ఢిల్లీతోజరిగిన మ్యాచ్‌లో ఒక ఓవర్ బౌలింగ్‌చేసి 22 పరుగులిచ్చాడు. దీనితో ఆతడికి మళ్లీ బౌలింగ్ ఇవ్వలేదు. ఫామ్‌లోలేడనే కారణంతో ఆరు మ్యాచ్‌ల పాటు ఉమ్రాన్‌ను పక్కనపెట్టారు. ఇదే విషయమై కెప్టెన్ ఎయిడెన్‌మార్‌క్రమ్ ఎక్స్‌ఫ్యాక్టర్‌గా ఎలా ఉంటాడని పేర్కొన్నాడు. వెనుక ఏంజరుగుతుందో నిజంగా తనకు తెలియదని బదులిచ్చాడు. దీనితో సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ ఉమ్రాన్‌మాలిక్ విషయంలో సక్రమంగా వ్యవహరించడంలేదని జహీర్‌ఖాన్, ఇర్ఫాన్‌ఖాన్‌లాంటి మాజీ క్రికెటర్లు నిశితంగా విమర్శించారు.

# ఢిల్లీ జెర్సీపైనే చెన్నైకి గుబులు



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్ కథ శనివారంతో ముగుస్తుంది. ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసునుంచి నిష్క్రమించిన ఢిల్లీకేపిటల్స్ తన చివరి మ్యాచ్‌ని చెన్నై సూపర్‌కింగ్స్‌తో ఆడుతోంది. ఈ మ్యాచ్‌కి ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియం వేదిక అవుతోంది. సీజన్‌లో తమకి లాస్ట్ మ్యాచ్‌కావడంతో ఢిల్లీ కేపిటల్స్ రెయిన్‌బో జెర్సీతో ఈ మ్యాచ్ ఆడుతోంది. ఇదే ఇపుడు చెన్నై సూపర్‌కింగ్స్ జట్టును కంగారుపెడుతోంది. 2020 సీజన్ నుంచి ఢిల్లీ కేపిటల్స్ టీమ్ ప్రతిసీజన్‌లోనూ కనీసం ఒక మ్యాచ్ రెయిన్‌బో జెర్సీలో ఆడుతున్నది. ఈ జెర్సీలో ఆడిన మ్యాచ్‌ల్లో ఢిల్లీ టీమ్ ఇప్పటివరకూ ఓటమి చవిచూడలేదు. 2021లో ముంబయి ఇండియన్స్‌ని 4వికెట్ల తేడాతో ఓటమి పాలుచేసింది. గత ఏడాది కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌ని కూడా నాలుగు వికెట్ల తేడాతో ఢిల్లీ టీమ్ ఓడించింది. దాంతో ఒకవేళ శనివారం మ్యాచ్‌లోకూడా ఢిల్లీ గెలిస్తే అప్పుడు చెన్నై టీమ్ ప్లేఆఫ్స్ కష్టాలు మొదలవుతున్నాయి. ముంబయి ఇండియన్స్ లేదా ఆర్సీబీ జట్టు తమ చివరిమ్యాచ్‌లో ఓడిపోవాలని చెన్నై కోరుకోవాల్సి ఉంటుంది. సీజన్‌లో ఇప్పటివరకూ 13 మ్యాచ్‌లు ఆడిన చెన్నై సూపర్ కింగ్స్ ఏడు విజయాలు సాధించింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా ఎల్‌ఎస్‌జితో కలిసిపంచుకుంది. దాంతో 15పాయింట్లతో ప్రస్తుతం రెండోస్థానంలో ఉంది. ఢిల్లీకేపిటల్స్ 13మ్యాచ్‌లుఆడి 8మ్యాచ్‌ల్లోఓడింది. దాంతో పాయింట్లపట్టికలో 9వ స్థానంలో ఉంది. పంజాబ్‌కింగ్స్‌తో ఈనెల 17న జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 213 పరుగులుచేసి తర్వాత పంజాబ్‌ని 198పరుగులకే పరిమితంచేసి మంచి జోష్‌లోకి వచ్చింది.



# హైదరాబాద్ ఫ్యాన్స్‌కు కోహ్లీ ఫిదా

**హైదరాబాద్:** ఐపిఎల్ 16వ సీజన్‌లో హైదరాబాద్‌లోని ఉప్పల్ వేదికగా ఎస్సార్‌హెచ్ ఆర్సీబీ మ్యాచ్ తర్వాత కోహ్లీ స్టేడియంలో ఫ్యాన్స్ చూపించిన అభిమానంపట్ల ఫిదా అయ్యాడు. అందుకే సెంచరీ చేయగానే స్టేడియంలో ఉన్న ప్రతిస్టాండ్‌వైపు తన బ్యాట్‌ను చూపి తన అభిమానం చాటుకున్నాడు. ఇక మ్యాచ్‌ముగిసిన అనంతరం ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ స్టేడియం సిబ్బందితోకోహ్లీ దిగిన ఫోటో ఇపుడు సోషల్‌మీడియాలోవైరల్ అయింది. హైదరాబాద్ మ్యాచ్‌లో అటు సన్‌రైజర్స్ జట్టులో క్లాసెన్ సెంచరీకి స్టేడియంలో చప్పట్లు మారుమోగించిన ఫ్యాన్స్ కోహ్లీ సెంచరీకిసైతం చప్పట్లు మారుమోగించడంతో కోహ్లీ వీరి అభిమానానికి ముగ్ధుడయ్యాడు. స్టేడియం సిబ్బందిపై కోహ్లీ ప్రశంసలు కురిపించాడు.

ఆటలో 11 మంది ఎంతముఖ్యమో 12 వాటగాడిగా సిబ్బంది అంతే కీలకపాత్రపోషిస్తారు. మేం మ్యాచ్ ఆడటానికి ముందు సిబ్బందిపడే కష్టం ఎలాంటిదో నాకు తెలుసు. వాళ్లపై నిరంతరంప్రేమను చూపించాల్సిందే. వాళ్లంతా మాదృష్టిలో 12వ ఆర్మీమాన్ అని పేర్కొన్నాడు. ఈ ఫోటోను ఆర్సీబీ తన ట్విట్టర్‌లో పోస్టుచేసింది.

# స్పైడర్‌మ్యాన్ లుక్‌తో శుభ్‌మన్‌గిల్!



**అహ్మదాబాద్:** గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ శుభమన్ గిల్ స్పైడర్‌మాన్ అవతారం ఎత్తాడు. ఓపెనర్‌గా సెంచరీలు బాదేస్తూ సంచలనం సృష్టిస్తున్న ఈ యువ ఓపెనర్ ఇపుడు చిన్నారుల సూపర్‌హీరో స్పైడర్ మాన్ సినిమాకు ఇటీవలే డబ్బింగ్‌చెప్పాడు. హిందీ, పంజాబీ వెర్షన్‌కు గిల్ గొంతును ఇచ్చినట్లు చిత్ర నిర్మాతలు తెలిపారు. తాజాగా ఆ సినిమా ట్రైలర్ లాంచ్‌లోకూడా గిల్‌పాల్గొన్నాడు. హ్యాండ్‌సమ్‌లుక్‌తో స్పైడర్‌మ్యాన్ తరహాలో కారుపై ఎక్కి ఫోటోలకు ఈ యువబ్యాటర్ ఫోజులిచ్చాడు. కాగా ఫార్మాట్‌తో సంబంధంలేకుడా అంచనాలకు మించి రాణిస్తున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లోసెంచరీ సాధించాడు. ఈసీజన్‌లో 13 మ్యాచ్‌లాడిన శుభ్‌మన్‌గిల్ 576 పరుగులుచేసి ఆరెంజ్‌క్యాప్‌రేసులో రెండోస్థానంలో ఉన్నాడు. ఫ్యూచర్ ఇండియన్‌స్టార్‌గా పిలిపించుకుంటున్న ఈయువబ్యాటర్ ఇపుడు స్పైడర్‌మాన్ ట్రైలర్‌లో నటించి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆతనికి మార్కెట్‌లోకూడా మంచి డిమాండ్ ఉంది. దీనితో ఆతని ఫేమ్‌ను ఉపయోగించుకోవాలనిమేకర్స్ భావిస్తున్నారు. అందువల్లనే స్పైడర్‌మ్యాన్ సినిమాకు డబ్బింగ్‌చెప్పాడు.

# మైక్రోసాఫ్ట్ సిఇఒకు ట్విట్టర్ హెచ్చరిక

**వాషింగ్టన్, మే 19:** తమ డేటాను టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ అక్రమంగా ఉపయోగించుకుంటోందని ట్విట్టర్ ఆరోపించింది. ఈ మేరకు మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్లకు లేఖ రాసింది. ట్విట్టర్ డేటా వినియోగం విషయంలో మైక్రోసాఫ్ట్ నిబంధనలను అతిక్రమించిందని లేఖలో ఆరోపించింది. పైగా దీనికి డబ్బులు చెల్లించడానికి కూడా నిరాకరిస్తోందని తెలిపింది. నిబంధనల ప్రకారం ఉపయోగించాల్సిన దాని కంటే అధిక డేటాను మైక్రోసాఫ్ట్ ఉపయోగించుకుందని ట్విట్టర్‌లేఖలో ఆరోపించింది. అలాగే ఎలాంటి అనుమతి లేకుండా తమ డేటాను ప్రభుత్వ ఏజెన్సీలతో పంచుకున్నట్లు పేర్కొంది. ఇలా పలు విధాలుగా మైక్రోసాఫ్ట్ నిబంధనలను ఉల్లంఘించిందని ఎలాన్ మస్క్ వ్యక్తిగత న్యాయవాది అలెక్స్ స్పైరో నాదెళ్లకు పంపిన లేఖలో ఆరోపించారు. తమ డేటాను వినియోగించుకుంటున్న మైక్రోసాఫ్ట్ నుంచి డబ్బులు వసూలు చేయాలనే ఉద్దేశంతోనే ట్విట్టర్ ఈ చర్యకు ఉపక్రమించి ఉండొచ్చని టెక్ నిపుణులు అంటున్నారు.



తాజాగా పంపిన లేఖ దానికి నాంది అయి ఉండొచ్చని భావిస్తున్నారు. గత యేడాది ట్విట్టర్‌ను ఎలాన్ మస్క్ 44 బిలియన్ డాలర్లకు సొంతం చేసుకున్న విషయం విదితమే. దాదాపు దివాలా అంచున ఉన్న ఈ కంపెనీని గట్టెక్కించేందుకు ఆయన పలు చర్యలు చేపట్టారు. ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రిప్షన్ పాలసీని తీసుకొచ్చారు. ఖర్చులను తగ్గించుకోవడం కోసం ఉద్యోగులను తొలగించారు. ఈ క్రమంలోనే తమ డేటాను వినియోగించుకుంటున్న కంపెనీల నుంచి ఆదాయం సమకూర్చుకోవడాన్ని కూడా ట్విట్టర్ ఒక మార్గంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. మస్క్, మైక్రోసాఫ్ట్ మధ్య గతకొంతకాలంగా సంబంధాలు అంత సజావుగా ఏమీ లేవు. చాట్‌జిపిటిని అభివృద్ధి చేసిన ఓపెన్‌ఎఐ స్థాపనలో మస్క్ కృషి కూడా ఉంది. అయితే ఈ కంపెనీలో 13 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేసిన మైక్రోసాఫ్ట్, పూర్తిగా కార్యకలాపాలను నియంత్రిస్తోందని మస్క్ ఆరోపించారు.

# అదానీకి లాభాల సిరులు

**ముంబై, మే 19:** హిండెన్ బర్గ్ నివేదికలో అసలు వాస్తవం ఎంత అనే విషయాన్ని తేల్చేందుకు సెబి దర్యాప్తును ప్రారంభించింది. దేశంలోని రాజకీయ ప్రతిపక్షాలు పట్టుతో అది సుప్రీంకోర్టులో విచారణకు వెళ్లిన విషయం విదితమే. ఇదే క్రమంలో ఇటీవల మారిషస్ ప్రభుత్వం కూడా తమ దగ్గర షెల్ కంపెనీలు లేవంటూ బదులిచ్చింది. అదానీ గ్రూప్‌పై దర్యాప్తునకు సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల బృందం కొన్ని వివరాలను వెల్లడించింది. ప్రస్తుతం ఉన్న దశలో అదానీ గ్రూప్ షేర్ల ధరలను తారుమారు ఆరోపణలపై నియంత్రణ వైఫల్యం జరిగినట్లు నిర్ధారించడం సాధ్యం కాదని చెప్పింది. దీంతో అదానీ షేర్లు భారీగా లాభపడ్డాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ స్టాక్ బిఎస్‌ఇలో క్రితం ముగింపు రూ.1888.05తో పోలిస్తే 3.92శాతం పెరిగి రూ.1,962కి చేరుకుంది. అయితే ఈ యేడాది ఈ షేరు 49శాతం మేర క్షీణించింది. మధ్యాహ్నం ట్రేడింగ్‌లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ మార్కెట్ విలువ రూ.2.22 లక్షల కోట్లకు పెరిగింది. బిఎస్‌ఇలో మొత్తం 2.24 లక్షల షేర్లు చేతులు మారాయి.




ఇదే సమయంలో అదానీ టోటల్ గ్యాస్ మినహా ఇతర అదానీ గ్రూప్ స్టాక్స్ 4శాతం వరకు పుంజుకున్నాయి. అయితే అదానీ విల్మార్ షేర్లు 4.3శాతం పెరిగి 394.35 రూపాయల వద్దకు చేరుకోగా, అదానీ పోర్ట్స్ స్టాక్ 2.75శాతం పెరిగి రూ.682.20కి చేరుకుంది. అలాగే అదానీ గ్రీన్ ఎనర్జీ స్టాక్ బిఎస్ఇలో మునుపటి ముగింపు రూ.861.50 నుంచి 3.54శాతం పెరిగి రూ.892కి చేరింది. అలాగే అదానీ పవర్ స్టాక్ 4.13 శాతం పెరగ్గా, అదానీ ట్రాన్స్‌మిషన్ స్టాక్ 2.20శాతం పెరిగి 767.90 రూపాయలకు చేరుకుంది. చివరిగా టోటల్ గ్యాస్ స్టాక్ మాత్రం 5శాతం మేర నష్టాల్లో ట్రేడయింది.

# ఐటి కంపెనీల్లో వేతనాల కోత

**న్యూఢిల్లీ, మే 19:** ఐటి రంగంలో పనిచేస్తున్న చాలా మంది ఉద్యోగులకు ప్రస్తుతం షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఎందుకంటే కఠినమైన వ్యాపార పరిస్థితుల కారణంగా దిగ్గజ టెక్ కంపెనీలు ఉద్యోగుల వేరియబుల్ వేతనాల్లో భారీగా కోతలు విధిస్తున్నాయి. నాలుగో త్రైమాసికంలో దేశీయ ఐటి సేవల సంస్థ విప్రో తన ఉద్యోగులకు 80.25 శాతం వేరియబుల్ పేను విడుదలచేసింది. ఇదే సమయంలో మరో దిగ్గజ ఐటి కంపెనీ ఇన్ఫోసిస్ మాత్రం కేవలం 60 శాతం వేరియబుల్ వేతనాన్ని చెల్లించనున్నట్లు వెల్లడైంది.





విప్రో మూడవ త్రైమాసికంలో 87 శాతం, రెండవ త్రైమాసికంలో 100 శాతం వేరియబుల్ వేతనాన్ని ఉద్యోగులకు చెల్లించింది. మే పేరోల్‌లో ఉద్యోగులు తమ పనితీరు వేతనాన్ని అందుకోనున్నారు. టిసిఎస్ మాత్రం 100 శాతం వేరియబుల్ వేతనాన్ని ఉద్యోగులకు అందించింది. కంపెనీలకు డీల్స్ వేగంగా ముందుకు సాగకపోవడం, ఖర్చులను మదించుకుంటూ జాగ్రత్తగా ముందుకెళ్తున్న వాతావరణంలో కంపెనీలు పోరాడుతున్నాయి. ఇది నాలుగవ త్రైమాసికం వేరియబుల్ వేతనాలపై పడింది. ముఖ్యంగా భారతీయ టెక్ కంపెనీలు ఇప్పటి వరకు పెద్దగా ఉద్యోగులను తొలగించలేదు. డీల్స్ రాంప్ డౌన్ కారణంగా కంపెనీలు అంచనా వేసిన నాలుగవ త్రైమాసిక గణాంకాల కంటే తక్కువగా నివేదించబడ్డాయి. మొత్తానికి గత ఆర్థిక సంవత్సరం దేశంలోని ఐటి కంపెనీలు బలమైన పనితీరు కనబరిచినప్పటికీ, చివరి త్రైమాసికంలో మాత్రం అస్థిర మార్కెట్లు, ఊహించని సంఘటనలు కంపెనీలను ప్రభావితం చేసినట్లు ఇన్ఫోసిస్ ఉద్యోగి ఒకరు వెల్లడించారు.

# వాణిజ్యం

# పసిడిప్రియులకు కేంద్రం షాక్

**ముంబై, మే 19:** భారతదేశంలో పసిడికి ఉండే ఆదరణ కారణంగా దానిపై ఎల్లప్పుడూ కేంద్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను ప్రవేశపెడుతూనే ఉంది. వాటి క్రయవిక్రయాలను క్రమబద్ధీకరించేందుకు అనేక కొత్త రూల్స్ ప్రవేశపెడుతోంది. ఈ క్రమంలో తాజాగా తీసుకొచ్చిన మార్గదర్శకాలు సామాన్యులకు కొత్త కష్టాలను తీసుకురానున్నాయి. దేశంలోని అనేక కుటుంబాలకు బంగారు ఆభరణాలు ఉన్న విషయం విదితమే. అయితే ఇకపై వారు తమ పాత బంగారు ఆభరణాలను విక్రయించడం లేదా మార్పిడి చేయలేరు. వాస్తవానికి హాల్ మార్కింగ్ నిబంధనలను కేంద్ర ప్రభుత్వం దేశంలో తప్పనిసరి చేయడం వల్లే ఈ సంక్షోభం తలెత్తింది. కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1, 2023 నుంచి బంగారం స్వచ్ఛత కోసం హాల్‌మార్కింగ్ నియమాన్ని తప్పనిసరి చేసింది. దీనితోపాటు గోల్డ్ ఆర్నమెంట్స్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ లోగో, స్వచ్ఛత గుర్తును కలిగి ఉండడం కూడా తప్పనిసరి అయింది. ఇది సామాన్య పసిడి ప్రియులను మోసాల నుంచి రక్షిస్తుంది. దీంతో కొనుగోలుపై స్వచ్ఛమైన బంగారం లభిస్తుంది. అయితే ఇప్పుడు వచ్చిన చిక్కల్లా ఇంట్లో ఉన్న పాత హాల్ మార్కింగ్ లేని ఆభరణాలను విక్రయించడం లేదా మార్పిడి చేసుకోవడం గురించే. బిఐఎస్ ప్రకారం హాల్‌మార్క్ లేని బంగారు ఆభరణాలను కలిగి ఉన్న వినియోగదారులు దానిని విక్రయించే ముందు లేదా కొత్త



ఆభరణాల కోసం మార్చుకునే ముందు తప్పనిసరిగా హాల్‌మార్క్ పొందాల్సి ఉంటుంది. ఇందుకోసం దగ్గరలోని బిఐఎస్ నమోదిత బంగారు వ్యాపారిని సంప్రదించాల్సి ఉంటుంది. ఆభరణాలను హాల్‌మార్కింగ్ కోసం బిహెచ్ఐఎస్‌హెచ్ అప్రైజల్, హాల్‌మార్కింగ్ సెంటర్‌కు తీసుకువెళతారు. ఒక్కో వస్తువుకు కేవలం రూ.45 రుసుము చెల్లించాల్సి ఉంటుంది. దీంతో పాటు నాలుగు కంటే ఎక్కువ ఆభరణాలు ఉంచుకుంటే రూ.200 ఛార్జీ ఉంటుంది. అయితే ఇందులో కొందరికి ఉపశమనం కూడా ఉంది. 2 గ్రాముల కంటే తక్కువ బరువున్న బంగారు ఆభరణాలపై ఉపశమనం లభిస్తుంది. విదేశీ ఎగుమతుల కోసం తయారు చేసిన వస్తువులు, దేశంలో లేదా విదేశాల్లో ప్రదర్శన కోసం ప్రభుత్వ ఆమోదంతో తయారు చేసిన ఆభరణాలు, మెడికల్, డెంటల్, వెటర్నరీ, సైంటిఫిక్ లేదా ఇండస్ట్రియల్ ప్రయోజనాల కోసం ఉపయోగించే ఏదైనా ఆర్టికల్. బంగారు గడియారాలు, ఫౌంటెన్ పెన్నులు, ప్రత్యేక నగలు మొదలైన వాటికి ఉపశమనం లభిస్తుంది.


# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు మూడు రోజుల నష్టాలకు బ్రేక్ వేసి, శుక్రవారం లాభాల్లో ముగిసాయి. దాదాపు చివరి గంటన్నర వరకు ఒడుదుడుకుల మధ్య ట్రేడయ్యాయి. ఆఖరికి కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 297.94 పాయింట్లు లాభపడి 61,729.68 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 73.45పాయింట్లు లాభపడి 18,203.40 వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.67 వద్ద నిలిచింది. టాటామోటార్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్, యాక్సిస్‌బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, ఏసియన్ పెయింట్స్, టైటాన్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. రెప్రో ఇండియా షేర్లు 2.05 శాతం పెరిగి రూ.601.20 వద్ద నిలిచింది. గోద్రేజ్ ఇండస్ట్రీస్ ఏకీకృత నికర లాభం మార్చి త్రైమాసికంలో 33శాతం పెరిగింది. దీంతో కంపెనీ షేరు విలువ శుక్రవారం 2.24 శాతం పెరిగి రూ.470 వద్ద నిలిచింది.




# ఒరాకిల్‌లో ఉద్యోగుల తొలగింపు

**ముంబై, మే 19:** కరోనా మహమ్మారి వల్ల ఏర్పడిన సంక్షోభం ఇప్పటికీ వెంటాడుతూనే ఉంది. దానికి తోడు అంతర్జాతీయంగా ఏర్పడిన మాంద్యం పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా రోజూ ఏదో ఒక మూల నుంచి లేఆఫ్‌లు వినిపిస్తూనే ఉన్నాయి. దిగ్గజ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఆపిల్, అమెజాన్, మెటా, గూగుల్ ఇప్పటికే కొంత మంది ఉద్యోగులను తొలగించాయి. తాజాగా క్లౌడ్ మేజర్ ఒరాకిల్ వంతు వచ్చింది. ఎలక్ట్రానిక్ హెల్త్ కేర్ రికార్డ్స్ సంస్థ సెర్నర్‌ను ఒరాకిల్ కొనుగోలు చేసిన విషయం విదితమే. 28.4 బిలియన్ డాలర్లు వెచ్చించి ఆ కంపెనీని సొంతం చేసుకుంది. కాగా 28వేల మంది ఉద్యోగులు అందులో పనిచేస్తున్నారు. వారిలో 3వేల మందిని తాజాగా తొలగించినట్లు నివేదికలు వెలువడ్డాయి. దానికి తోడు ఈ యేడాది జీతాల పెంపు, ప్రమోషన్లను కూడా నిలిపివేసింది. మార్కెటింగ్, ఇంజినీరింగ్, అకౌంటింగ్, లీగల్, ప్రొడక్షన్ టీమ్స్ తాజా లేఆఫ్ వల్ల ప్రభావితం అయినట్లు ఓ మాజీ ఉద్యోగి చెప్పినట్లు నివేదిక వెల్లడించింది. గతంలో 200 మంది క్లౌడ్ నిపుణులను తొలగించిన ఒరాకిల్, రెండోసారి 3వేల మందిని ఇంటికి పంపించింది. అయితే మరో రౌండ్ తొలగింపులు ఉంటాయా లేదా ఇంతటితో ముగిసినట్లేనా అనే ప్రశ్నకు మాత్రం సమాధానం దొరకలేదు.



# 6% పెరిగిన రిటైల్ అమ్మకాలు

**న్యూఢిల్లీ, మే 19:** ఈ యేడాది ఏప్రిల్‌లో దేశవ్యాప్తంగా రిటైల్ అమ్మకాలు గతేడాది కంటే 6శాతం సగటుతో వృద్ధి చెందినట్లు రిటైలర్ల సంఘం తెలిపింది. కరోనాకు ముందు 2019తో పోలిస్తే రిటైల్ అమ్మకాలు 23శాతం, 2021 ఏప్రిల్ కంటే 41శాతం పెరిగాయి. ఈ యేడాది ముగిసేలోగా రిటైల్ అమ్మకాల వృద్ధి రెండంకెల స్థాయికి చేరుకుంటుందనే నమ్మకం ఉందని, రానున్న నెలల్లో అమ్మకాలు మరింత పెరుగుతాయని రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఆర్ఎఐ) సిఇఒ కుమార్ రాజగోపాలన్ అన్నారు. ప్రధానంగా దక్షిణాదితో పాటు తూర్పున అమ్మకాలు 7శాతం చొప్పున పెరిగాయని, పశ్చిమలో 6శాతం, ఉత్తరాదిలో 3శాతం వృద్ధి కనిపించిందని ఆర్ఎఐ తెలిపింది. మొత్తం అమ్మకాల్లో క్విక్ సర్వీస్ రెస్టారెంట్ల అమ్మకాలు 16శాతం పెరగ్గా, ఆహార, కిరాణా అమ్మకాలు 15శాతం, ఫర్నిచర్ అండ్ ఫర్నిషింగ్ 14శాతం అమ్మకాలు సాధించాయని ఆర్ఎఐ వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.